# డేట్ వైజ్ ఈవెంట్స్

## అంతర్జాతీయం

**జనవరి 24**

2 ప్రపంచ సామాజిక వేదిక సమావేశాలు బ్రెజిల్‌లోని పోర్ట్ అలెగ్రిలో ప్రారంభమయ్యాయి.

2 అత్యంత ఆరోగ్యకరమైన రెస్టారెంట్‌గా బ్రిటన్‌లో ప్రవాస భారతీయుడు నిర్వహిస్తున్న ఇందాలీ లాంజ్‌కు బీబీసీ ఫుడ్ ఛానల్ పురస్కారం లభించింది.

**జనవరి 25**

2 మహాత్మాగాంధీ 141వ జయంతిని పురస్కరించుకొని టెక్సాస్ రాష్ట్రంలోని హోస్టన్ నైరుతి ప్రాంతంలో ఉన్న హిల్ క్రాఫ్ట్‌కు మహాత్మాగాంధీ జిల్లా అని నామకరణం చేశారు.

**జనవరి 26**

2 లెబనాన్ రాజధాని బీరూట్ సమీపంలో ఇథియోపియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్-737-800 విమానం మధ్యధరా సముద్రంలో కూలిపోవడంతో 83 మంది ప్రయాణికులు, ఏడుగురు సిబ్బంది మరణించారు.

**జనవరి 27**

2 మీర్పూర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగి రెండో టెస్ట్‌లో భారత్ బంగ్లాదేశ్‌ను ఓడించి సిరీస్‌ను 2-0 తేడాతో గెలుచుకుంది. జహీర్‌ఖాన్ 87 పరుగులకు 7 వికెట్లు పడగొట్టి జట్టు విజయాన్ని చేకూర్చాడు. ఈ మ్యాచ్‌లో షాదత్ వికెట్ తీయడం ద్వారా హర్భజన్‌సింగ్ 600ల అంతర్జాతీయ వికెట్లు పడగొట్టిన మూడవ భారత క్రీడాకారునిగా చరిత్రకెక్కాడు.

2 శ్రీలంక అధ్యక్షునిగా వరుసగా రెండవసారి మహేంద్ర రాజపక్సే విజయం సాధించాడు. ఆయన 57.8% ఓట్లు సాధించారు.

**జనవరి 28**

2 పర్యావరణ ప్రగతి సూచి-2010 ప్రకారం కాలుష్య నియంత్రణ, సహజ వనరుల పరిరక్షణలో ఐస్‌లాండ్ ప్రపంచ దేశాల్లోనే అగ్రస్థానాన నిలిచింది. పర్యావరణం, గాలి సామర్థ్యం, ఆరోగ్యం, నీటి నిర్వహణ, వ్యవసాయం, అటవీసంపద, చేపల ఉత్పత్తి, వాతావరణ మార్పులు తదితర అంశాల ఆధారంగా 163 దేశాలకు ర్యాంకులు కేటాయించారు. ఆసియా దేశాలైన చైనా, ఇండియాలు 121, 123 స్థానాల్లో నిలిచాయి. యేలే, కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన పర్యావరణ వేత్తలు దీన్ని రూపొందించారు. ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సదస్సు ఈ నివేదికను ప్రకటించింది.

2 అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా కాంగ్రెస్ నుద్దేశించి తొలి సారిగా స్టేట్ ఆఫ్ ద యూనియన్ ప్రసంగం చేశారు. భారత్, చైనాలు గణితం, సైన్స్‌పై దృష్టిపెట్టి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాయని ఆయన ప్రశంసించారు.

**జనవరి 30**

2 బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ప్రారంభమైన దక్షిణాసియా క్రీడల్లో రామేశ్వరీ దేవి, సుచిత్ర దేవి, మహిదా మోహన్, రెజానీలతో కూడిన భారత మహిళా జట్టు 30 కి.మీ. సైక్లింగ్ విభాగంలో గమ్యాన్ని 44 నిమిషాల 22.15 సెకన్లలో చేరుకొని స్వర్ణపతకం సాధించింది. పాకిస్థాన్, శ్రీలంక దేశాలు రజత, కాంస్య పతకాలను దక్కించుకున్నాయి.

2 అండర్-19 ప్రపంచ క్రికెట్ కప్ పోటీల్లో పాకిస్థాన్‌ను 25 పరుగుల తేడాతో ఓడించి ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది.

**జనవరి 31**

2 భూటాన్ నిర్వహించవలసిన 2012 దక్షిణాసియా క్రీడలను భారత్ నిర్వహించనున్నట్లు దక్షిణాసియా ఒలింపిక్ కౌన్సిల్ కార్యదర్శి కుతుబుద్దీన్ అహ్మద్ తెలిపారు. గతంలో 1987, 1995లో దక్షిణాసియా క్రీడలను భారత్ నిర్వహించింది.

2 బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో దక్షిణాసియా క్రీడల్లో మూడవ రోజు భారత్‌కు నాలుగు బంగారు పతకాలతో సహా మొత్తం 5 పతకాలు లభించాయి. జూడోలో బల్విందర్‌సింగ్, విక్రమ్ సోలంకీలు, పురుషుల సైక్లింగ్‌లో రాజేంద్ర బిష్ణోయ్, అమన్‌దీప్‌సింగ్, హర్‌ప్రీత్ సింగ్, బాబూ గనాగర్‌తో కూడిన జట్టు స్వర్ణం సాధించింది. వెయిట్ లిఫ్టింగ్‌లో ఓంకార్, రుస్తుం సారంగ్‌లు స్వర్ణ, కాంస్య పతకాలు సాధించారు.

2 మిస్ వర్జీనియా సెరెస్సా కామెరూన్ మిస్ అమెరికా-2010గా ఎంపికయ్యారు. మాజీ మిస్ అమెరికా కేటీస్టామ్ ఆమెకు కిరీటాన్ని అందజేశారు.

2 టోరంటోలోని విమల్ గ్రూప్ ఆఫ్ కంపెనీల అధినేత విమ్ కొచ్చర్ కెనడా సెనెట్‌కు ఎంపికైన తొలి ప్రవాస భారతీయునిగా అరుదైన ఘనత సాధించారు.

**ఫిబ్రవరి 1**

2 దక్షిణాసియా క్రీడలలో నాల్గవ రోజు భారత్ ఆరు స్వర్ణపతకాలు సాధించింది. బ్యాడ్మింటన్ టీమ్ ఈవెంట్లో చేతన్ ఆనంద్, త్రుప్తి ముర్గుండే నేతృత్వంలోని పురుష, మహిళల జట్టు 30 కి.మీ. 50 కి.మీ.ల సైక్లింగ్ విభాగంలో మమితామోహన్ రెండు స్వర్ణాలు పురుషుల 60 కేజీలు జూడోలో అక్రమ్ షా, మహిళ 63, 52 కేజీల విభాగాల్లో బ్రోజేశ్వరీ దేవీ, చానుకృష్ణన్‌లు స్వర్ణాలు సాధించగా, 50 కి.మీ. సైక్లింగ్ ఈవెంట్‌లో రామేశ్వరి దేవీ కాంస్యం దక్కించుకుంది.

2 గ్రామీ అవార్డులు ప్రకటించారు. సింగిల్ లేడీస్ (పుట్ రింగ్ ఆన్ ఎట్) గీతానికి 2010 గీతంతో పాటు బెయోన్‌నకు 6గ్రామీ అవార్డులు లభించాయి. ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్‌గా టేలర్ రాసిన ఫియర్‌లెస్ ఎంపికైంది. టేలర్ స్విఫ్ 4 గ్రామీ అవార్డులను ఎంపికైంది. భారత్‌కు చెందిన ఏ.ఆర్.రెహమాన్ జయహో గీతానికి, అవుట్ స్టాండింగ్ సౌండ్‌ట్రాక్ విభాగంలో కలిపి మొత్తం రెండు గ్రామీ అవార్డులు లభించాయి. జయహో గీతానికి గానూ స్పానిష్ పదాలు రాసిన గుల్జార్, తన్వీషాలు రెహమన్‌తో కలిసి గ్రామీ అవార్డు అందుకున్నారు.

**ఫిబ్రవరి-2**

2 చైనాలో జరిగిన ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్ ఇన్విటేషన్ టోర్నీలో భారత్‌కు చెందిన విజేందర్‌సింగ్, దినేష్‌కుమార్‌లు రజతపతకాలు సాధించారు.

2 దక్షిణాసియా క్రీడలలో భారత్‌కు వెయిట్ లిఫ్టింగ్, సైక్లింగ్ విభాగాల్లో రెండేసి స్వర్ణాలు లభించాయి.

2 అమెరికా-భారత్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ 60వ వార్షికోత్సవ సమావేశంలో భారత్ విదేశాంగ మంత్రి ఎస్ఎం కృష్ణ పాల్గొన్నారు. ఆయన త్వరలో విదేశీ విద్యాసంస్థల చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు.

SREE MEDIA & COMMUNICATIONS

**ఫిబ్రవరి 4**

2 ఇండియా, బ్రిటన్ దేశాలు పౌర అణు సహకార ఒప్పందాన్ని అంగీకరించాయి.

2 ఊపిరితిత్తుల సంబంధ వ్యాధుల నివారణకు తోడ్పడే టీకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళినందుకుగానూ ప్రపంచ ఆరోగ్య సంస్థలో న్యుమోనియా నిపుణునిగా ఉన్న థామస్ చెరియన్‌ను న్యుమోనియా అవగాహన నిపుణుల మండలి ఎంపిక చేసింది. ఈ అవార్డును ఊపిరితిత్తుల సంబంధ వ్యాధుల నివారణకు కృషిచేసిన వారికి ఈ అవార్డు ప్రధానం చేస్తారు.

**ఫిబ్రవరి 5**

2 నెదర్లాండ్స్‌లో జరిగిన ఇంటర్ షూట్ ఛాంపియన్‌షిప్‌లో భారత షూటర్ ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ బింద్రాకు స్వర్ణపతకం లభించింది.

2 దక్షిణాసియా క్రీడల్లో 8వ రోజు భారత క్రీడాకారులు 8 స్వర్ణాలు గెల్చుకున్నారు. పురుషుల 80 మీటర్ల వ్యక్తిగత మెడ్లేలో స్విమ్మర్ రెహన్ పొంజా స్వర్ణం సాధించగా, మహిళల 50 మీ. బటర్ ఫ్లైలో సుభా చిత్రరాజన్, 200 మీ. బెస్ట్ స్ట్రోక్‌లో సందీప్ సెజ్వాల్, 100 మీ. ఫ్రీ స్టైల్‌లో అరోన్ డిసౌజా, పురుషుల 50 మీ ఎయిర్ పిస్టల్‌లో ఓంప్రకాశ్, 50 మీ రైఫిల్ ప్రోన్‌లో సురీందర్ సింగ్ (593 రికార్డు స్కోరుతో)లు స్వర్ణ పతకాలు సాధించారు.

**ఫిబ్రవరి 7**

2 దక్షిణాఫ్రికాలోని జోహెన్నస్ బర్గ్‌లో జరిగిన యుఎస్ సౌత్ ఆఫ్రికన్ ఓపెన్‌లో భారత్‌కు చెందిన రోహన్ బోపన్న, పాకిస్థాన్‌కు చెందిన బసమ్ ఖురేషీలు కరోల్ బెక్, హెరాల్డ్ లెవీల జోడీను ఓడించి తొలి ఏటీపి వరల్డ్ టూర్ డబుల్స్ టైటిల్‌ను గెల్చుకున్నారు.

2 బ్యాంకాక్‌లో జరిగిన ఏసియన్ టూర్ ఇంటర్నేషనల్ గోల్ఫ్ టైటిల్‌ను భారత గోల్ఫర్ గగన్‌జిత్ భుల్లర్ కైవసం చేసుకున్నాడు.

**ఫిబ్రవరి 8**

2 లాటిన్ అమెరికా దేశమైన కోస్టారికా మహిళా అధ్యక్షురాలిగా లారా చిన్‌చిల్లా ప్రత్యర్థులపై 47% ఓట్లతో నెగ్గింది. లాటిన్ అమెరికా దేశాల్లో ఈమె మూడవ మహిళా అధ్యక్షురాలు. చిలీ అధ్యక్షురాలిగా మిచెలీ బాచ్‌లెట్, అర్జెంటీనా అధ్యక్షురాలిగా క్రిస్టినా ఫెర్నాండెజ్ ఉన్నారు.

2 బంగ్లాదేశ్‌లో జరిగిన దక్షిణాసియాలో క్రీడల్లో వాలీబాల్ విభాగంలో పాకిస్థాన్ జట్టును ఓడించి భారత్ పసిడి పతకంతో పాటు (ఇప్పటి వరకు) భారత్ 21 స్వర్ణాలు, 13 రజతాలు, 7 కాంస్య పతకాలు సాధించింది.

2 అధ్యక్షుడు మహేంద రాజపక్సేను హతమార్చి ప్రభుత్వాన్ని కూల్చివేయాలన్న ఆరోపణలెదుర్కొంటున్న శ్రీలంక మాజీ సర్వసైన్యాధిపతి శరాత్ ఫోన్సెకాను ఆ దేశ సైన్యం అరెస్టు చేసింది.

**ఫిబ్రవరి 9**

2 శ్రీలంక పార్లమెంట్‌ను ఆ దేశాధ్యక్షుడు మహేంద రాజపక్సే రెండు నెలలు ముందుగానే రద్దుచేశారు.

2 ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టాప్ టెన్ టెస్ట్ ర్యాంకుల్లో భారత్ బ్యాట్స్‌మన్ గౌతమ్ గంభీర్ అగ్రస్థానాన నిలిచారు. సెహ్వాగ్, సచిన్‌లు 6, 9 స్థానాలు దక్కించుకున్నారు.

2 వెనిజులా ప్రభుత్వం విద్యుత్ ఎమర్జెన్సీను విధించినట్లు ఆ దేశధ్యక్షుడు హ్యూగో చావెజ్ ప్రకటించారు.

**ఫిబ్రవరి 10**

2 3.48% ఓట్ల తేడాతో విక్టర్‌యనుకోవిచ్ (ప్రో రష్యన్) ప్రత్యర్థి ప్రస్తుత ప్రధానమంత్రి యులియా ఇమోషెంకోను ఓడించి ఉక్రెయిన్ అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించింది.

**ఫిబ్రవరి 11**

2 1986లో గ్రీన్‌ల్యాండ్‌లోని మంచు ఫలకాల్లో దొరికిన వెంట్రుక ఆధారంగా నాలుగు వేల సంవత్సరాల క్రితం మంచులో నివసించిన ఎస్కిమో జన్యుపటాన్ని రూపొందించారు. ఈ వ్యక్తికి గోధుమ రంగు కళ్ళు, జుట్టుతోపాటు కొద్దిగా బట్టతల ఉన్నట్లు పరిశోధనకు నాయకత్వం వహించిన విల్లర్స్ కేవ్ తెలిపారు. ఐనుక్ అని పేరు పెట్టిన ఈ వ్యక్తి బ్లడ్‌గ్రూప్‌ను 'ఎ' పాజిటివ్‌గా నిర్ధారించారు.

2 ఇరాన్ అధ్యక్షుడు అహ్మదీ నెజాద్ ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా ప్రకటించారు.

2 రాజ్యాగ విరుద్ధంగా 1973లో మిలటరీ పాలన సాగించిన దక్షిణ అమెరికా దేశమైన ఉరుగ్వే మాజీ నియంత జువాన్‌మరియా బోర్డా బెర్రీకు ఆదేశ న్యాయస్థానం 30 ఏళ్ళ జైలుశిక్ష విధించింది.

**ఫిబ్రవరి 12**

2 అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రభుత్వంలోనికి నామినేట్ ఐన 27 మంది సభ్యుల్లో సురేష్‌కుమార్‌కి స్థానం దక్కింది. ఆయన ఒబామా ప్రభుత్వంలో వాణిజ్య శాఖ సహాయమంత్రిగా, విదేశీ వాణిజ్య విభాగానికి డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తారు.

2 అట్లాన్ 5 రాకెట్ ద్వారా సూర్యుడిపై పరిశోధనలు నిర్వహించడానికి సోలార్ డైనమిక్ అబ్జర్వేటరీ (ఎస్ డీవో) ఉపగ్రహాన్ని నాసా శాస్త్రవేత్తలు పరీక్షించారు. ఈ ఉపగ్రహం ద్వారా సూర్యుని సమగ్ర వివరాలను తెలుసుకోవచ్చు.

2 ఐక్యరాజ్యసమితి అటామిక్ వాచ్‌డాగ్ 35 మంది సభ్యుల గవర్నర్ల బోర్డుకు మలేషియా దూత మహ్మద్ షరుల్ ఇక్రమ్ వాకోబ్ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు.

**ఫిబ్రవరి 13**

2 ఏప్రిల్ 30న వెస్టిండీస్‌లో జరిగే టి-20 మ్యాచ్‌కు ఆఫ్ఘనిస్థాన్ అర్హత సాధించింది.

2 వింటర్ ఒలింపిక్స్ ఆరంభ వేడుకలు వాంకోవర్‌లో ప్రారంభమయ్యాయి. ఈ ప్రాంభ వేడుకల్లో జార్జియా ల్యూజు క్రీడాకారుడు నోడర్ కమరి టాషిల్వి ప్రాక్టీసు చేస్తూ మరణించడం క్రీడాకారులను దిగ్భ్రాంతికి గురిచేసింది. భారత్ నుండి శివకేశవన్ తరపున ముగ్గురు అథ్లెట్లు వేడుకల్లో పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 14**

2 ప్రవాస భారతీయ రచయిత వి.ఎస్.నైపాల్‌కు అరుదైన గౌరవం దక్కింది. నోబెల్ బహుమతి గ్రహీత వి.ఎస్.నైపాల్ పోర్ట్రైట్‌కి లండన్‌లోని ప్రతిష్టాత్మక నేషనల్ పోర్ట్రైట్ గ్యాలరీలో చోటు కల్పించామని గ్యాలరీ డైరెక్టర్ సాండీ నైర్నే తెలిపారు.

2 ప్రముఖ రచయిత డిక్ ఫ్రాన్సిస్ (89) మరణించారు. ఆయన 42 నవలలను రచించారు. ఆయన సుమారు 350 గుర్రపు పందాలలోనూ విజయం సాధించారు. ఆయన 1953-54లో ఏఎఫ్‌పి ఛాంపియన్ జాకీగా గౌరవాన్ని సాధించారు.

SREE MEDIA & COMMUNICATIONS

**ఫిబ్రవరి 15**

2 వన్డే ప్లేయర్ ఆఫ్ ద ఇయర్‌గా వాట్సన్, టెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్‌గా సైమన్ కటిచ్ ఎంపికయ్యారు. 2010 అలెన్ బోర్డర్ మెడల్‌ను గెలుపొందిన షేన్‌వాట్సన్ సహ క్రికెటర్ మైఖేల్ క్లార్క్‌ను 15 ఓట్ల తేడాతో ఓడించి ఆస్ట్రేలియన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యారు.

2 మైక్రోసాఫ్ట్ సిఈవో స్టీవ్ బామర్ విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించారు.

2 ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్‌కు అమెరికా ప్రత్యేక దూతగా ప్రవాస భారత న్యాయవాది రషద్ హుస్సేన్ నియమితులయ్యారు.

**ఫిబ్రవరి 16**

2 నేపాల్ అధ్యక్షుడు రామ్‌భరణ్ యాదవ్ నాలుగు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌లతో సమావేశమయ్యారు. ఐదు నూతన రైలు సర్వీసులను ఏర్పాటు చేయడం, ఒక పాలిటెక్నిక్ విద్యాసంస్థను నేపాల్‌లో ఏర్పాటుచేయడం సహా నాలుగు ఒప్పందాలపై నేపాల్ పర్యటన శాఖామంత్రి శరత్‌సింగ్ భండారీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.ఎం.కృష్ణలు సంతకాలు చేశారు.

2 భారత్ సందర్శనలో ఉన్న రష్యా ఉపప్రధాని సెర్జి సోబియానిన్, భారత పరిశ్రమల, వాణిజ్య శాఖామంత్రి ఆనంద శర్మల మధ్య ద్వైపాక్షిక సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సోబియానిన్ ఔషధ రంగంలో ఇరుదేశాల పారిశ్రామిక వేత్తలు ఉమ్మడి వ్యాపారాలు ప్రారంభించాలని నిర్ణయించారు. రక్షణ, అంతరిక్ష, లోహ సంగ్రహణ, క్రిమిసంహారక మందుల రంగాల్లో సహకారాన్ని మెరుగుపరుచుకోవాలని ఇరుదేశాల నేతలు అభిప్రాయపడ్డారు.

**ఫిబ్రవరి 17**

2 వన్‌పోల్‌డాట్‌కామ్ వెబ్‌సైట్ విడుదల చేసిన సౌందర్య వంతుల తొలి పది దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. అమెరికా, బ్రెజిల్, స్పెయిన్‌లు ఈ జాబితాలో తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.

**ఫిబ్రవరి 19**

2 నైజర్ ప్రభుత్వంపై ద సుప్రీం కౌన్సిల్ ఫర్ ద రిస్టోరేషన్ ఆఫ్ డెమోక్రసీ సైనిక తిరుగుబాటు చేసింది. అధ్యక్షుడు మమాదో తాన్డ్‌జానాను పదవీచ్యుతుణ్ణి చేసి స్క్వాడ్రన్ సాలో డిజిబోను అధ్యక్షునిగా ప్రకటించింది.

2 ఆస్ట్రేలియాకు చెందిన సన్యాసిని మదర్ మేరీ మెక్ కిల్లాప్‌కు సెయింట్‌హుడ్ హోదా కల్పిస్తున్నట్లు పోప్ బెనెడిక్ట్ వాటికన్ సిటీలో ప్రకటించారు.

2 నోవా బయోఫార్మాటెక్నాలజీస్ సంస్థలో కలిసి ఆక్స్‌ఫర్డ్ శాస్త్రవేత్తలు సాధారణ ఉష్ణోగ్రతలో వ్యాక్సిన్‌ను నిల్వచేసే టెక్నాలజీను అభివృద్ధి చేశారు. హైపోడెర్మిక్ రీ హైడ్రేషన్ ఇంజక్షన్ సిస్టమ్ ద్వారా వ్యాక్సిన్‌ను నిల్వచేయవచ్చని ఆక్స్‌ఫర్డ్ శాస్త్రవేత్త డా.మాట్ కాటింగ్‌హోమ్ తెలిపారు.

**ఫిబ్రవరి 20**

2 ఆఫ్ఘనిస్తాన్‌లో సైనిక సహకారం కొనసాగించే అంశంపై నెదర్లాండ్స్ సంకీర్ణ ప్రభుత్వ భాగస్వాముల మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాల వల్ల ఆ దేశ ప్రభుత్వం పతనమయిందని ప్రధాని జాన్ పీటర బాల్కెనెడే తెలిపారు.

2 అమెరికా మాజీ విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ హేగ్ మరణించారు. ఆయన ముగ్గురు అమెరికా అధ్యక్షుల వద్ద ప్రధాన సలహాదారునిగా పనిచేశారు.

2 మధ్య మొరాకో నగరమైన మెక్‌నెస్‌లో చారిత్రాత్మక 18వ శతాబ్దానికి చెందిన గోపురం కూలడంతో 46 మంది మరణించగా, 76 మంది గాయపడ్డారు.

**ఫిబ్రవరి 21**

2 భారత సినీ రంగానికి చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా టంగ్స్ ఆన్ ఫైర్ ఆసియా ఫిల్మ్ ఫెస్టివల్ జీవిత సాఫల్య పురస్కారం ప్రముఖ నటి జయాబచ్చన్‌ను వరించింది. మార్చి 5న జరిగే చిత్రోత్సవాల్లో బహుమతిని ఆమెకు ప్రధానం చేస్తారు.

2 10 రోజుల పాటు జరిగిన 60వ బెర్లిన్ చిత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. టర్కీ దర్శకుడు సెమిహ్ కప్లనోగ్లూ తీసిన చిత్రం బల్ (హనీ) ఉత్తమ చిత్రంగా ఎంపికై గోల్డెన్ బేర్ అవార్డు దక్కించుకుంది. ఉత్తమ దర్శకుడి విభాగంలో ద ఘోస్ట్ రైటర్ చిత్రానికిగానూ ఫ్రెంచ్ దర్శకుడు రోమన్ పోలన్‌స్కీ సిల్వర్ బేర్ గెలుపొందారు.

2 ఫ్లోరియన్ సెర్బన్ రూపొందించిన ఇఫ్ ఐ వాంట్ టు విజిల్, విజిల్ గ్రాండ్ ప్రైజ్ ఆఫ్ ది జ్యూరి చిత్రంగా ఎంపికైంది. ఇదే చిత్రం ఆల్‌ఫ్రెడ్‌బార్ ప్రైజ్‌ను కూడా గెల్చుకుంది. జపాన్ తార షినోబు తెరజిమ ఉత్తమ నటిగా ఎంపికై సిల్వర్ బేర్ గెలుపొందారు. గ్రిగొరీ డోబ్రిజిన్, సెర్జీ పుస్కెపలిస్‌లు సంయుక్తంగా ఉత్తమ నటుడు అవార్డుకు ఎంపికయ్యారు. చైనా దర్శకుడు వాంగ్ క్వాన్ ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును, జపాన్ దర్శకుడు యోజీ యెమద గోల్డెన్ కెమెరా అవార్డును దక్కించుకున్నారు.

**ఫిబ్రవరి 22**

2 బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) అవార్డులో మిసెస్. బిగ్‌లో 6 విభాగాల్లో అవార్డులను గెల్చుకున్నారు. ఆమె నిర్మించిన ద హర్ట్ లాకర్ స్పెష్ట్" చిత్రానికిగానూ ఉత్తమ దర్శకురాలు అవార్డును పొంది ఆ అవార్డును పొందిన తొలి మహిళగా కీర్తి గడించారు. ఓరిజినల్ స్క్రీన్‌ప్లే, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ ఎట్ ద సెరిమొని అవార్డులు లభించాయి. ప్రపంచంలో అత్యధిక రాబడి పొందిన "అవతార్" చిత్రం స్పెషల్ విజువల్ ఎఫెక్ట్స్, ప్రొడక్షన్ డిజైన్ విభాగాల్లో రెండు అవార్డులను మాత్రమే గెల్చుకుంది. సింగిల్ మాన్ చిత్రంలో నటించిన కొలిన్ ఫర్త్‌కు ఉత్తమ నటుడి అవార్డు లభించింది. యాన్ ఎడ్యుకేషన్ చిత్ర నటికేరీ ముల్లిగాన్‌కు ఉత్తమ నటి అవార్డులు లభించాయి. ఉత్తమ సహాయ నటుడు అవార్డు ఆస్ట్రియన్ క్రిస్టోఫ్ వాల్జ్, ఉత్తమ సహాయ నటి అవార్డును ప్రెషన్ నటి మోనిక్‌కు లభించింది. బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) నూతన అధ్యక్షునిగా (5వ)నిగా ప్రిన్స్ విలియమ్స్ ఎన్నికయ్యారు.

2 మార్చి నెలాఖరులో ప్రారంభమై రెండు వారాలపాటు జరిగే ప్రపంచ కప్ కబడ్డీ పోటీల్లో విజేతలకు కోటి రూపాయల నగదు బహుమతిని, రన్నరప్‌కు 51 లక్షల రూపాయల నగదు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు 25 లక్షల రూపాయలు అందించనున్నట్లు ఛండీగఢ్ ప్రభుత్వం ప్రకటించింది.

SREE MEDIA & COMMUNICATIONS

**ఫిబ్రవరి 23**

2 టర్కీ ప్రధాని ఎర్డోగ్రాన్‌పై బూటు విసిరిన నేరంపై సిరియా జాతీయుడు అరెస్టయ్యారు.

**ఫిబ్రవరి 24**

2 ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ బ్రెట్‌లీ తన టెస్ట్ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. 1996లో టెస్ట్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆయన 76 టెస్టుల్లో 310 వికెట్లు తీసుకున్నాడు.

2 దేశ బహిష్కరణలో ఉన్న ప్రముఖ చిత్రకారుడు ఎమ్.ఎఫ్.హుస్సేన్‌కు ఖతర్ దేశ పౌరసత్వం లభించింది.

**ఫిబ్రవరి 25**

2 అమెరికాలోని టఫ్ట్ యూనివర్సిటీ ప్రధానం చేసే జీన్ మేయర్ అవార్డు ఫర్ గ్లోబల్ సిటిజన్‌షిప్‌ను ప్రముఖ పాత్రికేయుడు సంజయ్ హజారికాకు ప్రకటించారు. ఆరోగ్యం, పరిపాలన విభాగాల్లో ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు చేసిన సేవలకుగానూ ఆయనకు ఈ అవార్డు లభించింది.

2 ఆరోగ్యం, తోటి వారితో ఆదరించి మాట్లాడటం వంటి అంశాల్లో వివిధ దేశాల్లో చేసిన కృషికి గానూ 2 లక్షల డాలర్ల విలువగల సనకవ పురస్కారాన్ని ట్రీ వాటర్ అండ్ పీపుల్, సురు డిజైన్ అనే సంస్థలకు ఐక్యరాజ్య సమితి అండర్ సెక్రటరీ జనరల్, యుఎన్ఈపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అచీమ్ స్టీనర్‌ప్రధానం చేశారు. గతంలో ఈ అవార్డు అమర్త్యసేన్, డెస్మండ్ టుటు లాంటి ప్రముఖులకు లభించింది. ఇండియా, కెన్యా, ఇండియాలలో గ్రామాల్లోకి రీచార్జి లైట్స్ తెచ్చినందుకు, ఫ్యూయల్ ఎఫిషెంట్ కుక్ స్టవ్‌ను నికరగ్వా, హోండురాస్, గ్వాటిమాల, ఎల్ సాల్వడార్ దేశాల ప్రజలకు అందజేసినందుకు సురు డిజైన్‌కు ఈ అవార్డులు లభించాయి.

**ఫిబ్రవరి 26**

2 అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా శ్వేతసౌధ కళాపురస్కారాలను, నటుడు, దర్శకుడు క్లింట ఈస్ట్‌వుడ్, గాయకుడు బాబ్ డొలన్‌లకు బహుకరించారు. వాషింగ్టన్‌లోని నేషనల్ వియత్నాం వెటరన్స్ మెమోరియల్ వాస్తు శిల్పి మాయా లిన్, ఒలింపిక్‌కు సౌండ్‌ట్రాక్ ఇచ్చిన స్టార్ వార్ మ్యూజిక్ డైరెక్టర్ జాన్ విలియమ్స్, సొ ప్రా నో జెస్సీ నార్మన్‌లకు కూడా పతకాలు లభించాయి.

2 మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా లిబియా నాయకుడు గడాఫీ బెంఘాజీలో ప్రసంగిస్తూ "స్విట్జర్లాండ్ ఇస్లాం వ్యతిరేక కార్యకలాపాలకు (మినార్‌లను కూల్చివేయడం) పాల్పడుతున్న కారణంగా ఆదేశంపై పవిత్ర యుద్ధం జిహాద్‌కు పిలుపునిచ్చారు.

**ఫిబ్రవరి 27**

2 పసిఫిక్ మహాసముద్రంలో సంభవించిన సునామీ ప్రభావం వల్ల దక్షిణ మధ్యచిలీ భూమి కంపించింది. కంపన తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.8గా నమోదైంది. 122 మంది మరణించగా, వేల మంది నిరాశ్రయులయ్యారు.

**ఫిబ్రవరి 28**

2 మూడు రోజుల పర్యటన నిమిత్తం సౌదీ అరేబియా వెళ్ళిన భారత ప్రధానమంత్రి డా.మన్మోహన్ సింగ్ ఆ దేశ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. నిర్మాణం, వస్తు తయారీ, ఔషధములు, ఆరోగ్యం, వ్యవసాయం, ఇంధనం, టెలీకమ్యూనికేషన్స్, పర్యాటకం మొదలైన రంగాల్లో భారత్‌లో పెట్టుబడులు ఆహ్వానించారు. భారత్‌కు ముడి చమురు సరఫరాను రెట్టింపు చేస్తామని ఆదేశ చమురు, ఖనిజ వనరుల మంత్రి అలీ అల్ నైనీహామీనిచ్చారు. నేరస్తుల పరస్పర అప్పగింత, ఖేదీల బదిలీ సహా 10 ద్వైపాక్షిక ఒప్పందాలు ఖరారయ్యాయి.

**మార్చి 1**

2 పశ్చిమ ఐరోపాలోని అట్లాంటిక్ సముద్ర తీర ప్రాంతంలో సంభవించిన గ్జింతియా తుఫాను వల్ల 62 మంది మరణించగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఫ్రాన్స్, బెల్జియం,పోర్చుగల్, స్పెయిన్, జర్మనీ తుఫాను ప్రభావానికి గురయ్యాయి.

**మార్చి 2**

2 భారత్ – బంగ్లా మధ్య నలుగుతున్న సముద్ర సరిహద్దు వివాదానికి పరిష్కరించేందుకు సముద్ర చట్టానికి సంబంధించిన అంతర్జాతీయ ట్రిబ్యునల్ ఐదుగురు సభ్యులతో ప్రత్యేక వివాద పరిష్కార సభ్యుల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది.

2 చైనా అత్యున్నత సలహా మండలి (రాజకీయ సంప్రదింపుల జాతీయ ప్రజా సమాఖ్య)లో టిబెట్‌కు చెందిన 22 ఏళ్ళ పంచన్‌లామా ఎంపికయ్యారు.

**మార్చి 3**

2 వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ రూపొందించిన యువ ప్రపంచ నాయకుల జాబితాలో 12 మంది భారతీయులకు చోటు దక్కింది. వారిలో భారత పార్లమెంట్‌లో పిన్న వయస్కురాలైన అగాథా సంగ్మా, రేణుకా షుగర్స్ సహవ్యవస్థాపకులు నరేంద్ర ముర్కుండి, టి నందితాదాస్ ఉన్నారు. నాయకత్వం, వృత్తి నైపుణ్యం, సమాజం పట్ల అంకితభావం మొదలైన అంశాల ఆధారంగా ఈ జాబితా తయారుచేశారు.

**మార్చి 4**

2 "బేర్ ఫుట్ ఫౌండేషన్" ద్వారా సామాజిక న్యాయం, చిన్నారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రముఖనటి షకీరాను అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రధానం చేసే ఐఎల్ఓ అవార్డు వరించింది. ఈ అవార్డును ప్రపంచవ్యాప్తంగా హింసకు గురవుతున్న బాలలకు అంకితం చేస్తున్నట్లు, గాంధీ సూక్తులను తూ.చ. తప్పకుండా పాటిస్తానని ఆమె ప్రసంగంలో వెల్లడించారు.

2 అమెరికా ఫార్మా కంపెనీ అబ్రాక్సిస్ బయోసైన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ సలహాదారుగా ఉన్న సంజయ్ గుప్తా ప్రపంచ ఆర్థిక సదస్సు యంగ్ గ్లోబల్ లీడర్స్ శ్రేణిలో చోటు దక్కించుకున్నాడు.

2 ఆసియా–పసిఫిక్ దేశాల్లోని కార్పొరేట్లలో అత్యంత ఉదార ఉదార స్వభావం కలిగిన 48 మంది జాబితాను ఫోర్బ్స్ పత్రిక విడుదల చేసింది. విపత్తుల నుండి ఉపశమనం, విద్య, ఆరోగ్యం, సంస్కృతి, విజ్ఞాన సంబంధ సేవల్లో భాగస్వామ్యం వహించిన వారిని ఎంపిక చేసినట్లు పత్రిక తెలిపింది. బయోటెక్ సీఈఓ కిరణ్ మజుందార్ షా, థర్మాక్స్‌కు చెందిన అను అగా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సహవ్యవస్థాపకుడు శివనాడార్ సతీమణి కిరణ్‌నాడార్, రోహిని నీలేకని ఈ జాబితాలో ఉన్నారు.

**మార్చి 5**

2 చంద్రయాన్–1లో ప్రయోగించిన నాసా పరికరం మూన్ మినరాలజీ మ్యాపర్ (ఎమ్3) 2400 కి.మీ.ల పొడవు, 9

SAFE MEDIA & COMMUNICATIONS

కి.మీ.ల లోతైన బిలాన్ని గుర్తించినట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దీన్ని దక్షిణ ధృవ ఐట్కెన్ బేసిన్‌గా నామకరణం చేశారు. చంద్రుడు పుట్టిన కొత్త కాలానికే ఒక గ్రహశకలం ఢీ కొట్టడం వల్ల ఇది ఏర్పడిందని, విపరీతమైన ఉష్ణంవల్ల నేల కరిగి ద్రవీకృత రాతిసముద్రంగా మారిపోయిందని నాసా శాస్త్రవేత్త నోవా పెట్రో తెలిపారు.

2 భూమి మీద తుఫానుల ఆవిర్భావం, వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసే జియోస్టేషనరీ ఆపరేషనల్ ఎన్విరాన్‌మెంటల్ శాటిలైట్-పి అనే ఉపగ్రహాన్ని డెల్టా-4 రారెట్ ద్వారా రోదసీలోకి ప్రవేశపెట్టారు.

2 మెక్సికోలో జరిగిన ప్రపంచకప్ షూటింగ్‌లో భారత్‌కు చెందిన మానవ్‌జిత్ సింగ్ సంధు స్వర్ణం సాధించాడు.

**మార్చి 7**

2 అస్కార్ అవార్డుల ప్రధానోత్సవం లాస్‌ఏంజిల్స్‌లో ఘనంగా జరిగింది. కేథరిన్ బిగేలో దర్శకత్వం వహించిన ఇరాక్ యుద్ధ కథా చిత్రం హార్ట్ లాకర్‌కు అత్యధికంగా ఆరు ఆస్కారు అవార్డులు లభించాయి. ఉత్తమ చిత్రం, దర్శకత్వం, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్, సౌండ్ ఎడిటింగ్, మిక్సింగ్ విభాగాల్లో ఆస్కారు అవార్డులు లభించాయి. జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన అవతార్‌కు విజువల్ ఎఫెక్ట్స్, సినిమాటోగ్రఫీ, కళా దర్శకత్వం విభాగాల్లో మూడు ఆస్కార్ అవార్డులు లభించాయి. ద బ్లైండ్ సైడ్ చిత్రానికి గానూ శాండ్ర బుల్లక్, క్రేజీ హార్ట్ చిత్రానికిగానూ జెఫ్ బ్రిడ్జెస్ ఉత్తమ నటి, నటుల అవార్డులు అందుకున్నారు. అర్జెంటీనా సినిమా 'ద సీక్రెట్ ఇన్ దైర్ ఐస్' చిత్రం ఉత్తమ విదేశీ చిత్రంగా ఎంపికైంది. ప్రెషియస్‌లో నటించిన ఆఫ్రికన్-అమెరికన్ మోనికే ఉత్తమ సహాయ నటి, ఇన్‌గ్లోరియస్ బాస్టర్డ్స్‌లో నటించిన క్రిస్టోఫ్ వాల్డ్ ఉత్తమ సహాయ నటుడిగా అవార్డును గెల్చుకున్నారు. ఆస్కార్ అవార్డును గెలిచిన తొలి మహిళగా బిగేలో 58ఏళ్ళ చరిత్రను తిరగరాశారు.

2 ఇరాక్ పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో ముందస్తుగా భారీ సైనిక బలగాలను మోహరించినప్పటికీ రెండు చోట్ల జరిగిన బాంబు పేలుళ్ళలో 35 మంది మరణించారు. పార్లమెంటుకు పోలింగ్ జరిగిన 325 సీట్లకు 86 గ్రూపులకు చెందిన 6200 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. 62% పోలింగ్ నమోదైంది.

**మార్చి 8**

2 జఫర్‌సన్ నగర అడ్మినిస్ట్రేటివ్ హియరింగ్ కమిషనర్‌గా కృష్ణా జిల్లాకు చెందిన దండమూడి శ్రీనివాసరావు (ప్రవాస భారతీయుడు) నియమితులైనట్లు గవర్నర్ నిక్సన్ ప్రకటించారు.

2 నైజీరియాలోని జోస్ గ్రామంలో జరిగిన మత ఘర్షణల్లో 500 మంది ప్రాణాలు కోల్పోయారు. పేదరికం, భూమి సమస్యలు అధికంగా ఉండటం వల్ల ఈ ప్రాంతంలో తరచుగా మత ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి.

2 ఉత్తర సిరియాలో అలెప్పో పట్టణంలో భవన నిర్మాణంకోసం జరిగిన తవ్వకాలలో అలెగ్జాండర్ కాలంనాటి 250 నాణాలు లభ్యమయ్యాయి.

**మార్చి 9**

2 ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ సమాఖ్య(ఫికీ), ఐసీసీ సంయుక్తంగా రూపొందించే హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో భారతీయ క్రికెటర్ కపిల్ దేవ్‌కు చోటు దక్కింది. ఐసీసీ అధ్యక్షుడు డేవిడ్ మోర్గాన్ వెండీస్ కెప్టెన్ క్లైవ్ లాయిడ్ వంటి మహారథుల సమక్షంలో హాల్ ఆఫ్ ఫేమ్ క్యాప్‌ను కపిల్ దేవ్‌కు అందజేశారు.

2 ఐక్యరాజ్యసమితి శాంతి, పరిరక్షక దళం పోలీస్ సలహాదారుగా (తొలిసారిగా) స్వీడిష్ మహిళ ఏన్‌మేరీ ఆర్లర్‌ను నియమించినట్లు ఐరాస ప్రధాన కార్యదర్శి బాన్ కీ మూన్ ప్రకటించారు.

**మార్చి 10**

2 ఇరాన్ కవయిత్రి సిమిన్ బెహ్ బహాని విదేశీ పర్యటనపై ఆదేశ ప్రభుత్వం నిషేధం విధించింది. తత్కారణంగా ఆమె పారిస్ మేయర్ ఆహ్వానం మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు.

**మార్చి 11**

2 అమెరికా ప్రముఖ వాణిజ్య పత్రిక ఫోర్బ్స్ ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితా-2010ను ప్రకటించింది. సుమారుగా 16ఏళ్ళ (1994) తర్వాత ఒక అమెరికాయేతర వ్యక్తి ఐన మెక్సికోకు చెందిన టెలికాం నిపుణుడు కార్లోస్ స్లిమ్ 53.5 బిలియన్ డాలర్ల ఆస్తులతో ఈ జాబితాలో అగ్రస్థానాన నిలవగా, సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత బిల్‌గేట్స్ 53 బిలియన్ డాలర్ల ఆస్తులతో, ప్రముఖ వ్యాపారవేత్త, ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ 47 బిలియన్ డాలర్ల ఆస్తులతో ద్వితీయ, తృతీయ స్థానాలను ఆక్రమించారు. 29 బిలియన్ డాలర్ల ఆస్తితో భారత్‌కు చెందిన రిలయెన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ వారెన్ బఫెట్ తర్వాత నాల్గవ స్థానంలో నిలిచారు. ప్రవాస భారతీయ వ్యాపార వేత్త, ఉక్కు దిగ్గజం లక్ష్మీనివాస్ మిట్టల్ 28.7 బిలియన్ డాలర్ల ఆస్తులతో 5వ స్థానంలో నిలిచారు. గతేడాదితో పోల్చితే బిలియనీర్ల సంఖ్య గణనీయంగా పెరిగి 1,011కు చేరింది. ఈ జాబితాలో ఇద్దరు భారతీయ మహిళలకు చోటు దక్కింది. 12.2 బిలియన్ డాలర్ల సంపదతో సావిత్రి జిందాల్ 44వ ర్యాంకు (అత్యంత సంపన్న మహిళల జాబితాలో 5వ ర్యాంకు) 2.8 బిలియన్ డాలర్లతో బెనెట్ కోలెమన్ అండ్ కంపెనీ ఛైర్మన్ ఇందుజైన్ 354వ ర్యాంకులో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుండి గ్రంధి మల్లికార్జునరావు 297, జీవీకే గ్రూపు అధినేత జీవీ కృష్ణారెడ్డి 937, డాక్టర్ రెడ్డీస్ అధినేత అంజిరెడ్డి ఈ జాబితాలో ఉన్నారు.

2 నేషనల్ సైన్స్ ఫౌండేషన్ ప్రధానం చేసి 5 లక్షల డాలర్ల విలువ గల ప్రతిష్ఠాత్మక అమెరికన్ సైన్స్ అవార్డు అలన్ టి. వాటర్‌మన్ పురస్కారం కంప్యూటర్ శాస్త్రవేత్త సుభాష్ ఖోట్‌ను వరించింది. కోరంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్‌లో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వాషింగ్టన్‌లోని యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్‌లో మే 04న జరిగే కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రధానం చేస్తారు.

2 అమెరికాలోని నెవడా రాష్ట్ర రీజెంట్స్ ఉన్నత విద్యా మండలి ప్రధానం చేసే 2010 'రీజెంట్స్ రీసెర్చి అవార్డు' ప్రవాస భారతీయుడు ప్రొఫెసర్ మనోరంజన్ మిశ్రాకు లభించింది.

2 ఉక్రయిన్‌లో విక్టర్‌యనుకోవిచ్ ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది.

**మార్చి 12**

2 ఆఫ్రికా ఫుట్‌బాల్ ఆఫ్ ద ఇయర్ అవార్డు-2010కు డిడియర్ ద్రోగ్బా రెండవసారి ఎంపికైనట్లు ఆఫ్రికన్ ఫుట్‌బాల్ సమాఖ్య వెల్లడించింది.

SREE MEDIA & COMMUNICATIONS

**మార్చి 13**

2 డిఫెండింగ్ ఛాంపియన్ జర్మనీను 2-1తో ఓడించి ఆస్ట్రేలియా క్రీడాకారులు ప్రపంచ హాకీకప్‌ను కైవసం చేసుకుంది.

2 ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబచ్చన్‌కు ఆసియన్ చలనచిత్రోత్సవ జీవిత సాఫల్య పురస్కారం ఈ నెల 22న హాంకాంగ్‌లో జరిగే సభలో ప్రధానం చేస్తామని చిత్రోత్సవ డైరెక్టర్ షా సూవై ప్రకటించారు.

**మార్చి 14**

2 పాకిస్థాన్ వాయువ్య సరిహద్దులోని ఔరాకజాయ్ గిరిజన ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలపై పాక్ వైమానికదళం జరిపిన బాంబు దాడుల్లో 18 మంది తీవ్రవాదులు మరణించారు.

2 బహ్రెయిన్ గ్రాండ్ ప్రి టైటిల్‌ను ఫెరారీ డ్రైవర్ ఫెర్నాండో అలోన్సో గెలుపొందారు.

**మార్చి 15**

2 ప్రపంచంలో అత్యంత శక్తివంతులైన ప్రముఖుల జాబితాలో ప్రముఖ నటి ఏంజెలీనా జోలీ అగ్రస్థానాన నిలిచింది. ఓప్రా విన్‌ఫ్రే, మడొన్నా, బియాన్సే, జెన్నిఫర్ అనిస్టన్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నారు. ప్రముఖ గోల్ఫ్ క్రీడాకారుడు టైగర్ ఉడ్స్ అత్యంత శక్తివంతమైన పురుషుల జాబితాలో అగ్రస్థానాన నిలిచాడు.

**మార్చి 16**

2 2.5 అడుగుల ఎత్తుతో ప్రపంచంలోనే అత్యంత పొట్టి వ్యక్తిగా 2008లో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరు నమోదుచేసుకున్న చైనా వాసి 21 ఏళ్ళ పింగ్‌పింగ్ గుండెపోటుతో మరణించారు.

**మార్చి 17**

2 చెక్ క్రీడాకారిణి నికోల్ వైదికోవా 20 ఏళ్ళకే రిటైర్మెంట్ ప్రకటించారు. 2004లో తొలిసారిగా వాంకోవర్ డబ్ల్యుటిఏ టైటిల్‌ను గెల్చుకున్న ఆమె మొత్తం 6 డబ్ల్యుటిఏ టైటిల్స్ గెల్చుకున్నారు.

**మార్చి 18**

2 యూనిసెఫ్ ప్రస్తుత కార్యనిర్వాహక డైరెక్టర్ అన్నా వెనిమన్ ఏప్రిల్‌లో పదవీవిరమణ చేయనుండటంతో ఆయన స్థానంలో అమెరికా విదేశాంగ నిపుణుడు ఆంటోని లెక్ ఎంపికయ్యారు.

2 అమెరికా విదేశాంగ మంత్రి హిల్లరి క్లింటన్ రష్యా పర్యటించారు. ఆమె రష్యా అధ్యక్షుడు ద్విమిద్రి మెద్వదేవ్ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోస్‌లతో సమావేశమై ఆయుధ నియంత్రణ, ఇరాన్‌పై చర్చిస్తారు.

2 ప్రముఖ చిత్రకారుడు ఎమ్.ఎఫ్.హుస్సేన్ చిత్రించిన నాలుగు గుర్రాలపై ఒక మహిళ స్వారీ చేసే చిత్రం ఆన్‌లైన్‌లో 2 కోట్ల రూపాయలు పలికింది.

**మార్చి 19**

2 వెనిజులాలోని కారబోబో-1 చమురు క్షేత్ర అభివృద్ధి ప్రాజెక్ట్‌ను వెనెజులా ప్రభుత్వ రంగ సంస్థ పీడీవీతోపాటు స్పెయిన్‌కు చెందిన రెప్సోల్-వైపీఎఫ్, మలేసియాలకు చెందిన పెట్రోనాస్, భారత్‌కు చెందిన ఓఎన్‌జీసి, ఐఓసీ, ఓఐఎల్ సంస్థలు సంయుక్తంగా దక్కించుకున్నాయి. 2010-2015 మధ్యకాలంలో భారతీయ కంపెనీలు ఈ ప్రాజెక్ట్ అభివృద్ధిలో 10,032.6 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టడానికి ఆర్థిక వ్యవహారాలపై నియమించిన మంత్రివర్గం అనుమతించిందని హోంశాఖ మంత్రి చిదంబరం తెలిపారు.

2 ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం సితార్ విద్వాంసుడు పండిట్ రవిశంకర్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది.

2 తూర్పు పాలస్తీనాలో సెటిల్మెంట్ల నిర్మాణ కార్యకలాపాలను నిలిపివేయాలని పశ్చిమాసియా శాంతి మధ్యవర్తుల సంఘం ఇజ్రాయెల్‌ను కోరింది.

2 నైజీరియా తాత్కాలిక అధ్యక్షుడు జోనాథన్ ఆదేశ మంత్రివర్గాన్ని రద్దు చేశారు.

**మార్చి 20**

2 ప్రముఖ నేపాలీ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి గిరిజా ప్రసాద్ కోయిరాలా ఛాతీ సంబంధమైన ఆరోగ్య సమస్యలతో మరణించారు.

**మార్చి 21**

2 దక్షిణాఫ్రికాలోని దర్బాన్‌లో కస్తూరిబా జీవిత విశేషాలతో కూడిన ఎగ్జిబిషన్ ప్రారంభించారు. గతంలో గాంధీజీ అవమానం పొందిన కోర్ట్ ఆఫ్ హౌజ్ భవనంలోనే ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడం విశేషం.

**మార్చి 23**

2 అమెరికా సైనాకాధికారిగా వైద్యవిద్యలో పట్టభద్రుడైన ప్రవాస భారతీయ సిక్కు విద్యావేత్త తేజ్‌దీప్ సింగ్ నియమితులయ్యారు

2 ఆస్ట్రియాలోని ఎనిమిది సంస్థల పరిశోధకులు; ఇస్రో శాస్త్రవేత్తలు రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాల సమాచారాన్ని ఉపయోగించి సముద్రం మీద వాతావరణ మార్పుల ప్రభావంపై అధ్యయనం చేయనున్నారు. దీనికోసం గతేడాది ప్రయోగించిన ఓషియన్ కలర్ మానిటర్-2 ఉపగ్రహం పంపే సమాచారం వినియోగించుకుంటారు.

**మార్చి 24**

2 అమెరికా ఆరోగ్య బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టం ఫలితంగా అమెరికాలో 95 శాతం మందికి ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఈ బిల్లు ఆమోదం పొందడానికి అధ్యక్షుడు బరాక్ ఒబామా విశేష కృషి చేశారు.

2 కాలేయం పనితీరును దెబ్బతీసే సిర్రోసిస్ వ్యాధి నివారణలో పసుపు ఉపయోగపడుతుందని పసుపులోని 'కర్కుమిన్' కాలేయ కణాలను ఆరోగ్యవంతంగా ఉంచడంలో తోడ్పడుతుందని ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

2 85 ఏళ్ళ ప్రముఖ అమెరికన్ గణిత శాస్త్రజ్ఞుడు జాన్‌టేట్ నెంబర్ థియరీ (ఆల్‌జీబ్రిక్ నెంబర్ థియరీ) పై చేసిన పరిశోధనలకు గానూ 2010 ఏబెల్ పురస్కారం లభించింది. నార్వేజియన్ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ లెటర్స్ అధ్యక్షుడు నిల్స్ క్రిస్టియన్ స్టెన్‌సెత్ ఈ విషయం వెల్లడించారు. ప్రముఖ గణిత శాస్త్ర నిపుణుడు నీల్స్ హెన్రిక్ ఏబెల్ (1802-1829) పేరున ఆయన 200 జన్మదినోత్సవాన ఏబెల్ బహుమతిని స్థాపించారు. తొలి ఏబెల్ బహుమతిని 2003లో ప్రముఖ మ్యాథమెటీషియన్ జీన్ పీరె సెరీకు ప్రధానం చేశారు.

2 బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల క్రికెట్ సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-0 తేడాతో గెలుచుకుంది.

2 నోటి ద్వారా పీల్చేందుకు అనువైన ఇన్సులిన్ (అఫ్రెజి) ను అమెరికా శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

SREE MEDIA & COMMUNICATIONS

**మార్చి 25**

2 దేశాల మధ్య సమాచార వినిమయం కోసం ఏర్పాటు చేసిన అంతర్ ప్రభుత్వ మండలి (ఐపిడిసి) చైర్మన్‌గా భారత సమాచార ప్రసార శాఖ కార్యదర్శి రఘుమీనన్ ఎన్నికయ్యారు. భారతదేశం నుంచే గాక అభివృద్ధి చెందుతున& దేశాల నుంచి ఈ పదవిని చేపట్టబోతున్న తొలి వ్యక్తిగా ఈయన చరిత్ర సృష్టించారు.

**మార్చి 26**

2 చైనా శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే మొదటగా జన్యుమార్పిడి విధానం ద్వారా రెండు ఆవులను సృష్టించారు. వీటిలో ఒక ఆవులో ఒమెగా-3 అనే ఆరోగ్యకరమైన కొవ్వు సాధారణ ఆవుకంటే 10 రెట్లు ఎక్కువగా ఉందని ఈ ప్రయోగాల్లో పాల్గొన్న ఇన్నర్ మలేషియా విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రొఫెసర్ లి-గువాంగ్ -పెంగ్ తెలిపారు. గత సంవత్సరం జూన్‌లోనే వీటిని సృష్టించారు.

2 పాకిస్తాన్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఆధునీకరణకు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ద్వారా 5 కోట్ల డాలర్ల రుణ సహాయాన్ని అందించాలని నిర్ణయించింది.

2 అధిక రుణ భారంతో సతమతమవుతున్న గ్రీస్‌కు ఆర్థిక సహాయం చేయాలని 16 యూరో దేశాలు నిర్ణయించాయి.

2 2009 డిసెంబర్‌తో అంతమైన క్వార్టర్‌లో అమెరికా జిడిపి 5.6 శాతంగా నమోదైంది. ఇటీవల కాలంలో ఇదే అత్యధిక వృద్ధి రేటు.

**మార్చి 27**

2 ఇరాక్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలలో మాజీ ప్రధాన మంత్రి అయాద్ అల్లావి నాయకత్వంలోని లౌకిక వాద ఇరాకియా బ్లాక్ 91 స్థానాలను కైవసం చేసుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రస్తుత ప్రధాని నూరి మాలికీ సారథ్యంలో స్టేట్ ఆఫ్ లా బ్లాక్ 89 స్థానాలు మాత్రమే సాధించింది.

**మార్చి 28**

2 అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆకస్మికంగా ఆఫ్ఘనిస్తాన్‌లో పర్యటించారు. ఆ దేశాధ్యక్షుడు హమీద్ కర్జాయ్, అతని క్యాబినెట్ సహచరులతో సమావేశమయ్యారు. బాగ్రమ్ ఎయిర్‌బేస్‌లో ఆ దేశ సైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉగ్రవాద సంస్థ ఆల్‌ఖైదాను తుద ముట్టించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.

2 ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ మెక్‌లారెన్ డ్రైవర్ జెన్సన్ బటన్ ఆస్ట్రేలియా గ్రాండ్ ప్రిక్స్ గెల్చుకున్నారు.

2 అరబ్ లీగ్ శిఖరాగ్రసదస్సు లిబియాలో జరిగింది. పశ్చిమాసియా దేశాలు అణుశక్తి రహితంగా ఉండాలని సభ్యదేశాలు వాంఛించాయి. అణ్వాయుధ అభివృద్ధిని నిరోధించేందుకు అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం తరహాలో పక్కా ప్రణాళికకు రూపకల్పన చేయాలని సభ్యదేశాలు పిలుపునిచ్చాయి.

2 వేలాది మంది మరణానికి కారణమవుతున్న కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు విప్లవాత్మకమైన డీఎన్‌ఏ పరీక్షను లండన్ ఇంపీరియల్ కళాశాల శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ పరీక్ష ద్వారా క్యాన్సర్ కణితుల్ని ముందే గుర్తించడమే కాకుండా మెరుగైన శస్త్రచికిత్స చేయవచ్చని పరిశోధనకు నాయకత్వం వహించిన డా.హర్‌ప్రీత్ వాసన్ తెలిపారు.

2 మిస్ ఇండియా వరల్డ్ వైడ్ 2010గా దక్షిణాఫ్రికా యువతి కాజల్ లక్ష్మీ నారాయణ్, రన్నరప్‌గా బ్రిటన్‌కు చెందిన నీహారిక రైజాదా, రెండవ రన్నరప్‌గా సూరినామ్ వనిత చెర్ మార్చెంద్ విజయం సాధించారు.

**మార్చి 29**

2 రష్యా రాజధాని మాస్కోలో జరిగిన మానవ బాంబు దాడుల్లో 38 మంది మృతి చెందగా, 63 మంది గాయపడ్డారు.

2 ప్రముఖ పాకిస్తానీ క్రికెటర్, మాజీ కెప్టెన్ మహ్మద్ యూసఫ్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. ఆయన 87 టెస్ట్‌ల్లో 57.04 సగటున 7,431 పరుగులు, 282 వన్డేల్లో 9624 పరుగులు సాధించారు.

**మార్చి 30**

2 మొరాకో, సూడాన్ మినహా ఆఫ్రికాలోని తన వాణిజ్యాన్ని విక్రయించడానికి కువైట్ టెలికాం దిగ్గజం జైన్, ఇండియాకు చెందిన భారతీ ఎయిర్‌టెల్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం విలువ 48వేల కోట్లు.

2 భారత్ అమెరికాతో అణు ఇంధన పునఃశుద్ధి ఒప్పందం కుదుర్చుకుంది.

**మార్చి 31**

2 విశ్వ ఆవిర్భావ రహస్యాన్ని ఛేదించేందుకు స్విట్జర్లాండ్-ఫ్రాన్స్ సరిహద్దులో నిర్వహించిన బిగ్‌బ్యాంగ్ ప్రయోగం విజయవంతమైంది.

**ఏప్రిల్ 1**

2 ఐర్లాండ్ అపర కుబేరుల జాబితాలో ప్రవాసభారతీయ వ్యాపారవేత్త పల్లోంజీ మిస్త్రీ 390 కోట్ల పౌండ్ల (26 వేల కోట్లు) వార్షికాదాయంతో అగ్రస్థానాన నిలిచారు. 2003న ఐర్లాండ్ పౌరసత్వం తీసుకొన్న ఆయన ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తాజ్ హోటళ్ళతోపాటు భారత్‌కు చెందిన టాటాసన్స్‌లో 18.48% వాటా కలిగి ఉన్నారు.

2 2012లో లండన్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడోత్సవాల సందర్భంగా ఒలింపిక్ పార్కులో 115 మీటర్ల ఎత్తయిన లండన్ ఒలింపిక్స్ శిల్పాన్ని ప్రవాసభారతీయ కళాకారుడు అనీష్ కపూర్ రూపొందిస్తారు.

**ఏప్రిల్ 2**

2 పాకిస్తాన్ అటార్నీ జనరల్ అన్వర్ మన్సూర్‌ఖాన్ తన రాజీనామాను ప్రధానమంత్రి యూసఫ్ రజాగిలానీకు సమర్పించారు. ఆదేశాధ్యక్షుడు ఆసిఫ్ అలీ జార్దారీపై మనీలాండరింగ్ కేసుల పునర్విచారణ జరిపేందుకు అవసరమైన సమాచారంతో న్యాయశాఖ సహకరించడంలేదని గతంలో ఆయన సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేశారు.

2 ఎవరెస్ట్ శిఖరాన్ని 19 సార్లు అధిరోహించి గిన్నిస్‌బుక్‌లో స్థానం పొందిన ప్రముఖ నేపాలీ పర్వతారోహకుడు అప్పాషేర్పా ఏప్రిల్ 6న 20వసారి ఎవరెస్ట్‌ను అధిరోహించనున్నట్లు ప్రకటించారు.

2 ఫిన్లాండ్‌లోని హెల్సింకి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఆస్కో పర్పోలాకు 2009 సంవత్సరానికి కరుణానిధి క్లాసికల్ తమిళ్ అవార్డు లభించింది.

2 కజకిస్థాన్‌లోని బైకనూర్ ప్రయోగ కేంద్రం నుండి రష్యా వ్యోమనౌక సోయజ్ టిఎమ్‌ఏ-18ను విజయవంతంగా ప్రయోగించారు. ఈ నౌక వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనికి చేరుస్తుంది.

SREEMEDIA & COMMUNICATIONS

**ఏప్రిల్ 5**

2 సోనీ ఎరిక్సన్ ఓపెన్ డబ్ల్యుటిఏ మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్‌లో బెల్జియం స్టార్ క్లిమ్ క్లిస్టర్స్. వీనస్ విలియమ్స్ 6-2, 6-1తో ఓడించి టైటిల్‌ను గెల్చుకుంది.

2 ఏటిపి సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాడు సోమదేవ్ వర్మన్ 4 స్థానాలను మెరుగుపరచుకొని 116వ ర్యాంకును పొందాడు.

2 రెడ్‌బుల్ డ్రైవర్ సెబాస్టియన్ వెట్టల్ మలేషియా గ్రాండ్ ప్రీ టైటిల్‌ను గెల్చుకున్నాడు.

**ఏప్రిల్ 5**

2 ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుండి డిస్కవరీ వ్యోమనౌకను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకు పంపారు. ఈ నౌకలో ముగ్గురు మహిళా వ్యోమగాములు, ఐదుగురు పురుష వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్ళారు.

**ఏప్రిల్ 6**

2 బ్రిటన్ సాధారణ ఎన్నికలు మే 6న నిర్వహించనున్నట్లు ఆదేశ ప్రధాన మంత్రి గోర్డాన్ బ్రౌన్ తెలిపారు.

2 మానవ వనరుల శాఖామంత్రి కపిల్ సిబాల్ పెర్త్‌లోని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి స్టీఫెన్ స్మిత్‌తో సమావేశమై ఇరుదేశాల విద్యా సంబంధాలపై చర్చించారు. పిమ్మట ఆస్ట్రేలియా ఉప ప్రధాని జూలికా గిల్లర్డ్‌తో మెల్‌బోర్న్‌లో సమావేశమై అక్కడి భారతీయ విద్యార్థుల భద్రతపై చర్చించారు.

**ఏప్రిల్ 7**

2 భారత్, చైనా ప్రధానమంత్రులు ఏ సమయంలోనైనా మాట్లాడుకునే విధంగా ఏర్పాటు చేసిన హాట్‌లైన్ ఒప్పందంపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు ఎస్.ఎమ్.కృష్ణ, యాంగ్‌జెజీలు సంతకాలు చేశారు.

2 2009 మే మాసంలో ఆస్ట్రేలియాలో జ్యాత్యాహంకార దాడులకు తీవ్రంగా గాయపడి కోలుకుంటున్న శ్రవణ్‌కుమార్‌కు ఆస్ట్రేలియా ప్రభుత్వం శాశ్వత నివాస హోదా ప్రకటించింది.

**ఏప్రిల్ 8**

2 జీవ ఔషధ తయారీ సంబంధిత విషయాల్లో అధ్యక్ష సలహామండలి బయోఎథికల్ స్టడీ కమిషన్‌లో రాజు కుచెర్లపాటి సభ్యులుగా నియమితులయ్యారు. ఆయన జన్యుమార్పులు, వ్యాధి కారక జన్యువుల క్లోనింగ్, జీన్ మ్యాపింగ్‌లలో విశిష్ట కృషి చేశారు.

2 ప్రశాంతంగా ముగిసిన శ్రీలంక పార్లమెంట్ ఎన్నికల్లో (225 స్థానాలు) 50 శాతం ఓటింగ్ నమోదైంది.

2 చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్‌లో అణ్వాయుధాల తగ్గింపు చారిత్రాత్మక ఒప్పందంపై అమెరికా, రష్యా అధ్యక్షులు బరాక్ ఒబామా, ద్విమిడ్రీ మెద్వదేవ్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం మేరకు అణ్వాయుధాల్లో 3వ వంతు క్షిపణులు, జలాంతర్గాములు, బాంబర్లలో సగానికిపైగా తగ్గిస్తారు. అణ్వాయుధాల సంఖ్యను 1550కు చేరుస్తారు. డిసెంబర్‌తో గతంలోని స్టార్ట్ వ్యూహాత్మక ఆయుధ తగ్గింపు ఒప్పందం కాలపరిమితి ముగియడంతో నూతన ఒప్పందం జరిగింది.

2 రియో డీ జనీరోలో సంభవించిన భారీ తుఫానుకు 153 మంది మరణించగా, వందలాది మంది నిరాశ్రయులయ్యారు.

**ఏప్రిల్ 9**

2 శ్రీలంక అధ్యక్షుడు మహేంద్ర రాజ పక్సే నేతృత్వంలోని యునైటెడ్ పీపుల్స్ ఫ్రీడమ్ అలయెన్స్ (యుపిఎఫ్ఏ) ఆదేశ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో 225 స్థానాలకు గానూ 117 స్థానాలు గెలుచుకుంది. మాజీ ప్రధాని రణిల్ విక్రమసింఘే నాయకత్వంలోని విపక్షం యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ 46 స్థానాలు, మాజీ ఆర్మీ చీఫ్ ఫొన్సెకా నాయకత్వంలోని డెమోక్రాటిక్ నేషనల్ ఆలయేన్స్ ఐదు స్థానాలను గెల్చుకోగా మరో 45 స్థానాలకు ఫలితాలు వెలువడాల్సి ఉంది.

2 యునైటెడ్ పీపుల్స్ ఫ్రీడం ఆలయెన్స్ (యుపిఎఫ్ఏ) తరపున సనత్ జయసూర్య నూతన నియోజక వర్గం నుండి 74,352 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

2 ఉజ్జెకిస్తాన్ రాజధాని తాష్కెంట్‌లో జరుగుతున్న ఆసియా యూత్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి మత్స సంతోషి స్వర్ణ పతకం సాధించారు.

2 రష్యాలోని వైబోర్గ్ నుండి జర్మనీలోని గ్రీఫ్‌సాల్ట్ వరకు నేలపై 900 కి.మీ. మేర, బాల్టిక్ సముద్రంలో 1200 కి.మీ. మేర 12 బిలియన్ డాలర్ల నార్డిక్ స్ట్రీమ్ పైప్‌లైన్ నిర్మాణాన్ని రష్యా ప్రధాని ద్విమిద్రి మెద్వదేవ్ ప్రారంభించారు. ఈ పైప్‌లైన్ సాలీన 55 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను సరఫరా చేస్తుంది. రష్యా 150 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను యూరప్‌కు సరఫరా చేస్తుంది.

**ఏప్రిల్ 10**

2 పోలండ్ అధ్యక్షుడు లెచ్‌కజిన్‌స్కీ రష్యాలోని స్మాలెన్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారు. ఈ దుర్ఘటనలో అధ్యక్షునితోపాటు ఆయన సతీమణి, పోలండ్ మిలిటరీ చీఫ్, ఇతర ఉన్నతాధికారులతో సహా 97 మంది మరణించారు. పోలండ్ సైనికాధికారులను రష్యాలోని కటిన్ అటవీ ప్రాంతంలో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో సోవియట్ మాజీ నియంత జోసెఫ్ స్టాలిన్ ఆదేశాల మేరకు ఊచకోత కోసి 70ఏళ్ళు అయిన సందర్భంగా వారికి నివాళులర్పించేందుకు పోలండ్ అధ్యక్షుడు లెచ్ కజిన్‌స్కీ, ఆయన సతీమణి మారియాల రష్యా పర్యటనలో ఈ దుర్ఘటనలో సంభవించింది.

2 రాజకీయ సంక్షోభం నెలకొన్న కిర్గిజ్‌స్తాన్‌లో విదేశాంగ మంత్రి, మహిళా నాయకురాలు రోజాబతున్ బయేవా నాయకత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. దేశంలో నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా అమెరికా తన సేనలను పంపించే విమాన రాకపోకలను సైతం నిలిపివేసింది.

**ఏప్రిల్ 11**

2 అణు భద్రతా సదస్సులో పాల్గొనేందుకు అమెరికా వెళ్ళిన భారత ప్రధాన మంత్రి డా. మన్మోహన్‌సింగ్ బ్లైయిర్ హౌజ్‌లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాతో సమావేశమయ్యారు. అణుభద్రత, పాకిస్థాన్‌కు అమెరికా సాయం, ఆఫ్ఘనిస్తాన్‌లోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. గత ఆరు నెలల్లో వీరిరువురూ కలవడం ఇది రెండవసారి.

2 దాదాపు 25 ఏళ్ళ తర్వాత అధ్యక్ష, స్థానిక సంస్థలకు సూడాన్ ఎన్నికలు నిర్వహిస్తోంది. అంతర్యుద్ధానికి ముగింపు పలుకుతూ 2005లో రాజకీయ పార్టీలు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ఎన్నికలు నిర్వహించదుతున్నాయి.

SREE MEDIA & COMMUNICATIONS

2 శ్రీఘ్రగతిన వృద్ధి చెందుతున్న గ్లోబల్ టెలికామ్ పరిశ్రమ భవితను ముందుకు నడిపించే సత్తా కలిగిన 40 మంది యువ ప్రపంచ నేతల జాబితాలో టాటా కమ్యూనికేషన్స్ కార్పొరేట్& స్ట్రాటజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అద్దేపల్లికి చోటు లభించింది.

**ఏప్రిల్ 12**

2 రుణ ఊబిలో కూరుకుపోయిన గ్రీస్‌కు 30 బిలియన్ యూరోల ఆర్థిక సహాయం అందించేందుకు 16 దేశాల యూరోపియన్, యూనియన్ అంగీకరించిందని యూరో గ్రూప్ ఛైర్మెక, లగ్జంబర్గ్ ప్రధాని జీన్ క్లోడ్ జంకర్ వెల్లడించారు.

**ఏప్రిల్ 13**

2 అంబేద్కర్ 120వ జయంతిని పురస్కరించుకొని అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ అంబేద్కర్ న్యాయపీఠాన్ని ఏర్పాటుచేసింది.

2 ప్రపంచంలోని అత్యంత లోతైన సముద్రగర్భ అగ్నిపర్వత బిలాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దీని లోతు ఐదు కిలోమీటర్లు. ఇది కరేబియన్ సముద్రంలోని జమైకా, కేమాన్, ఐలాండ్స్‌ల మధ్యలో ఉంది. ఇందులోంచి వెలువడుతున్న ఉష్ణజలం సీసాన్ని సైతం కరిగిస్తుంది. బ్రిటన్‌లోని సౌతాంప్టన్ శాస్త్రవేత్తలు అత్యాధునిక కెమెరాలు, నౌకల సహాయంతో ఈ బిలాన్ని గుర్తించారు. అటోసబ్ 6000 అనే రోబో జలాంతర్గామి అన్వేషణలో ఈ బిలం వెలుగుచూసింది. కరేబియన్ సముద్రం నుండి కనుగొన్న కొత్తబిలం చిమ్నీలనుండి ఉష్ణజలం పెల్లుబుకుతోందని ఈపరిశోధనకు నాయకత్వం వహించిన శాస్త్రవేత్త జాన్ కూప్లే తెలిపారు.

2 పులిట్జర్ బహుమతి తొలిసారిగా ప్రొపబ్లికా అనే ఆన్‌లైన్ వార్తా సంస్థకు దక్కింది. కత్రినా తుఫాను నేపథ్యంలో అమెరికాలోని న్యూ ఆర్లిన్ మెడికల్ సెంటర్‌లో చోటుచేసుకున్న వివాదస్పద మరణాలపై షేరీపింక్ అనే పాత్రికేయుడు 'ద డక్లీ ఛాయిస్ ఎట్ ద మెమోరియల్ పేరుతో రాసిన కథనానికి ఈ అవార్డు లభించింది.

**ఏప్రిల్ 14**

2 వాయవ్య చైనాలో కిఘై ప్రావిన్సులో సంభవించిన భారీ భూకంపంలో 400 మంది మరణించారు.

2 సానియామీర్జా–షోయబ్ మాలిక్‌లను కుటుంబ నియంత్రణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించనున్నట్లు పాకిస్థాన్ ప్రజా సంక్షేమ శాఖమంత్రి ఫిర్దోస్ ఆషిక్ అవాన్ ప్రకటించారు.

**ఏప్రిల్ 15**

2 బ్రిక్ సమావేశాల్లో పాల్గొనడానికి బ్రెజిలియా వెళ్ళిన భారత ప్రధాని మన్మోహన్ సింగ్, చైనా అధ్యక్షుడు హూ జింటావోతో సమావేశమయ్యారు. విద్య, రక్షణ, వాణిజ్యం తదితర రంగాల్లో ప్రస్తుత సహకారాన్ని మెరుగుపరచుకోడానికి ఇరుదేశాలు అంగీకరించాయి. అంతర్జాతీయ అంశాలైన పర్యావరణ మార్పు (దోహా రౌండ్), ఉగ్రవాద సమస్యలను పరిష్కరించడానికి పరస్పర సహకారాన్ని మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాయి. విదేశీ పెట్టుబడుల్ని పెంచేందుకు ఇరుదేశాల వ్యాపారవేత్తల్ని ప్రోత్సహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

2 అమెరికా చీఫ్ ఆఫ్ నావల్ ఆపరేషన్స్ అడ్మిరల్ గారీ రఫెడ్ సదరన్ నావల్ కమాండ్‌ను సందర్శించారు.

2 1973 రాజ్యాంగం ప్రకారం అధ్యక్ష అధికారాల్ని పార్లమెంట్‌కు బదలాయించే 18వ సవరణను పాకిస్థాన్ పార్లమెంట్ ఆమోదించింది.

2 ప్రముఖ భారతీయ క్రీడాకారుడు పంకజ్ అద్వానీ సింగపూర్‌కు చెందిన పీటర్ గిల్‌క్రిస్ట్‌ను 6–5తో ఓడించి ఆసియా బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌ను వరుసగా మూడవసారి గెల్చుకున్నాడు. ఆసియా అండర్ 21 స్నూకర్ టైటిల్‌ను చైనాకు చెందిన లియా చువాంగ్ గెలుపొందాడు.

2 ఐస్‌లాండ్ అగ్నిపర్వతం బద్దలై బూడిదతో కూడిన ఆవిరి, పొగ ఆకాశాన్ని కమ్మేయడంతో అనేక ఖండాంతర విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. ఐస్‌లాండ్తోపాటు నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్, డెన్మార్క్, వాయవ్య అమెరికాలో విమాన రాకపోకలు నిలిచిపోయాయి.

2 మాజీ మంత్రి జశ్వంత్‌సింగ్ "జిన్నా భారతదేశ విభజన–స్వాతంత్ర్యం" పుస్తకాన్ని ఇస్లామాబాద్‌లో ఆవిష్కరించారు. ఉమ్మడి చరిత్రను, దేశ విభజన చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా పరస్పర ప్రతీకార భావాన్ని పోగొట్టుకోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

**ఏప్రిల్ 16**

2 బ్రిక్ దేశాల శిఖరాగ్ర సమావేశం బ్రెజిల్ రాజధాని బ్రెజిలియాలో జరిగింది. ఈ సమావేశంలో ప్రసంగించిన భారత ప్రధాని డా. మన్మోహన్‌సింగ్ ఇంధన, ఆహార భద్రతలో సన్నిహిత సహకారం అవసరమని తెలియజేశారు.

2 బెనజీర్ హత్యను విచారించేందుకు నియమించిన ఐక్యరాజ్యసమితి త్రిసభ్య కమిషన్ 65 పేజీల నివేదికను ఐరాస కార్యదర్శి బాన్ కీ మూన్‌కు సమర్పించింది. ఆమె హత్య నివారించదగిందేనని, ఆమెకు బెదిరింపులు వస్తున్నా రక్షణ కల్పించడంలో అప్పటి పాకిస్థాన్ అధ్యక్షుడు ముషరాఫ్ విఫలమయ్యాడని కమిషన్ అభిప్రాయపడింది. భారత్‌తో సంబంధాలు మెరుగుపడాలన్న స్వతంత్ర ధోరణికి, కాశ్మీర్ వివాదంపై దాని ప్రభావాలకు సంబంధం ఉండొచ్చనికమిటీ అభిప్రాయపడింది.

2 మే 12 ప్రారంభమయ్యే 63వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అధికారిక పోస్టర్‌లో ఫ్రెంచి నటి జూలియట్ బినోషి చిత్రాన్ని ముద్రించారు. ఫెస్టివల్ జూరి ఛైర్మన్‌గా అమెరికా దర్శకుడు టిమ్ బర్టన్ వ్యవహరిస్తారు. ఈ జ్యూరిలో భారత దర్శకుడు శేఖర్ కపూర్ కూడా ఉన్నారు. రిడ్లీ స్కాట్ రాబిన్ హుడ్ చిత్ర ప్రదర్శనతో కేన్ చిత్రోత్సవం ప్రారంభమవుతుంది. విక్రమాదిత్య మోట్వాని దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఉడాన్ ఈ ఫెస్టివల్‌కు ఎంపికైంది.

2 ఏప్రిల్ 8 ప్రజా తిరుగుబాటులో పదవీచ్యుతుడు కావింపబడ్డ కిర్గిజ్‌స్థాన్ అధ్యక్షుడు కుర్మాన్‌బెక్ బకియెవ్ తన పదవికి రాజీనామా చేశారు.

**ఏప్రిల్ 18**

2 అమెరికా నిర్బంధంలో ఉన్న ఆల్‌ఖైదా అనుమనిత ఉగ్రవాది డేవిడ్ హెడ్లీని భారత్ ప్రశ్నించనుంది. ఈ మేరకు అమెరికా నుంచి ఖచ్ఛితమైన హామీ లభించిందని ఉన్నత వర్గాలు వెల్లడించాయి.

2 మెంటోకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నీ సింగిల్స్ విభాగంలో స్పెయిన్‌కు చెందిన రఫెల్ నాదల్ వరుసగా 6వసారి విజయం సాధించాడు. 1968లో టెన్నిస్ ఆరంభమైన తర్వాత వరుసగా ఆరేళ్ళు టోర్నీ విజేతగా నిలిచిన ఘనత సాధించాడు. ఆయన వెర్డాస్కోపై

SREE MEDIA & COMMUNICATIONS

విజయం సాధించి 2కోట్ల 60లక్షల నగదు బహుమతి గెలుచుకున్నాడు.

2 అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య ప్రపంచ కప్ పోటీలు చైనా రాజధాని బీజింగ్‌లో ప్రారంభమయ్యాయి. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో రష్యాకు చెందిన డెనిస్ పొకొలోవ్ స్వర్ణ పతకాన్ని, చైనాకు చెందిన జు కినాన్ రజత పతకాన్ని, ఇండియాకు చెందిన గగన్ నారంగ్ కాంస్య పతకాన్ని సాధించారు.

2 మోంటోకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నీ డబుల్స్ విభాగంలో నెస్టర్ (కెనడా) – జినోమిచ్ (సెర్బియా)ల జోడీ మహేష్ భూపతి (ఇండియా) – మాక్స్ మిర్నీ (బెలారస్)ల జోడీపై విజయం సాధించింది.

2 పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌గా ఖలీద్ షమీమ్ వైన్ నియమితులయ్యారు.

**ఏప్రిల్ 19**

2 అమెరికాలోని అతిపెద్ద జిల్లా అయిన కాలిఫోర్నియా జిల్లా జడ్జిగా ప్రవాస భారతీయుడు విజయ్ గాంధీ ఎంపికయ్యారు.

2 పరిశ్రమలు, వ్యవసాయం, మైనింగ్, డిశాలినేషన్, వైద్యరంగాల్లో వినియోగించుకొనేందుకు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లో కింగ్ అబ్దుల్లా మరియు పునరుత్పాదన శక్తి పట్టణాన్ని నిర్మిస్తామని రాజు అబ్దుల్ బిన్ అబ్దుల్ అజీజ్ రాజాజ్ఞను విడుదల చేశారు.

2 హరిత నోబెల్ ప్రఖ్యాతి గాంచిన క్యూబా విత్తన శాస్త్రవేత్త హంబర్టో రియోస్ లబ్రాడాకు ప్రపంచ పర్యావరణ బహుమతి లభించింది. రిచర్డ్ గోల్డ్‌మన్ ఆయన సతీమణి రోడా 1990లో ఈ బహుమతిని ఏర్పాటు చేశారు. సుస్థిర వ్యవసాయ ప్రాముఖ్యతను నొక్కి చెప్పేందుకే ఆయనకు ఈ బహుమతి ప్రకటించామని డైరెక్టర్ లోరో రోమింగర్ తెలిపారు.

**ఏప్రిల్ 20**

2 పౌర హక్కుల ఉద్యమానికి జీవితాంతం కృషి చేసిన డొరోతీ ఇర్నేహైట్ (98) వాషింగ్టన్‌లోని హోర్వర్డ్ విశ్వవిద్యాలయ ఆసుపత్రిలో మరణించారు. ఈమె 1912 మార్చి 24న వర్జీనియాలో జన్మించారు. మార్టిన్‌లూథర్‌కింగ్ జూనియర్‌తో కలిసి పౌరహక్కుల ఉద్యమంలో పాల్గొన్నారు. డొరోతి 1952లో ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కూడా పని చేశారు.

2 ఖాప్లా అనే మహిళకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మరణ శిక్ష అమలు చేయనుంది. ఆమెతోపాటు ఇద్దరు స్నేహితులకు కూడా మరణ శిక్షపడింది. ఒక మహిళకు మరణ శిక్షపడటం ఇదే ప్రథమం.

**ఏప్రిల్ 21**

2 అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ మాజీ అధ్యక్షుడు సామరంచ్(89) మ్యాడ్రిడ్‌లో మరణించారు. ఆధునిక ఒలంపిక్స్‌కు ప్రాముఖ్యత సాధించటంలో సామరంచ్ విశేష కృషిచేశారు. ఈయన 21 సంవత్సరాలు ఐఒసి అధ్యక్షునిగా వ్యవహరించారు.

2 శ్రీలంక అధ్యక్షుడు మహేంద రాజపక్సే ఫ్రీడమ్ పార్టీ వ్యవస్థాపకుడు డి.ఎమ్.జయరత్నను ఆదేశ ప్రధానమంత్రిగా నియమించారు.

**ఏప్రిల్ 22**

2 శ్రీలంక స్పీకర్‌గా ఆ దేశాధ్యక్షుడు మహేంద రాజపక్సే సోదరుడు కమల్ రాజపక్సే నియమితులయ్యారు.

**ఏప్రిల్ 23**

2 మానవ రహిత అంతరిక్ష నౌక ఎక్స్37–బిను అమెరికా సైన్యం ప్రయోగించింది. కక్ష్యలో ఇది 9 నెలల వరకు ఉండగలదు. తిరిగి ఉపయోగించుకొనే అవకాశం ఉన్న ఈ నౌకను బోయింగ్ ఆధునిక పరిశోధన ప్రయోగశాల నిర్మించింది. కొలరాడో స్ప్రింగ్స్ వద్ద ఉన్న ఎయిర్‌ఫోర్స్ స్పేస్ కమాండ్ దీన్ని పర్యవేక్షిస్తుంది.

2 ప్రపంచంలో తొలి సంపూర్ణ ముఖ శస్త్రచికిత్సను వాల్ డీ హెబ్రాన్ విశ్వవిద్యాలయ వైద్యశాలలో స్పెయిన్ వైద్యనిపుణులు విజయవంతంగా నిర్వహించారు. తొలి ముఖ మార్పిడి శస్త్ర చికిత్స 2005లో ఫ్రాన్స్ మహిళ ఇసాబెల్లి డినుఓయిర్‌కు నిర్వహించారు.

**ఏప్రిల్ 24**

2 అంతరిక్షంలో ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తున్న హబుల్ స్పేస్ టెలిస్కోప్ 20 సంవత్సరాలుగా విజయవంతంగా పని చేస్తోంది. దీనిని అమెరికా శాస్త్రవేత్తలు 1990, ఏప్రిల్ 24న డిస్కవరీ స్పేస్ షటిల్ ద్వారా అంతరిక్షంలోనికి ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఇది దాదాపు 50 లక్షల ఫోటోలను పంపించింది.

2 ప్రపంచంలో అతి చిన్న త్రీడి వరల్డ్ మ్యాప్‌ను ఐబిఎం శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ మ్యాప్ 22 మైక్రోమీటర్ల పొడవు, 11 మైక్రో మీటర్ల వెడల్పు ఉంది. ఒక ఇసుక రేణువుపై ఇలాంటి మ్యాప్‌లు దాదాపు వెయ్యి పడతాయి.

2 ముంబయి దాడుల నిందితుడు డేవిడ్ హెడ్లీను విచారించేందుకు అమెరికా న్యాయాధికారులతో చర్చలు జరిపేందుకు భారత సొలిసిటర్ జనరల్ గోపాల్ సుబ్రమణ్యం అమెరికా చేరుకున్నారు.

2 ఐస్లాండ్‌లో ఐజాఫియాలో జోకుల్ అగ్నిపర్వతం పేలింది. అనంతమైన కాలుష్య కారకాల, సీసం, బూడిద, సల్ఫర్ డై ఆక్సైడ్, ధూళి, దుమ్ము, రాతిరేణువులు అన్నీ కలిసి దట్టమైన ధూళి మేఘాలై ఆకాశంలో కమ్మేసి విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**ఏప్రిల్ 25**

రష్యా అణు ఇంధన సంస్థ టివిఈఎల్ భారత్‌లో అణుఇంధన ఫాబ్రికేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి అణు ఇంధన శాఖతో చర్చలు జరిపింది.

2 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం రాష్ట్రీయం స్వాస్థ యోజన పథకాలకు జి–20 దేశాల కార్మిక, ఉపాధి మంత్రులు ప్రశంసలు అందాయి. కేంద్ర కార్మిక మంత్రి మల్లికార్జున కార్గే జి–20 దేశాల కార్మిక మంత్రులకు ఈ రెండు పథకాలపై విస్తృతమైన పరిచయం చేసారు.

2 ఈ సంవత్సరం చాంపియన్స్ లీగ్‌ను దక్షిణాఫ్రికాలో నిర్వహించేందుకు చాంపియన్స్ లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది. చాంపియన్స్ లీగ్ ట్వంటీ 20 మ్యాచ్‌లు సెప్టెంబర్ 10 నుండి 26 వరకు జరుగుతాయి.

**ఏప్రిల్ 26**

2 ఆఫ్ఘనిస్తాన్ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ భారత్‌లో పర్యటించారు.

**ఏప్రిల్ 28**

2 భూటాన్ రాజధాని థింపూలో సార్క్ 16వ శిఖరాగ్ర సమావేశం జరిగింది.

SREE MEDIA & COMMUNICATIONS

## జాతీయం

**జనవరి 24**

2 దౌత్యరంగంలో ప్రధానం చేసే అర్డర్ ఆఫ్ డిప్లమాటిక్ సర్వీసెస్ మెరిట్‌ను గణతంత్ర కొరియాకు హానరరీ కన్సల్ జనరల్‌గా ఉన్న వేణు శ్రీనివాసన్‌కు ఆదేశాధ్యక్షుడు లీ బాక్ ప్రధానం చేశారు. ఇండో–కొరియన్ సాంస్కృతిక కేంద్రాన్ని చెన్నైలో ఏర్పాటు చేయడంలో ఆయన కృషి చేశారు.

2 జిఎస్ఎల్‌వి, ఎమ్‌కె–3 ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.నారాయణమూర్తి శ్రీహరి కోటలోని షార్ నుండి దేశంలోనే అతిపెద్ద, అత్యంత శక్తివంతమైన (200 టన్నుల సాలిడ్ (ప్రొపెల్లంట్స్) రాకెట్ మోటార్ ఎస్–200ను విజయవంతంగా ప్రయోగించినట్లు తెలిపారు. నాసా స్పేస్ షటిల్, ఏరియన్ స్పేస్ ఏరియన్–5 లాంచ్ వెహికల్ తర్వాత ప్రపంచంలోనే ఇది మూడవ అత్యంత శక్తి వంతమైన రాకెట్ మోటార్ కావడం గమనార్హం.

**జనవరి 25**

2 చైనా, ఇండియా వ్యూహాత్మక, ప్రాదేశిక సంబంధాల దృష్ట్యా భారత్‌లోని చైనా దౌత్యవేత్తకు ఉపమంత్రి హోదాను చైనా ప్రభుత్వం కల్పించింది. తద్వారా ప్రస్తుత దౌత్యవేత్త జాంగ్‌యాన్ ఆదేశపు విదేశాంగ మంత్రితో నేరుగా సంబంధాలు కలిగి ఉంటారు.

2 మత సామరస్యానికి కృషిచేసిన సంస్థలకు, వ్యక్తులకు ప్రధానం చేసే జాతీయ మత సామరస్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. వ్యక్తిగత విభాగంలో హిందూ, ముస్లిం మతాల సారుప్యాన్ని వివరిస్తూ హిందీ, సంస్కృత భాషలలో 8 రచనలు చేసిన హనీఫ్ ఖాన్ శాస్త్రి వ్యక్తిగత విభాగంలో, రాజస్థాన్‌కు చెందిన మానవ హక్కుల సామాజిక సంక్షేమ కేంద్రానికి సంస్థల విభాగంలో 2009 జాతీయ మత సామరస్య అవార్డు లభించింది ఈ అవార్డు కింద వ్యక్తులకు 2 లక్షలు, సంస్థలకు 5 లక్షల రూపాయల నగదు బహుమతి లభిస్తుంది.

2 జైళ్ళ సిబ్బంది సంస్కరణల సేవాపతకానికి ఎంపికైన 14మంది అధికారుల్లో రాజమండ్రి సెంట్రల్ జైల్ సూపరింటెండెంట్ ఎ.జి.సాయినాథ్ రెడ్డికి స్థానం దక్కింది–కోవైలోని సిద్ధి వినాయకుని ఆలయానికి ఐఎస్ఓ 9001–2008 సర్టిఫికెటన్‌ను లండన్‌లోని మోడీ ఇంటర్నేషనల్ సంస్థ ప్రధానం చేసింది.

2 అసోం రైఫిల్స్‌కు చెందిన మేజర్ డి. శ్రీరామ్‌కుమార్, రాజ్‌పుటానా రైఫిల్స్‌కు చెందిన హవల్దార్ రాజేష్‌కుమార్, పారామిలటరీకు చెందిన మేజర్ రోహిత్ శర్మలకు అత్యున్నత సైనిక పురస్కారం 'అశోక్ చక్ర' లభించింది. లష్కరే తోయిబా ఉగ్రవాదిని చంపిన రుక్సానా బేగంకు శాంతిసమయంలో ప్రకటించే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తి చక్ర' లభించింది.

2 సాహిత్య అకాడమీ మరియు శ్యామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఠాగూర్ పురస్కారాలు–2009లను బెంగాలీ, హిందీ, కన్నడ, గుజరాతి, బోడో, పంజాబీ, కాశ్మీరీ, తెలుగు భాషలలో కృషిచేసిన 9 మంది సాహిత్యవేత్తలకు ప్రకటించారు.

**జనవరి 26**

2 ఏప్రిల్‌లో అమెరికాలో ఒబామా అధ్యక్షతన జరిగే అణు భద్రతా సదస్సుకు పీఎం మన్మోహన్‌సింగ్ మాజరవుతారని పిఎమ్ఓ వెల్లడించింది. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ప్రత్యేక ఆహ్వానితురాలుగా ప్రముఖనర్తకి మల్లికా సారాభాయ్ ఎంపికయ్యారు.

**జనవరి 27**

2 బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రాంగణంలో ఇండో–కొరియా శాస్త్ర, సాంకేతిక కేంద్రాన్ని మాజీ రాష్ట్రపతి డా.ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ ప్రారంభించారు. సోలార్ థర్మల్ ఎనర్జీ పరిశోధనలపై ఈ కేంద్రం ప్రధానంగా దృష్టి పెడుతుంది.

2 సమాజ్‌వాది పార్టీ జాతీయ జనరల్ సెక్రటరీగా మోహన్‌సింగ్ నియమితులయ్యారు.

**జనవరి 28**

2 న్యూఢిల్లీలో జరిగిన రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శుల సమావేశంలో మానవ వనరుల శాఖమంత్రి కపిల్ సిబాల్ ప్రసంగిస్తూ సీబీఎస్ఈ పబ్లిక్ పరీక్షలను 2011 నుండి రద్దు చేస్తామని తెలిపారు.

**జనవరి 29**

2 జర్మనీ, భారత రాజ్యాంగాలు 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జర్మనీకు చెందిన ఎఫ్ఎన్ఎఫ్ సెంటర్ ఫర్ యూరోపియన్ స్టడీస్, స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్, జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న సదస్సులో వక్తగా లోక్‌సత్తా నాయకుడు డా.జయప్రకాశ్ నారాయణ్‌ను ఆహ్వానించారు.

2 1980 మధ్య కాలంలో రాజ్యసభ ఉపాధ్యక్షునిగా వ్యవహరించిన రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మాజీ మంత్రి రామ్‌నివాస్ మీర్ధా అనారోగ్యంతో మరణించారు. ఆయన 1992లో సెక్యూరిటీ కుంభకోణంపై నియమించిన సంయుక్త పార్లమెంటరీ సంఘం ఛైర్మన్‌గా వ్యవహరించారు.

2 ప్రపంచంలోనే అతి పెద్ద భద్రతా దళమైన సెంట్రల్ రిజర్వ్ పోలీస్‌ఫోర్స్ నూతన డైరెక్టర్ జనరల్‌గా ప్రస్తుత డి.జె.ఎ.ఎస్.గిల్ స్థానంలో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ చీఫ్‌గా ఉన్న విక్రమ్ శ్రీవాత్సవ నియమితులయ్యారు. ఐటీబీపీ చీఫ్‌గా జాతీయ విపత్తు సహాయదళం (ఎన్‌డిఆర్ఎఫ్) డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఆర్.ఎల్.భాటియా నియమితులయ్యారు.

2 2010 కల్పనాచావ్లా ఎక్సలెన్సీ అవార్డులకు ప్రముఖ నటి జోహ్రాసెగల్, మాజీ ఐపీఎస్ అధికారిణి కిరణ్‌బేడీలు ఎంపికయ్యారు.

**ఫిబ్రవరి 1**

2 రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల రెండు రోజుల సదస్సు న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సదస్సులో వాతావరణ మార్పులు, భద్రతతో సహాపలు అంశాల్లో ప్రపంచ ధోరణులపై చర్చిస్తారు.

2 పోస్టాఫీస్‌లో రైల్వే రిజర్వేషన్ సౌకర్యం కల్పించే "ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్"ను కేంద్ర సమాచార, ఐటీ సహాయ మంత్రి గురుకామత్ దాన్ మహారాష్ట్రలోని గిర్‌గామ్ తపాలా కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దేశ వ్యాప్తంగా 5వేల పీఆర్ఎస్‌లు ప్రారంభించనున్నామని చెప్పారు.

2 క్రమశిక్షణా చర్యలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సైనికదళ కార్యదర్శి లెఫ్టినెంట్ జనరల్ అవాదేశ్ ప్రకాశ్ స్థానంలో సీనియర్ పదాతిదళ అధికారి లెఫ్టినెంట్ జనరల్ జీఎం నాయర్ బాధ్యతలు స్వీకరించారు.

SREE MEDIA & COMMUNICATIONS

2 ఢిల్లీ పబ్లిక్ లైబ్రరీ 60వ వార్షికోత్సవం సందర్భంగా దేశంలోనే తొలిసారిగా ఢిల్లీలో న్యూసియం పేరుతో మ్యూజియం ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ బన్వరీలాల్ ప్రకటించారు. 1952–2009 మధ్య వార్తాపత్రికల్లో ప్రచురించిన అరుదైన అంశాలను ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తారు.

2 ముంబయి అంతర్జాతీయ చలనచిత్రోత్సవాన్ని ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 9 వరకు నిర్వహిస్తున్నట్లు సంచాలకుడు కుల్‌దీప్ సిన్హా ప్రకటించారు. శాంతారాం జీవిత సాఫల్య పురస్కారం లఘుచిత్రాల నిర్మాత ఎం.వి.కృష్ణమూర్తికి లభించింది. ఈ ఉత్సవాల్లో ఆయన నిర్మించిన ఇండియన్ ఇం ప్రింట్స్, ఇండియా 5555 అనే చిత్రాలను ప్రదర్శిస్తారు.

2 ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అనిల్ రమేష్ దవే ముంబయికు బదిలీ అయ్యారు.

2 భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా మహారాష్ట్రకు చెందిన రాజీవ్ సతవ్ నియమితులయ్యారు.

2 అసోసియేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సినీ రంగంలో ఉత్తమ ప్రదర్శనకుగానూ బాలీవుడ్ నటి కత్రీనా కైఫ్‌కు పురస్కారం అందించింది.

2 గుజరాత్ ప్రభుత్వ దూతగా ప్రముఖ నటుడు అమితాబచ్చన్ నియమితులయ్యారు. పర్యాటకం తదితర రంగాల్లో డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి ప్రభుత్వానికి సహకరిస్తానని ఆయన ప్రకటించారు.

2 బిఎమ్ బిర్లా సైన్స్ సెంటర్ జీవిత సాఫల్య పురస్కారం 2003 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత ఆంథోనీ జేమ్స్ లెగ్గెట్‌కు ప్రధానం చేశారు.

**ఫిబ్రవరి 4**

2 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐటీ, బి పిఓ ఎగుమతులు 50 బిలియన్ డాలర్లకు చేరి గత ఏడాదితో పోలిస్తే 5% పెరుగుదలను నమోదుచేసినట్లు నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ కంపెనీస్ (నాస్కమ్) ప్రకటించింది.

2 జనవరి 23తో ముగిసిన వారానికి ఆహార ద్రవ్యోల్బణం 17.56% నమోదైంది.

2 న్యూఢిల్లీలో జరిగిన ఢిల్లీ అభివృద్ధి కొనసాగింపు సదస్సులో గ్రీస్, నార్వే, స్లోవేనియన్, కిరిబతి, గ్రీకు దేశాల ప్రధానమంత్రులు హాజరయ్యారు. మెక్సికోలో జరిగే ఐక్యరాజ్యసమితి పర్యావరణ సదస్సులో హరిత వాయువుల తగ్గింపుపై న్యాయబద్ధమైన ఒప్పందానికి ప్రపంచదేశాలు అంగీకరించాలని గ్రీస్ ప్రధానమంత్రి జార్జ్ పోపండ్రే ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఫిబ్రవరి 5**

2 రైల్వే స్టేషన్లు ఉన్నచోట ప్రజల ఆరోగ్య సంరక్షణకై ఆసుపత్రులు నిర్మించాలని రైల్వే, ఆరోగ్య శాఖలు నిర్ణయించాయి. ఈ మేరకు రైల్వేమంత్రి మమతబెనర్జీ, ఆరోగ్య మంత్రి గులాం నబీ ఆజాద్‌ల సమక్షంలో ఆశాఖల కార్యదర్శులు ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు.

2 బీటీ వంకాయను నిషేధించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నమోదైంది.

**ఫిబ్రవరి 6**

2 భారత 18వ అణు విద్యుత్ కేంద్రమైన రాజస్థాన్ అణువిద్యుత్ కేంద్రం (ఆర్‌ఏపిఎస్) తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిందని భారత అణువిద్యుత్ సంస్థ ప్రకటించింది.

2 హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగిన దిలీప్ ట్రోఫి క్రికెట్ మ్యాచ్‌లో సౌత్‌జోన్‌పై 536 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి వెస్ట్‌జోన్ 16వ సారి ట్రోఫీను కైవసం చేసుకోవడమే కాకుండా ప్రపంచంలోనే అత్యధిక పరుగుల లక్ష్యాన్ని సాధించిన రికార్డును నమోదు చేసింది.

2 అమెరికా ఆర్ట్స్ అండ్ హ్యూమనిటీస్ కమిటీలకు ఎంపిక చేసిన ఆరుగురు సభ్యుల కమిటీలో ప్రవాస భారతీయురాలు పులిట్జర్ బహుమతీ గ్రహీత ఝుంపా లాహిరికి స్థానం దక్కింది. చెక్ క్లోజ్, ఫ్రెడ్ గోల్డ్‌రింగ్,షీలా జాన్సన్, పమేలా జాయ్ మన్, కెన్ సాల్మన్‌లు ఇతర సభ్యులు.

**ఫిబ్రవరి 9**

2 బిటి వంకాయ సాగుపై నిరసనలు వ్యక్తమవటంతో మనుషులకు బిటి వంకాయ వల్ల ఎలాంటి హానిలేదని రుజువయ్యేంత వరకు దాని సాగుకు భారతదేశంలో అనుమతించమని కేంద్రప్రభుత్వం ప్రకటించింది.

**ఫిబ్రవరి 10**

2 తొలి ప్రణాళికా సంఘంలో సభ్యునిగా ఉన్న ప్రముఖ ఆర్థికవేత్త కె.ఎన్.రాజ్ మృతి చెందారు. ఆయన ఢిల్లీ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగాధ్యక్షునిగా, వైస్‌ఛాన్సలర్‌గా పనిచేశారు.

2 జాతీయ దర్యాప్తు సంస్థ డైరెక్టర్ జనరల్‌గా ప్రస్తుతం సీబీఐ ప్రత్యేక డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఐపీఎస్ అదికారి శరత్ చంద్ర సిన్హా నియమితులయ్యారు.

**ఫిబ్రవరి 11**

2 భారత అణుశక్తి సంఘం ఛైర్మన్ శ్రీకుమార్ బెనర్జీ, బ్రిటన్ హై కమిషనర్ రిచర్డ్ స్టాగ్‌లు ప్రతిష్టాత్మక అణు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారాబ్రిటన్ కంపెనీలు భారత్‌కు అణు సంబంధ పరికరాలను అంజేస్తుంది.

2 వెనిజులాలోని చమురు ముడిక్షేత్రాన్ని అభివృద్ధి పరిచే 19 బిలియన్ల ప్రాజెక్టులో 40% వాటాను ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, స్పెయిన్‌కు చెందిన రెస్పోల్ వైపిఎఫ్ ఎస్‌ఏ, మలేషియాకు చెందిన పెట్రోలియం నేషనల్ బీడీహెచ్‌లు ఈ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి.

**ఫిబ్రవరి 12**

2 న్యూఢిల్లీ జరిగిన 3వ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ మైనింగ్ టూ స్టీల్ మేకింగ్ సదస్సులో ఐసీసీ పిఎస్‌యు ఎక్సలెన్స్ అవార్డును సెయిల్ ఛైర్మన్ ఎస్.కె.రూంగ్టాకు ప్రధానం చేశారు.

2 ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు నివారించేందుకు నియమించన శ్రీకృష్ణ కమిషన్ విధివిధానాలను హోంశాఖ నిర్ణయించింది. 2010 డిసెంబర్ 31 నాటికి కమీషన్ రిపోర్ట్‌ను సమర్పిస్తుంది.

**ఫిబ్రవరి 13**

2 బిజినెస్ ఇండియా మ్యాగజైన్ ప్రతిసంవత్సరం ప్రధానం చేసే బిజినెస్ మాన్ ఆఫ్ ద ఇయర్ 2009 అవార్డును విదేశీ వ్యవహారాల సహాయమంత్రి శశి థరూర్ హెచ్‌డీఎఫ్‌సీ ఎండి ఆదిత్యపురికి అందజేశారు.

SREE MEDIA & COMMUNICATIONS

**ఫిబ్రవరి 14**

2 దేశంలో తొలి విద్యుదీకరణ జిల్లాగా కేరళలోని పాలక్కడ్ జిల్లా ఎంపికైనట్లు విద్యుత్ శాఖామంత్రి ఎ.కె.బాలన్ తెలిపారు.

2 అవంత మాస్టర్స్ గోల్ఫ్ టైటిల్‌ను ఆస్ట్రేలియాకు చెందిన ఆండ్రూ డాట్ గెల్చుకున్నాడు.

**ఫిబ్రవరి 15**

2 ఇంగ్లండ్‌తో జరిగే 5 వన్డేల సీరిస్‌కు ఇండియా మహిళా క్రికెట్ జట్టుకు ఝులన్ గోస్వామి కెప్టెన్‌గా నియమితులయ్యారు.

2 టాటా గ్రూప్ సీఈవోగా కార్ల్ పీటర్ ఫాస్టర్ నియమితులయ్యారు.

2 ఇండియా-అమెరికా వైమానిక దళ కార్యనిర్వాహక దళ కార్యనిర్వాహక వర్గ సారధ్య సంఘ 15వ సమావేశం సదరన్ ఎయిర్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్ తిరువనంతపురంలో ప్రారంభమైంది. 13 వైమానికదళ జనరల్ హెర్బర్ట్ జె.కార్లైల్ నేతృత్వంలోని 13 మంది అమెరికా వైమానిక దళ బృందం, ఎయిర్ స్టాఫ్ వైస్‌చీఫ్ ఏయిర్ మార్షల్ పి.కె. బార్బొరా నేతృత్వంలోని 16 మంది భారతీయ వైమానిక దళ బృందం ఈసదస్సులో రక్షణ సంబంధ సహకారం, విధానాల గురించి చర్చిస్తారు.

**ఫిబ్రవరి 16**

2 2009 యువ పారిశ్రామిక వేత్త అవార్డును మహీంద్ర గ్రూప్ వైస్‌ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్ జి.మహేంద్ర, భారత ఆర్థిక రంగానికి నిరుపమాన సేవలందించిన ఎన్.వాఘుల్‌కు జీవిత సాఫల్య పురస్కారం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ ఓ.పి.భట్‌కు మేనేజర్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డు, ఏ-2 జెడ్ మెయింటెనెన్స్ అండ్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రవేటు లిమిటెడ్ చైర్మన్ అమిత్ మిట్టల్ స్టార్ట్ ఆఫ్ ఎంటర్ ప్రిన్యూర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు గెల్చుకున్నారు. బిజినెస్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ఎస్‌కెఎస్ మైక్రోఫైనాన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఛైర్మన్ విక్రమ్ ఆకుల, హెల్త్‌కేర్ అండ్ లైఫ్ సైన్సెస్ విభాగంలో జైడస్ క్యాడిలా హెల్త్ కేర్ లిమిటెడ్ చైర్మన్ అండ్ ఎమ్‌డి.ఆర్.పాటిల్‌లు అవార్డులను అందుకున్నారు.

**ఫిబ్రవరి 19**

2 కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాల మురళీకృష్ణ, నటుడు అమితాబ్ బచ్చన్, ఇస్రో ఛైర్మన్ కె.రాధాక్రిష్ణన్, విదేశాంగ సహాయ మంత్రి శశిథరూర్‌లకు రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ పజ్‌హసి రాజా చారిటబుల్ ట్రస్ట్-2009 అవార్డులను బహుకరించారు.

2 వన్డే ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా సచిన్, టెస్ట్ ప్లేయర్‌గా వీరేంద్ర సెహ్వాగ్, ట్వంటీ ప్లేయర్‌గా వెస్టిండీస్ కెప్టెన్ క్రిస్‌గేల్, ఉత్తమ టెస్ట్ బౌలర్‌గా జెరోమ్ టేలర్, వన్డేబౌలర్‌గా షాహిద్ అఫ్రిది, ట్వంటీ ట్వంటీ బౌలర్‌గా ఉమర్‌గుల్‌లు క్రిక్ ఇన్ఫో అవార్డులను అందుకున్నారు.

2 కామన్‌వెల్త్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు న్యూఢిల్లీలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు భారత షూటర్లు రెండు స్వర్ణ, ఒక్కొక్క రజత, కాంస్య పతకాలను గెల్చుకున్నారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్లో ప్రముఖ అగ్రశ్రేణి షూటర్ గగన్ నారంగ్, రఘునాథ్‌తో కలిసి తొలి స్వర్ణాన్ని సాధించి 2005లో గగన్, మనోజ్‌తో కలిసి నెలకొల్పిన మీట్ రికార్డును తిరగరాశరు. ఇదే విభాగంలో ఇంగ్లండ్‌కు చెందిన జేమ్స్ హుకెల్, కెన్‌పార్ జూనియర్‌లు రజత పతకాన్ని, బంగ్లాదేశ్‌కు చెందిన ఆసిఫ్ హుస్సేన్ ఖాన్, షోవోన్ చౌదరిలు కాంస్యపతకాన్ని సాధించారు.

**ఫిబ్రవరి 20**

2 ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని ప్రధమస్థానంలో నిలవగా, సచిన్, సెహ్వాగ్‌లకు 6వ 9వ ర్యాంకులు లభించాయి. బౌలర్ల జాబితాలో హర్భజన్‌సింగ్‌కు 6వర్యాంకు లభించింది. మహిళల బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ మిథాలీరాజ్ అగ్రస్థానాన నిలిచారు.

2 కామన్‌వెల్త్ షూటింగ్ చాంపియన్‌షిప్ రెండో రోజుకు మొత్తం 6 స్వర్ణాలు, 3 రజతాలు, 2 కాంస్యాలతో పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానాన నిలిచింది.

2 నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, శాస్త్ర, సాంకేతిక, వైద్య సమాచార పరిశోధనా ముద్రణ సంస్థ ఎల్స్‌వియర్ సంయుక్తంగా ప్రధానం చేసే నాసి స్కోపస్ అవార్డులకు 10 మంది యువ శాస్త్రవేత్తలు ఎన్నికయ్యారు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి పృధ్వీరాజ్ చవాన్ విజేతలైన ఆర్.ప్రసాద్, సిద్దార్థ గాడ్గిల్, విజయ్ బి. షెనాయ్ (ఐఐఎస్, బెంగుళూరు), తన్మయ్ బసక్ (ఐఐటీ మద్రాస్) సరేష్‌బాబు (విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్), వినయ్ నడికూరి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ), ఎల్లోరాసేన్ (నేషనల్ బ్రెయిన్ రీసెర్చి సెంటర్), సిద్దార్ధ్ పాండే (ఐఐటీ ఢిల్లీ0, ఎస్.ఎన్.త్రిపాఠి (ఐఐటీ, కాన్పూర్), ప్రతాప్ రే చౌదరి (టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి) లకు అవార్డులను బహుకరించారు.

**ఫిబ్రవరి 21**

2 డిఆర్‌డివో లైఫ్ సైన్సెస్, హ్యూమన్ రిసోర్స్ ముఖ్య నియంత్రాణాధికారి డబ్ల్యు సెల్వమూర్తి 2008 డి ఆర్ డివో టెక్నాలజీ లీడర్‌షిప్ అవార్డుకు ఎంపికయ్యారు. బయోమెడికల్ సైన్సెస్‌లో ఆయన కృషికిగానూ ఈ అవార్డు దక్కింది. బయోమెడికల్ సైన్సెస్‌కు ఆయన సేవలు తద్వారా సియాచిన్ లాంటి ఎత్తైన ప్రదేశాల్లో సైనికుల యుద్ధ సామర్థ్యం పెంచేందుకు చేసిన కృషి ఫలితంగా రక్షణ శాఖామంత్రి ఎ.కె.ఆంటోనీ ఫిబ్రవరి 23న ఈ అవార్డు ప్రధానం చేస్తారు.

2 నేషనల్ డెమోక్రటిక్ ఆలయెన్స్ (ఎన్‌డిఏ) వర్కింగ్ ఛైర్మన్‌గా మాజీ బిజేపీ జాతీయ అధ్యక్షుడు ఎల్.కె.అధ్వానీ, కన్వీనర్‌గా జనతా దళ్(యు) అధ్యక్షుడు శరద్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

2 జైపూర్‌లో జరిగిన తొలివన్డేలో దక్షిణాఫ్రికాపై ఇండియా విజయం సాధించింది.

**ఫిబ్రవరి 22**

2 రాజస్థాన్ ప్రతిపక్ష నేత వసుంధర రాజె(బిజేపీ) తన రాజీనామాను స్పీకరు దీపేంద్రసింగ్ షెకావత్‌కు సమర్పించారు.

2 ఫోరెక్స్ సర్వీసుల సంస్థ వాల్‌స్ట్రీట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా రాజీవ్ మహేశ్వరి నియమితులయ్యారు.

2 అగ్ని క్షిపణిని వరుసగా మూడు సార్లు విజయవంతంగా ప్రయోగించిన ప్రముఖ శాస్త్రవేత్త వి.కె.సారస్వత్‌కు 2009 నాయుడమ్మ స్మారక అవార్డు లభించింది. ఆయన ప్రస్తుతం డిఆర్‌డిఓ డైరెక్టర్ జనరల్‌గా, రక్షణ మంత్రి శాస్త్రీయ

SREE MEDIA & COMMUNICATIONS

సలహాదారుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1986 నుండి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశిష్ట సేవ చేసిన వారికి ప్రతియేటా ఈ అవార్డును ప్రధానం చేస్తున్నారు.

2 ఏఐఎమ్ఏ–జెఆర్‌డి టాటా కార్పొరేట్ లీడర్‌షిప్ అవార్డును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ ఓ.పి.భట్‌కు ఆర్థికశాఖా మంత్రి చిదంబరం ప్రధానం చేశారు.

2 1045.61 కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డ్ ఆమోదించింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మాక్స్ ఇండియా అత్యధికంగా రూ.529 కోట్ల పెట్టుబడులు, హైదరాబాద్‌కు చెందిన సోమా హైవేస్ (టోల్) ప్రాజెక్ట్ నుండి రూ.360 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.

**ఫిబ్రవరి 23**

2 యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ఐదు సూక్ష్మ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌లను కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్‌లుగా నిర్మిస్తున్నట్లు కేరళ ప్రభుత్వం తెలిపింది.

**ఫిబ్రవరి 24**

2 గ్వాలియర్‌లో దక్షిణాఫ్రికా, భారత్ మధ్య జరిగిన రెండవ వన్డేను భారత్ 153 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ బ్యాట్స్‌మన్ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 200 పురుగులు చేసిన తొలి బ్యాట్సుమెన్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డుతో అన్వర్, కోవెంట్రీల పేరున 194 పురుగుల రికార్డును ఆయన అధిగమించారు.

2 3జి స్పెక్ట్రమ్ వేలాన్ని ఏప్రిల్ 9 నుండి ప్రారంభించనున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ వేలం ద్వారా ప్రభుత్వం 35,000 కోట్ల రూపాయలు సమీకరించాలని నిర్ణయించింది.

2 సిఐఐ, యుకె ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ చెన్నైలో నిర్వహించిన సదస్సులో బ్రిటిష్ హై కమిషనర్ సర్ రిచర్డ్స్ ప్రసంగించారు. తమ దేశంలో పెట్టుబడులు పెట్టవలసిందిగా భారతీయ వ్యాపార వేత్తలకు విజ్ఞప్తిచేశారు. 2012లో ఒలింపిక్ క్రీడల్లో భారతీయ వ్యాపారులకు కాంట్రాక్టులు కేటాయిస్తామని తెలిపారు.

**ఫిబ్రవరి 25**

2 నిరుపేద మహిళల పురోభివృద్ధికై కృషి చేసిన ప్రముఖ సంఘసేవ కురాలు ఈలాభట్‌కు నిర్వానో శాంతి పురస్కారం–2009 లభించింది. ఆమెకు మే 13వ పురస్కారం అందజేస్తారు. మతాంతర అవగాహన, సహకారం ప్రపంచ శాంతికి కృషికి ఆమెకు ఈ గౌరవం దక్కింది. బహుమతి కింద ఆమెకు 20 మిలియన్ యెన్‌లు, సర్టిఫికెట్, పతకం అందజేస్తారు. గాంధీ బోధనలు అనుసరించిన ఆమె 1972లో స్వయం ఉపాధి మహిళా సంఘం(సేవ) అనే ట్రేడ్ యూనియన్‌ను స్థాపించారు. 1974లో సేవా–కోఆపరేటివ్ బ్యాంక్, మహిళా ప్రపంచ బ్యాంక్‌లను స్థాపించారు. ఆమె గతంలో ప్రతిష్టాత్మక రామన్ మెగసెస్, ఫ్రెంచ్ దేశ లీజియన్ డి ఆనర్ పురస్కారాలను అందుకున్నారు. దశాబ్దంపాటు రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ ట్రస్టీగా వ్యవహరించారు.

2 వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన సచిన్ టెండూల్కర్ స్మారకంగా గ్వాలియర్‌లోని ఒక పెవిలియన్‌కు, ఒక రహదారికి మాస్టర్ బ్లాస్టర్ పేరు పెట్టాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

**ఫిబ్రవరి 27**

2 ఫిబ్రవరి 28–మార్చి 31 మధ్య ఢిల్లీలో జరిగే ప్రపంచ హాకీ కప్ పోటీలకు 12 జట్లు పాల్గొంటున్నాయి.

2 ఫిక్కీ నూతన అధ్యక్షునిగా హర్షపతి సింఘానియా స్థానంలో భారతీ ఎంటర్‌ప్రైజెస్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) రాజన్ భారతీ మిట్టల్ ఎంపికయ్యారు.

2 కామన్ వెల్త్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఢిల్లీలో ముగిశాయి. 23 స్వర్ణాలు, 17 రజతాలు, 9కాంస్యాలతో భారత్ జాబితాలో అగ్రస్థానాన నిలవగా, 31 పతకాలతో ఇంగ్లాండ్, 13 పతకాలతో వేల్స్ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కర్ణిసింగ్ రేంజ్‌లో ఆంధ్రషూటర్ గగన్ నారంగ్ రజతం సాధించారు.

**ఫిబ్రవరి 28**

2 55వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రధానోత్సవం ముంబయిలో ఘనంగా జరిగింది. పా సినిమాలో ప్రొజేరియా వ్యాధిగ్రస్తుడిగా అద్భుత నటన కనబర్చిన బిగ్‌బి అమితాబచ్చన్‌కు ఉత్తమ నటుడు, ఇదే సినిమాలో ఆయనకు తల్లిగా నటించిన విద్యాబాలన్‌కు ఉత్తమ నటి అవార్డు, త్రీ ఇడియట్స్ దర్శకుడు రాజ్‌కుమార్ హిర్వానీకు ఉత్తమ దర్శకుడు, ఢిల్లీ 6 చిత్రానికి సంగీత దర్శకత్వం వహించిన ఏ.ఆర్.రెహ్మాన్‌కు ఉత్తమ సంగీత దర్శకుని అవార్డులు లభించాయి. అలనాటి నటుడు శశికపూర్, సంగీత దర్శకుడు ఖయ్యాంలు జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. అమీర్‌ఖాన్ నటించిన "త్రీ ఇడియట్స్" సినిమాకు అత్యధికంగా 6 అవార్డులు లభించాయి.

2 కన్నడ హాస్యనటుడు బి.కె.శంకర్ మరణించారు. ఆయన దాదాపు రెండువందల చిత్రాల్లో నటించి హాస్యాన్ని పండించారు.

**మార్చి 1**

2 బాలీవుడ్ పరిశ్రమకు విశిష్ట సేవలందినందుకుగాను ప్రముఖ నటుడు అమితాబచ్చన్‌కు తాజ్ ఎన్‌లైటెన్ తారిఫ్ అవార్డుకు ఎంపిక చేసినట్లు హిందుస్థాన్ యూనీ లీవర్ ప్రతినిధి షరజీత్ మిత్రా తెలిపారు.

**మార్చి 2**

2 రీడర్స్ డైజెస్ట్ మ్యాగజైన్ ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా దేశ వ్యాప్తంగా వివిధ రంగాల్లో అత్యంత నమ్మకస్థులైన 100 మంది ప్రముఖుల జాబితాను రూపొందించింది. అత్యంత నమ్మకమైన వ్యక్తుల జాబితాలో అబ్దుల్ కలామ్, ప్రథమస్థానంలో, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా రెండోస్థానంలో నిలిచారు. అత్యంత ఉత్కృత రాజకీయ నాయకుల జాబితాలో ప్రధాని మన్మోహన్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి 100వ స్థానాన్ని దక్కించుకున్నారు. కిరణ్‌బేడి, ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి, స్వర్ణ మాంత్రికుడు ఏ.ఆర్.రెహ్మాన్, చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌లు వరుసగా 3,4,5,6 స్థానాల్లో నిలిచారు. ప్రధాని మన్మోహన్ సింగ్ ఏడవ స్థానంలో నిలిచారు.

2 జాతీయ స్థాయిలో ఉత్తమ దేశీయ టూర్ ఆపరేటర్ పురస్కారం న్యూఢిల్లీ కేంద్రంగా ఎన్నో ఏళ్ళుగా పర్యాటక రంగంలో సేవలందిస్తున్న సదరన్ ట్రావెల్స్ మూడవసారి లభించింది.

2 2012 నుండి రెండేళ్ళపాటు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షునిగా ఆస్ట్రేలియా మాజీ ప్రధాని జాన్ హోవార్డ్ ఎన్నికయ్యారు. ఆయన 1996 నుండి 2007 వరకు ఆస్ట్రేలియా ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు.

2 ఇంధన నిర్వహణ, పరిశోధన సంస్థ (ఐఈఎంఆర్)ను కేంద్ర మంత్రి పురంధరేశ్వరి ప్రారంభించారు.

SREE MEDIA & COMMUNICATIONS

2 మహారాష్ట్రలోని సహ్యాద్రి, ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్, మధ్యప్రదేశ్‌లోని రతపాని, ఒడిషాలోని సునబెడల్లో అంతరించిపోతున్న పులుల సంరక్షణకు 4 నూతన అభయారణ్యాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2008 నివేదిక ప్రకారం సుమారు 1140 పులులు జీవించియుండగా వానిలో 66 మరణించాయని ఎన్‌టీసిఏ తెలిపింది.

**మార్చి 3**

2 2008–09 జాతీయ పర్యాటక అవార్డుల ప్రధానోత్సవం న్యూఢిల్లీలో జరిగింది. ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ చేతుల మీదుగా రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి ఆంధ్రప్రదేశ్ తరపున ఆరు అవార్డులను అందుకున్నారు. ఉత్తమ పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధి, ఉత్తమ సివిక్ మేనేజ్‌మెంట్, ఉత్తమ సృజనాత్మక సాహస క్రీడల నిర్వహణ, ఉత్తమపర్యాటక గోల్ఫ్ కోర్సు, ఉత్తమ పర్యాటక ఫిల్మ్ అవార్డు, ఉత్తమ కన్వెన్షన్ సెంటర్ విభాగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అవార్డులు లభించాయి. ఉత్తమ సివిక్ మేనేజ్‌మెంట్ అవార్డు పొందిన వుడాతరపున వైస్ ఛైర్మన్ శ్రీధర్ ఈ అవార్డును అందుకున్నారు. విశాఖలోని కైలాసగిరి పర్యావరణ పార్కు, జలాంతర్గామి మ్యూజియం, బౌద్ధ పురావస్తు భవనం మొదలైన అభివృద్ధి పనులకు గానూ ఈ అవార్డు లభించింది.

2 2010 డా॥ ఎల్లాప్రగడ అవార్డు ప్రముఖవ్యాపారవేత్త బయోకాన్ సీఎండీ డా.కిరణ్ మజుందర్‌షాకు లభించింది. బహుమతి కింద రూ.50,000/–ల నగదు, ప్రశంసా పత్రం అందజేస్తారు. ఈ అవార్డును నెల్లూరుకు చెందిన ఐశ్వర్య ఎడ్యుకేషనల్ సొసైటీ, గూడురు ఆదిశంకర్ ఇంజనీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

**మార్చి 4**

2 16 ఏళ్ళ జాహిత్ ఫరూక్ హత్యలో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో సరిహద్దు భద్రతా దళం, 68 బెటాలియన్ కమాండంట్ ఆర్.కె.బర్దిను జమ్మూ–కాశ్మీర్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అరెస్టు చేసింది.

2 ఫిబ్రవరి 20తో ముగిసిన వారానికి ఆహార ద్రవ్యోల్బణం 17.87గా నమోదైంది.

**మార్చి 5**

2 స్థానిక సంస్థల్లోని ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తెలిపారు.

**మార్చి 6**

2 సంఘటిత అభివృద్ధి, గ్రామీణ మహిళా సాధికారతపై ప్రధాని మన్మోహన్‌సింగ్ మహిళా నాయకత్వ సదస్సును న్యూఢిల్లీలో ప్రారంభించారు.

**మార్చి 8**

2 ఆసియా రూపురేఖలను మార్చేస్తున్న ఆసియాలోని అత్యంత శక్తివంతమైన 8 మార్చి మహిళల్లో ముగ్గురు భారతీయులకు చోటు దక్కింది. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పెప్సీకో ఛైర్మన్ ఇంద్రనూయి, ఐసీఐసీఐ బ్యాంక్ అధినేత్రి చందా కొచ్చర్‌లకు ఈ జాబితాలో స్థానం దక్కింది. చైనా పేపర్ మహారాణి ఝూంగ్‌యిన్ జాబితాలో అగ్రస్థానాన నిలిచారు.

2 వడోదరలో జరిగిన ఫైనల్లో వెస్ట్‌జోన్‌పై 49 పరుగుల తేడాతో నెగ్గి దేవధర్ ట్రోఫీను నార్త్‌జోన్ కైవసం చేసుకుంది.

2 ప్రముఖ క్రీడారంగ మ్యాగజిన్ స్పోర్ట్స్ ఎనలిస్ట్ 50 మంది అత్యంత ప్రభావ శీలుర జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో నిలవగా, ఐపీఎల్ ఛైర్మన్ లలిత్‌మోడీ, కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేత విజయ్‌మాల్యా రెండవ, మూడవ స్థానాల్లో నిలిచారు.

**మార్చి 9**

2 రాజ్యసభలో చారిత్రాత్మక మహిళా బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లును రాజ్యసభ 186–1 ఓట్ల తేడాతో ఆమోదించింది. లోక్‌సభ కూడా ఈ బిల్లు ఆమోదించిన తర్వాత చట్టంగా రూపొందుతుంది.

**మార్చి 10**

2 సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు మొహిసిని కిద్వాయ్‌ను హజ్ కమిటీ చైరపర్సన్‌గా నియమించినట్లు విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. వైస్ చైర్‌పర్సన్‌గా హసన్ అహ్మద్, అబుబకర్‌లు నియమితులయ్యారు.

**మార్చి 11**

2 భాష, సంస్కృతుల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ సినీ జర్నలిస్ట్ సదాశివ షెనోయ్ నిర్మిస్తున్న కన్నడ చిత్రం ప్రార్థనలో ఇన్ఫోసిస్ ఛైర్మన్ ఎన్.నారాయణ మూర్తి భార్య సుధా మూర్తి నటిస్తున్నారు.

2 చైనా కరెన్సీ యువాన్‌లో ఋణాలిచ్చేందుకు ఆదేశంలోని భారతీయ బ్యాంక్ ఎస్‌బిఐకు చైనా ప్రభుత్వం అనుమతినిచ్చింది.

2 చెన్నై ఓపెన్ స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌ను భారత్‌కు చెందిన సౌరవ్ ఘోషల్, దీపిక పల్లికల్‌లు సాధించారు. ఇంగ్లండ్‌కు చెందిన జోనాథన్ కెంప్, దక్షిణాఫ్రికాకు చెందిన స్టీఫెన్ కోపింగర్‌లు పురుషుల డబుల్స్ టైటిల్‌ను, జెన్నీ డన్‌కాఫ్, రేచల్ గ్రిన్ హామ్‌లు మహిళా డబుల్స్‌ను గెలుపొందారు.

2 ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ బంగ్లాదేశ్‌లో ఇందిరాగాంధీ సాంస్కృతిక కేంద్రాన్ని ఐసీసీఆర్ అధ్యక్షుడు కరణ్‌సింగ్ ప్రారంభించారు. బంగ్లాదేశ్, భారత్‌లు ఉమ్మడి వారసత్వాన్ని కలిగి ఉన్నాయని కళలు, సంస్కృతి, సాహిత్యం, భాష మొదలైన రంగాల్లో ద్వైపాక్షిక బదలాయింపులకు ఈ కేంద్రం కృషి చేస్తుందని కరణ్‌సింగ్ తన ప్రసంగంలో తెలిపారు.

**మార్చి 12**

2 రష్యా ప్రధాని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మన్మోహన్ సింగ్, రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీలతో వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ పర్యటనలో భాగంగా ఇరుదేశాల మధ్య 19 వ్యూహాత్మక ఒప్పందాలు జరిగాయి. మూడు పౌర అణు ఒప్పందాలు, 29 మిగ్–29కె యుద్ధ విమానాల కొనుగోలు, విమాన వాహక నౌక అడ్మిరల్ గోర్షకోవ్‌కు సంబంధించి పునః ఒప్పందం మొదలైనవి ఉన్నాయి. అణు ఒప్పందం కింద రష్యా 12 అణు కర్మాగారాలను నిర్మిస్తోంది. ఈ మేరకు న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రష్యాకు చెందిన ఆటమ్ స్ట్రాయ్‌ల మధ్య ఒప్పందాలు కుదిరాయి.

2 వాషింగ్టన్ కేంద్రంగా 1969లో ఏర్పాటయిన ప్రపంచ వ్యాప్తంగా మత స్వాతంత్ర్యానికి, మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తోన్న 'ద ఆపిల్ ఆఫ్ కాన్‌సైన్స్' ప్రతియేటా ప్రధానం చేసే ప్రపంచ రాజనీతిజ్ఞుని పురస్కారం ఈ ఏడాదికిగానూ భారత ప్రధాని డా.మన్మోహన్‌సింగ్‌కు లభించింది.

SREE MEDIA & COMMUNICATIONS

2 ప్రముఖ భారతీయ ఆర్థికవేత్త రిజర్వ్ బ్యాంక్ మాజీ డిప్యూటీ గవర్నర్ రాకేష్ మోహన్ ప్రతిష్ఠాత్మక యేల్ విశ్వవిద్యాలయ ఆచార్యునిగా, యేల్ విశ్వవిద్యాలయ జాక్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ అఫైర్స్‌లో సీనియర్ పరిశోధకునిగా నియమితులయ్యారు.

2 ఐపీఎల్-3 పోటీలు ముంబయిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 8 జట్లు పాల్గొంటున్నాయి. డెక్కన్ ఛార్జర్స్, కోల్‌కత నైట్‌రైడర్స్ మధ్య జరిగిన ప్రారంభమ్యాచ్‌లో నైట్‌రైడర్స్ విజయం సాధించింది.

2 అర్జెంటైనాతో జరిగిన ఆఖరి వర్గీకరణ మ్యాచ్‌లో భారత్ 4-2 గోల్స్ తేడాతో పరాజయం పాలై 8వ స్థానంతో సరిపెట్టుకుంది.

2 త్రివిధ దళాల్లో మహిళలకు కూడా పురుషులతో సమానంగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ నియామకాలను, సర్వీసు నిబంధనలను వర్తింపజేయాలని ఢిల్లీ హైకోర్ట్ కేంద్రానికి సూచించింది. ఇప్పటివరకు మహిళలు 14 ఏళ్ళపాటు మాత్రమే విధుల్లో కొనసాగుతున్నారు.

2 ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమ సౌహార్ద్రరాయబారిగా ప్రపంచ క్రికెట్ దిగ్గజం మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నియమితులయ్యారు.

2 తమిళనాడు మౌంట్‌రోడ్‌లోని ఓమందూరు ప్రభుత్వ ఎస్టేటులో రూ.450 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన శాసనసభ భవనాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కరుణానిధి ప్రారంభించారు.

**మార్చి 15**

2 బ్యాంకింగ్ రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా దోహ గ్రూప్ సీఈవో ఆర్. సీతారమాన్‌కు ఇంటర్నేషనల్ ఇండియన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించింది. చెన్నైకు చెందిన చెఫ్ జాకబ్ సహాయ కుమారు అరుణీ నింతరాయంగా 24 గంటలపాటు 485 రకాల రుచికరమైన వంటలు చేసిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకున్నారు.

**మార్చి 16**

2 ప్రముఖ లెగ్‌స్పిన్నర్ అనిల్ కుంబ్లే రచించిన వైల్డ్ యాంగిల్ పుస్తకాన్ని ఆస్ట్రేలియా క్రీడాకారుడు ప్రపంచ మేటి స్పిన్నర్ షేన్‌వార్న్ ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి టెండూల్కర్ ముందుమాట రాశారు.

2 పురాతన పరిరక్షణ కట్టడాల బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. దీని ద్వారా పురాతన కట్టడాల, పురావస్తు ప్రాంతాలు, అవశేషాలు-1958 చట్టాన్ని సవరించడంతోపాటు చరిత్రక, పురావస్తు ప్రాంతాలను పరిరక్షించి రక్షణ కల్పించేందుకు జాతీయ పురాతన కట్టడాల పరిరక్షణ సంస్థను ఏర్పాటు చేస్తారు.

2 ప్రతిష్ఠాత్మక గొల్లపూడి శ్రీనివాసరావు జాతీయ అవార్డు-2009ను ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అమిత్‌రాయ్‌కు ప్రకటించారు. ఈయన దర్శకత్వం వహించిన 'రోడ్ టు సంగం' తొలి హిందీ చిత్ర దర్శకత్వంలో చూపిన ప్రతిభ ఆధారంగా రాయ్‌ను ఈ అవార్డు వరించింది.

**మార్చి 17**

2 కామన్‌వెల్త్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో అడుగు పెట్టిన ఆరుగురు భారతీయ క్రీడాకారులు స్వర్ణపతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఒలింపిక్ పతక విజేత విజేందర్‌సింగ్, ఆసియా ఛాంపియన్ సురన్ జయ్‌లతోపాటు అమన్‌దీప్‌సింగ్, దినేష్ కుమార్, పరమ్‌జీత్ సమోటా, జైభగవాన్‌లు స్వర్ణపతకాలు సాధించారు.

2 జీవీకే బయోసైన్సెస్ తొలి ఔషధ పరిశోధనా కేంద్రాన్ని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏర్పాటుచేసింది.

2 వరద బాధితుల సహాయార్థం రైలులో పాటలు పాడుతూ నిధులు సమకూరుస్తున్న కోల్‌కతా చిన్నారి సర్దానాకు రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ రూ.10,000/-ల నగదు బహుమతిని అందజేశారు.

2 ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా డా.పి.గోపాల కృష్ణమూర్తి నియమితులయ్యారు. గతంలో రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలు నిర్వహించిన ఆయన వెస్ట్‌బ్రూక్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేటును అందుకున్నారు.

**మార్చి 18**

2 ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కేంద్ర న్యాయశాఖామంత్రి వీరప్ప మొయిలీకు భారతీయ జ్ఞానపీఠ్ సంస్థ ప్రతిష్ఠాత్మక మూర్తిదేవీ సాహితి పురస్కారాన్ని ప్రకటించింది. ఆయన రాసిన కావ్యేతిహాసం "శ్రీరామాయణ్ మహాన్వేషణం"కు ఈ అవార్డు లభించింది.

**మార్చి 19**

2 ఉపాధ్యాయుల నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు ఉద్దేశించిన జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి రూపొందించిన జాతీయ ఉపాధ్యాయ విద్య పాఠ్య ప్రణాళిక పత్రం(ఎన్‌సిఎఫ్)-2005ను కేంద్ర మానవ వనరుల శాఖామంత్రి కపిల్ సిబాల్ న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. నవీన ఉపాధ్యాయ విద్యతోపాటు పాఠశాల విద్యాప్రమాణాలు మెరుగుపరచేందుకు ఎన్‌సీఎఫ్ ఉపయోగపడుతుంది.

2 భారత వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి ఆనంద్ శర్మ మూడురోజుల అమెరికా పర్యటన ముగించారు. యూఎస్-ఇండియా వాణిజ్యమండలి సంయుక్త సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ భారత్‌ను వస్తూత్పత్తి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నూతన విదేశీ పెట్టుబడుల విధాన పత్రాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన తెలియజేశారు.

2 26 మెగావాట్ల గ్యాస్ ఆధారిత విద్యుత్ ప్లాంట్‌ను హర్యానాలోని బావల్ ఏర్పాటు చేయనున్నట్లు లార్డ్ స్వరాజ్‌పాల్‌కు చెందిన కపారో గ్రూప్, ఫిన్‌లాండ్‌కు చెందిన వర్ట్‌శిలా సంయుక్త వెంచర్ వెల్లడించింది. ఈ వెంచర్‌లో మారుతీ ఉద్యోగ్, మదర్సన్ సుమీ, అసాహీ ఇండియా, తాల్‌బ్రోస్, శాంకై ఇండియా, ఆసియన్ పెయింట్స్ సంస్థలు వాటాదారులుగా ఉన్నాయి.

2 ప్రముఖ గేయ రచయిత జావేద్ అక్తర్, మణిశంకర్ అయ్యర్, ప్రణాళిక సంఘ మాజీ సభ్యుడు బాల్ చంద్ర ముంగేకర్, విద్యావేత్త రాందయాల్ ముండా, రంగస్థల నటి బి.జయశ్రీలు రాజ్యసభకు నామినేట్ అయ్యారు.

**మార్చి 20**

2 అత్యంత విలాసవంతమైన రైలు మహారాజస్ ఎక్స్‌ప్రెస్‌ను భారత రైల్వే మంత్రిత్వశాఖామంత్రి మమతా బెనర్జి కోల్‌కతాలో ప్రారంభించారు. ఇది పవిత్ర స్థలాలు, నగరాలు, అరణ్యాలు, చారిత్రక ప్రదేశాలను కలుపుతూ ప్రయాణిస్తుంది. దీనిలో ప్రయాణించాలంటే ఒక్క రాత్రికి లక్ష రూపాయలు చెల్లించాలి. రైల్వే అనుబంధ సంస్థ ఐఆర్‌సీటీసీ, ప్రముఖ ట్రావెల్ సంస్థ కాక్స్ అండ్ కింగ్స్‌ల భాగస్వామ్యంలో దీన్ని నిర్వహిస్తారు.

SREE MEDIA & COMMUNICATIONS

23 కోచ్‌లు గల ఈ రైలులో 88 మంది ప్రయాణించవచ్చు.

2 ముస్లిం లా పర్సనల్ లా బోర్డు అధ్యక్షునిగా వరుసగా మూడవసారి రబే హస్నీ నద్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

2 19వ భారత లా కమిషన్ ఛైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పొనక వెంకటరామిరెడ్డి నియమితులయ్యారు. ఆయన మూడేళ్ళ నుండి న్యూఢిల్లీలో రూలింగ్ అథారిటీ (ఇన్‌కంటాక్స్ అండ్ కస్టమ్స్) ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

2 ఛండీగఢ్‌లో జరిగిన 13వ సీఐటీయు జాతీయ మహాసభల్లో నూతన అధ్యక్షుడిగా ఎ.కె.పద్మనాభన్, ప్రధాన కార్యదర్శిగా తపన్‌సేన్ ఎన్నికయ్యారు.

2 ఎన్‌టీఆర్ విజ్ఞాన ట్రస్ట్ ప్రతి ఏటా సాహిత్యంలో ప్రధానం చేసే ఎన్‌టీఆర్ జాతీయ పురస్కారం ప్రముఖ బెంగాలీ రచయిత మహాశ్వేతాదేవిని ఎంపిక చేశారు. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదు, బంగారు పతకం, మెమెంటో ప్రధానం చేస్తామని ట్రస్ట్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.లక్ష్మీపార్వతి తెలిపారు. 2006లో స్థాపించబడిన ఈ ట్రస్ట్ ఎస్.ఎల్. భైరవప్ప (కన్నడ)కు 2007లో, అవస్య శ్యామసుందరం (తెలుగు)కు 2008లో, సచ్చిదానందం (మలయాళం)కు 2009లో ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారాలను ప్రధానం చేసింది.

2 11-18 సంవత్సరాల మధ్య గల బాలికలకోసం కేంద్రప్రభుత్వం సబల పేరుతో పౌష్టికాహార పథకానికి రూపకల్పన చేసింది. దీనిని స్త్రీ శిశు సంక్షేమశాఖ అమలుచేస్తుంది.

**మార్చి 21**

2 క్షిపణి నియంత్రణ వ్యవస్థ బ్రహ్మోస్‌ను ఒరిస్సా తీరంలో విజయవంతంగా ప్రయోగించారు. ఐఎన్ఎస్ రణవీర నౌకకు అమర్చిన లాంచర్ ద్వారా ఈ ప్రయోగం నిర్వహించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ప్రయాణించే క్షిపణి నౌకగా బ్రహ్మోస్‌ను పేర్కొనవచ్చు. దీనిని నౌకలు సబ్‌మెరిన్‌లు, యుద్ధ విమానాల నుంచి కూడా ప్రయోగించవచ్చు. దాదాపు 10 కోట్ల రూపాయల విలువ చేసే ఈ క్షిపణి మనదేశంలోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మోస్క్వా నదుల పేర్లు కలిసి వచ్చేలా బ్రహ్మోస్‌గా నామకరణం చేశారు.

**మార్చి 22**

2 సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారికి కెకెబిర్లా ఫౌండేషన్ ప్రధానం చేసే 2009 సరస్వతి సమ్మాన్ అవార్డుకు ప్రముఖ పంజాబీ కవి సూర్జిత్ పతార్ ఎంపికయ్యారు. 1999-2008 మధ్య ప్రచురించిన 22 భాషల్లోని రచనలు పరిశీలించి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జి.బి. పట్నాయక్ నేతృత్వంలోని 13 మంది సభ్యుల కమిటీ ఈ ఎంపిక చేసింది. అవార్డు కింద 5 లక్షల నగదు, జ్ఞాపిక ప్రధానం చేస్తారు.

**మార్చి 23**

2 పశ్చిమబెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగురికి 25 కిలోమీటర్ల దూరంలోని హతిఘిసాలోని ప్రముఖ నక్సలైట్ నాయకుడు సిపిఐ (ఎంఎల్) వ్యవస్థాపకుల్లో ఒకరైన కానూసన్యాల్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్నారు. 1969 ఏప్రిల్ 22న చారుమజుందర్, జంగల్ సంతాల్‌లతో కలిసి సీపీఐఎంఎల్‌ను ఏర్పాటు చేశారు.

2 కోల్‌కత్తాలోని వాణిజ్య కేంద్రమైన పార్క్ స్ట్రీట్‌లో 150 ఏళ్ళ కాలం నాటి ఆరంతస్తుల స్టీఫెన్‌కోర్ట్ భవనం అగ్ని ప్రమాదానికి గురవడంతో 24 మంది మృతి చెందారు. ఇటీవలి కాలంలో జరిగిన అత్యంత ఘోరమైన అగ్ని ప్రమాదాలలో ఒకటిగా దీనిని పేర్కొన్నారు.

2 మదర్ థెరీసా జీవిత సాఫల్య పురస్కారానికి డేవిస్ కప్ మాజీ కెప్టెన్ జైదీప్ ముఖర్జియా ఎంపికయ్యారు.

2 స్త్రీ, పురుషుల మధ్య సహజీవనాన్ని, పెళ్లికి ముందు సెక్స్ తప్పు కాదని సినీనటి ఖుష్బు కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన అభిప్రాయం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

2 11వ పంచవర్ష ప్రణాళికలో జిడిపి వృద్ధి రేటు 8.1 శాతానికి పరిమితం కావచ్చని మధ్యకాలిక సమీక్ష తెలియజేసింది. గతంలో దీన్నే 9 శాతంగా అంచనా వేశారు.

**మార్చి 24**

2 ఈ ఏడాది స్కోచ్ ఛాలెంజర్ అవార్డును సెంట్రల్ బ్యాంక్ ఎండీ శ్రీధర్‌కు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ రంగరాజన్ న్యూఢిల్లీలో ప్రధానం చేశారు.

2 విశాఖపట్నం నుంచి ముంబై లోకమాన్య తిలక్ టెర్మినస్ వరకు ప్రవేశపెట్టిన నూతన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మానవవనరుల శాఖ సహాయ మంత్రి డి. పురంధరేశ్వరి విశాఖపట్నంలో ప్రారంభించారు.

**మార్చి 25**

2 జార్ఖండ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జ్ఞాన్ సుధామిశ్రా, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్.ఎన్. ఖరేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి లభించింది.

2 ఫిబ్రవరి 24న గ్వాలియర్‌లో జరిగిన వన్డే క్రికెట్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 200 పరుగులు సాధించిన సచిన్ టెండూల్కర్ ఫోటో విజ్డన్ క్రికెటర్ మ్యాగజిన్ కవర్‌పేజిలో ప్రచురించనున్నారు.

2 దేశవ్యాప్తంగా ఉన్న 1500 విద్యాసంస్థలను హైస్పీడ్ డేటా కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌తో అనుసంధానించే నేషనల్ నాలెడ్జ్ నెట్‌వర్క్‌ను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. దీనిద్వారా పరిశోధన, సమాచార మార్పిడి సులభమవుతుంది.

2 ఒరిస్సా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ వెంకటగౌడ గోపాల గౌడ ప్రమాణస్వీకారం చేశారు. ఒరిస్సా గవర్నర్ ఎం.సి. బండారి ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు.

2 తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం జాతీయ స్థాయిలో అత్యున్నత ప్రమాణాలు గల విద్యా సంస్థగా గుర్తింపు పొందింది. విద్యా, పరిశోధన మౌళిక సదుపాయాల కల్పనలో అత్యున్నత సంస్థలను గుర్తించేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ సైన్సెస్, బిట్స్ పిలానీలతోపాటుగా తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠాన్ని అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్న సంస్థగా గుర్తించారు.

**మార్చి 26**

2 వెస్టిండీస్‌లో నిర్వహించే టి-20 వరల్డ్ కప్-2010లో పాల్గొనే భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా మహేంద్రసింగ్ ధోనిని కె.శ్రీకాంత్ నాయకత్వంలోని సెలక్టర్లు ఎంపిక చేశారు.

2 కాన్ఫడరేషన్ ఆఫ్ ఏషియన్ అడ్వర్‌టైజింగ్ ఏజెన్సీ అసోసియేషన్స్ (సిఎఎఎ) చైర్మన్‌గా శ్రీనివాసన్ కె. స్వామి నియమితులయ్యారు.

SRE MEDIA & COMMUNICATIONS

**మార్చి 27**

2 పూరికి సమీపంలోని బంగాళాఖాతంలో గల ఐ.ఎన్.ఎస్ యుద్ధ నౌక సుభద్ర నుంచి ధనుష్‌ను, చాందీపూర్‌లోని ప్రయోగ కేంద్రం నుండి పృథ్వీ-2 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించారు. 6 టన్నుల బరువు గల ధనుష్ క్షిపణి 350 కి.మి.ల దూరంలో లక్ష్యాలను ఛేదిస్తుంది. పృథ్వీని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూపొందించారు. ఉపరితలం నుంచి ఉపరితలంపై ప్రయోగించే క్షిపణులలో అత్యంత ప్రభావశీలి అయిన పృథ్వి 295 కి.మీల పరిధిలోని లక్ష్యాలను ఛేదిస్తుంది. ఇది తనతోపాటు 500 కిలోల బరువు గల వార్‌హెడ్‌లను మోసుకొని పోతుంది.

2 2002లో జరిగిన గుజరాత్ అల్లర్ల కేసులో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నరేంద్ర మోడి సుప్రీం కోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ముందు హాజరయ్యారు. ఒక క్రిమినల్ కేసులో ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని విచారించడం ఇదే ప్రథమం.

2 ఆటగాళ్ల కాంట్రాక్టు నిబంధన ఉల్లంఘించినందుకు నిషేధానికి గురైన వర్తమాన క్రికెట్ క్రీడాకారుడు రవీంద్ర జడేజా చేసుకున్న అప్పీలును ఐపీఎల్ రివ్యూ కమిటీ తిరస్కరించింది. అరుణ్ జైట్లీ నేతృత్వంలోని ఈ కమిటీ నిబంధనలను ఉల్లంఘించిన జడేజాపై నిషేధం సరైనదేనని పేర్కొంది.

**మార్చి 28**

2 ఉపరితలం నుండి ఉపరితల లక్ష్యాలను ఛేదించే ఒకే దశ ఉన్న అగ్ని-1 క్షిపణిని ఒరిస్సాలోని వీలర్స్ ఐలాండ్‌లో ఉన్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుండి విజయవంతంగా పరీక్షించారు. ఈ ప్రయోగంలో హైదరాబాద్‌లో ఉన్న అడ్వాన్స్‌డ్ రీసెర్చి ల్యాబొరేటరీ, రీసెర్చి సెంటర్ ఇమారత్, డీఆర్‌డిఎల్ భాగస్వామ్యం వహించాయి.

2 కేంద్రప్రభుత్వం ప్రధానం చేసే సర్వోత్తమ జీవన్ రక్షపదక్ అవార్డు జమ్మూ-కాశ్మీర్‌లో లష్కరే తోయిబా ఉగ్రవాదులను హతమార్చిన రుక్సానా ఆమె సోదరుడు అజాజ్‌కు లభించింది.

**మార్చి 29**

2 జాతీయ సలహా కమిటీ ఛైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి క్యాబినెట్ హోదా లభిస్తుంది.

2 ఢిల్లీ, చెన్నై, కోల్‌కతలోని మెట్రోరైలు ప్రాజెక్టులు సహా 6 ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం (10,500 కోట్ల డాలర్లు) అందించేందుకు జపాన్ అంగీకరించింది.

**మార్చి 30**

2 హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ స్వయంగా అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధ హెలికాప్టర్ ఎల్‌సీహెచ్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఛైర్మన్ అశోక్ నాయక్ తెలిపారు.

**మార్చి 31**

2 6-14 ఏళ్ళ మధ్య వయసు బాల బాలికలకు ఉచిత ప్రాథమిక విద్యా సదుపాయం కల్పించేందుకు 2009, ఆగస్టు మాసంలో కేంద్రం ఆమోదించిన విద్యా హక్కు చట్టం నేటి నుంచి అమల్లోకి వచ్చింది.

2 భారత సైన్యాధిపతిగా జనరల్ వి.కెసింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన కమెండో శిక్షణ పొందిన తొలి సర్వసైన్యాధిపతి.

2 మెడిసిటీ హాస్పిటల్స్‌కు చెందిన వెన్నుముక శస్త్రచికిత్సకుడు డా. జె. నరేష్‌బాబుకు ఆసియా పసిఫిక్ ఆర్థోపెడిక్ ఇంటర్‌నేషనల్ స్పైస్ అవార్డు 2010 లభించింది. ఈ అసోసియేషన్‌లో 17 దేశాలు సభ్యులుగా ఉన్నాయి.

**ఏప్రిల్ 01**

2 కెఈసి అంతర్జాతీయ సంస్థ మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నెలకొల్పిన ప్రపంచంలోనే అతిపెద్ద పవర్ స్టేషన్‌ను పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సీఎండీ ఎస్.కె.చతుర్వేది ప్రారంభించారు.

2 వెస్టిండీస్‌లో జరిగే ఐసీసీ ఉమెన్ వరల్డ్ ట్వంటీ-20 క్రీడల్లో పాల్గొనే భారతజట్టు కోచ్‌గా బీహార్ ఆటగాడు ప్రస్తుతం జమ్మూ-కాశ్మీర్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.వి.పి.రావు నియమితులయ్యారు.

2 జపాన్, అమెరికా, పశ్చిమ కోస్తా తీరాల మధ్య ఏర్పాటుచేసిన 9620 కి.మీ.ల సముద్రగర్భ కేబుల్ సిస్టమ్ లింక్‌ను ప్రారంభించినట్లు భారతీ ఎయిర్‌టెల్ ప్రారంభించింది.

2 ప్రపంచంలోనే భారీ జనగణనగా పేర్కొంటున్న 15వ జాతీయ జన గణనను రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ న్యూఢిల్లీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 25 లక్షల మంది ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తారు. దేశ ప్రథమ, ద్వితీయ పౌరులైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిల వివరాలను అధికారులు తొలిసారిగా నమోదుచేశారు.

2 పూణేలో జరిగిన నేషనల్ కెమికల్ లాబొరేటరీ వజ్రోత్సవాల్లో భారత ప్రధాని డా. మన్మోహన్‌సింగ్ ప్రసంగించారు. అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అనేక సమస్యలను సాధించి సంపద సృష్టికి తద్వారా దేశ పురోగతికి కృషి చేయాలని శాస్త్రవేత్తలకు సూచించారు.

**ఏప్రిల్ 02**

2 వి.ఎస్.శ్రీపర్‌కర్ నేతృత్వంలో నియమించిన త్రిసభ్య కమిటీ విచరణ పూర్తి చేసేవారకు కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినకరన్‌ను సెలవుపై వెళ్ళవలసిందిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కె.జి.బాలక్రిష్ణన్ ఆదేశించారు.

2 దేశంలో తొలిసారిగా స్టాండర్డ్ గేజ్ రైలు మార్గాన్ని ఢిల్లీలో కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి, ఢిల్లీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్‌లు ప్రారంభించారు.

2 17వ సింగపూర్ ఇండియా నావికా ద్వైపాక్షిక విన్యాసాల్లో భాగంగా ఇండియా, సింగపూర్ వార్షిక నావికాదళ విన్యాసాలు అండమాన్ సముద్రం, బంగాళాఖాతంలో ప్రారంభమయ్యాయి.

2 చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బీ) 20వ వ్యవస్థాపక దినోత్సవంలో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి ప్రణబ్ ముఖర్జీ ప్రసంగించారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ రంగానికి గ్రీన్ రేటింగ్ ఇచ్చే ప్రక్రియను ఆయన ప్రారంభించారు. సిడ్బీకు చెందిన ఎస్ఎమ్ఈ రేటింగ్ ఏజెన్సీ ఆఫ్ ఇండియా ఈ ర్యాంకులను ప్రకటిస్తుంది.

**ఏప్రిల్ 03**

2 పాకిస్థాన్ దివంగత మాజీ అధ్యక్షురాలు బెనజీర్ భుట్టో మేనకోడలు ఫాతిమాభుట్టో తను రచించిన 'సాంగ్స్ ఆఫ్ బ్లడ్ అండ్ స్వార్డ్' పుస్తకాన్ని ఢిల్లీలో ఆవిష్కరించారు.

2 ఐపిఎల్-3లో బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్‌తో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ 246 పరుగులు సాధించి ఐపిఎల్ రికార్డు సృష్టించింది.

SREE MEDIA & COMMUNICATIONS

**ఏప్రిల్ 4**

2 భారత్-బంగ్లాదేశ్ మధ్యగల సుందర్బన్ అడవుల పరిరక్షణకు సుందర్బన్ పరిరక్షణ సహకార ఫోరమ్‌ను ప్రారంభించనున్నట్లు పర్యావరణ అటవీ శాఖ సహాయ మంత్రి జైరాం రమేష్ ప్రకటించారు. అంతర్జాతీయ ప్రపంచం నుండి పర్యావరణ అంశాలపై సహకారాన్ని కోరుతూ, వచ్చేనెల భూటాన్ రాజధాని థింపూలో జరిగే సార్క్ సదస్సులో పర్యావరణ మార్పును ప్రధానంగా చర్చిస్తారు. ఈ ఫోరమ్‌లో ఇరు దేశాల ఎన్‌జీవో, సివిల్ సొసైటీలను (పౌర సంఘాలు) భాగస్తులను చేస్తూ అటవీ విస్తీర్ణం పెంచడానికి, మడ అడవులు, పులుల సంరక్షణకు కృషి చేస్తామని తెలియజేశారు. సుందర్బన్‌లు భారతదేశంలో 40 శాతం విస్తరించగా, 60 శాతం బంగ్లాదేశ్‌లో వ్యాపించి ఉన్నాయి.

**ఏప్రిల్ 5**

2 రాజస్థాన్‌లోని పలోడిలో నూతన ఐఏఎఫ్ (ఎయిర్ ఫీల్డ్ నైరుతి సెక్టర్) ఎయిర్‌ఫీల్డ్‌ను ఏర్పాటు చేయనున్నారు. జైసల్మేర్, జోధ్‌పూర్ మధ్యనున్న ఈ క్షేత్రం నుండి ఐదు నిమిషాల్లోగా పాకిస్థాన్ సరిహద్దుల్లోకి ఐఏఎఫ్ ఫైటర్ జెట్స్‌ను ప్రయోగించవచ్చు. భౌగోళిక రాజకీయ సమీకరణాల దృష్ట్యా ఐఏఎఫ్ అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో ఎయిర్ బేస్‌ను ఏర్పాటు చేయడానికి 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం అనుమతించింది.

**ఏప్రిల్ 6**

2 ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌కి 540 కి.మీ. ఆగ్నేయ దిక్కులో దంతేవాడ జిల్లా ముక్రన అడవుల్లో మావోయిస్టులు సిఆర్‌పిఎఫ్ బలగాలపై జరిపిన దాడుల్లో 74 మంది మరణించారు.

2 2002 గుజరాత్ అల్లర్ల విచారణ బృందం నుండి సీనియర్ ఐఏఎస్ అధికారులు గీతా జోర్హి, శివానంద్ ఝాలను తప్పించాలని సుప్రీంకోర్టు ప్రత్యేక విచారణ బృందంకు సూచించింది.

2 బీహారీయులపై విచక్షణారహిత వ్యాఖ్యలు చేసిన ఎమ్ఎన్ఎస్ అధినేత రాజ్ థాక్రేకు బీహార్ కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

2 2009 చలన చిత్ర పురస్కారాలను కేరళ ప్రభుత్వం ప్రకటించింది. పంజ్ హసిరాజా చిత్రానికి దర్శకత్వం వహించిన హరిహరన్‌కు ఉత్తమ దర్శకుడు, పవేరి మాణిక్యమ్ చిత్రంలో నటించిన నటీనటులు మమ్ముట్టీ, శ్వేత మీనన్‌లు ఉత్తమ నటీనటులుగా ఎంపికయ్యారు. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడు అవార్డు స్వాలే చిత్రానికి పి.సుకుమార్‌కు, స్పెషల్ జ్యూరీ అవార్డు జగతి శ్రీకుమార్‌కు లభించింది.

2 నేషనల్ పోలీస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్‌ను బెంగుళూరులో కర్నాటక హోంశాఖ మంత్రి అచ్యుతానంద్ ప్రారంభించారు.

2 గోద్రేజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్ లిమిటెడ్ ఇండోనేషియాకు చెందిన పిటి మక్‌మర్ గ్రూప్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీను కొనుగోలు చేసింది. దీంతో గోద్రేజ్ ఆసియాలోని అతిపెద్ద వినియోగదారుల మార్కెట్లో మూడవదిగా నిలుస్తుంది.

**ఏప్రిల్ 8**

2 ఆల్‌ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డును ఎమిరెటస్ ఆఫ్ ఆర్‌పిజీ ఎంటర్ ప్రైజెస్ ఛైర్మన్ ఆర్.పి.గోయెంకాకు పౌర విమానయాన శాఖామంత్రి ప్రఫుల్ పటేల్ ప్రధానం చేశారు. ఐమా తొలిసారిగా ఈ అవార్డును స్థాపించింది.

**ఏప్రిల్ 9**

2 విధి నిర్వహణలో అత్యంత ధైర్యసాహసాలు కనబరచిన త్రివిధ దళాల సిబ్బందికి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ శౌర్య పతకాలను ప్రధానం చేశారు. దేశంలో శాంతి సమయంలో అందించే అత్యున్నత పౌర పురస్కారం కీర్తిచక్ర అవార్డులతోపాటు శౌర్యచక్ర, పరమ్ విశిష్ట సేవా పతకాలు సహా మొత్తం 69 పతకాలను అందించారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన తెలుగుతేజం మేజర్ జె.సురేశ్ సూరితోపాటు ముగ్గురు ఉగ్రవాదులను మట్టు బెట్టిన మేజర్ అమిత్ ఆస్కార్ పెర్నాండెజ్ కీర్తి చక్ర పతకాలను పాటిల్ అందించారు.

2 ప్రతిష్టాత్మకమైన మదర్ థెరీస్సా అంతర్జాతీయ అవార్డుకు ఇండియాకు ప్రపంచ కప్ సాధించిన కపిల్ దేవ్, భారత్‌కు వెస్టిఇండీస్, ఇంగ్లండ్‌లో చారిత్రాత్మకమైన సిరీస్ విజయాన్ని అందించిన అజిత్ వాడేకర్‌లు ఎంపికయ్యారు.

2 అవినీతి ఆరోపణలెదుర్కొంటున్న కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దినకరన్ సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.

**ఏప్రిల్ 10**

2 డీఆర్‌డీవో శాస్త్రవేత్త పీఎస్ సుబ్రహ్మణ్యంకు 2009 ఏరోనాటికల్ సొసైటీ అవార్డు లభించింది. తేజస్ విమానాల అభివృద్ధిలో సుబ్రహ్మణ్యం కీలకపాత్ర పోషించారు.

**ఏప్రిల్ 12**

2 లూథియానాలో జరిగిన ప్రపంచకప్ కబడ్డీ పోటీల్లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 58-24 పాయింట్ల తేడాతో ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ పోటీలో విజేత భారత్‌కు కోటి రూపాయలు, రన్నరప్ పాకిస్థాన్‌కు 61 లక్షల నగదు బహుమతి లభించాయి.

2 ఏటిపి టూర్ ర్యాంకింగ్స్‌లో భారత్ టెన్నిస్ క్రీడాకారుడు సోమదేవ్ వర్మన్‌కు కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ 110 లభించింది.

2 హెచ్‌సిఎల్ రక్షణ రంగంలో విలీనం అయిన తర్వాత తొలిసారిగా నిర్మించిన అతిపెద్ద నౌక గుడ్ ప్రైడ్‌ను చెన్నైకు చెందిన గుడ్‌ఎర్త్ మారిటైమ్ లిమిటెడ్ సంస్థకు అప్పగించే కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రులు పళ్ళంరాజు, డి పురంధరేశ్వరి పాల్గొన్నారు. 147 కోట్లతో నిర్మించిన ఈ నౌక గంటకు 15.20 నాటికల్ మైళ్ళ వేగంతో పయనిస్తుంది.

2 సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవానికి ఆర్థికశాఖమంత్రి ప్రణబ్ ముఖర్జీ హాజరయ్యారు. యూలిపి ఉత్పత్తులను విక్రయించరాదంటూ గతంలో ప్రవేటు బీమా కంపెనీలపై సెబీ నిషేధంపై స్టేటస్ కో కొనసాగించడానికి ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఏ), సెబీ ఛైర్మన్ జె.హరినారాయణ, సెబీ ఛైర్మన్ సి.బి.భావేలు అంగీకరించారు.

**ఏప్రిల్ 13**

2 ప్రధానమంత్రి డా.మన్మోహన్‌సింగ్ ఛైర్మన్‌గా జాతీయ సమైక్యతా మండలిని కేంద్రప్రభుత్వం పునర్మించింది. ఈ మండలిలో కేంద్ర మంత్రులు, లోక్‌సభ, రాజ్యసభలోని ప్రతిపక్ష నాయకులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంత ప్రతినిధులు కలిపి 147 మంది సభ్యులుంటారు.

SREE MEDIA & COMMUNICATIONS

2 చైనాకు చెందిన నిర్మాణ రంగ పరికరాల తయారీ సంస్థ సెనీపూణేలో ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించింది. సెనీకు ఇది ఆసియాలో రెండవ ఉత్పత్తి కేంద్రం.

2 కంపెనీల రీజినల్ డైరెక్టరేట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడానికి కేంద్ర అంగీకరించినట్లు కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శి ఆర్.బందోపాధ్యాయ తెలిపారు.

**ఏప్రిల్ 14**

2 విజ్డన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ 2010 ఏడాదికి గానూ వరుసగా రెండవసారి ప్రముఖ ఇండియన్ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్‌కు లభించింది.

2 ముంబయి–జోహెన్నస్ బర్గ్ మధ్య రోజువారీ నాన్‌స్టాప్ ఫ్లైట్ సర్వీసును జెట్ ఎయిర్‌వేస్ ప్రారంభించింది.

**ఏప్రిల్ 15**

2 దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన క్రయోజనిక్ టెక్నాలజీతో ప్రయోగించిన జీఎస్ఎల్‌వి డి–3 రాకెట్ ప్రయోగం విఫలమైంది. ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపిన జిసాట్–04, గగన్ ఉపగ్రహాలు బంగాళాఖాతంలో కలిసిపోయాయి. అయినప్పటికీ ఈ ప్రయోగం ద్వారా క్రయోజనిక్ టెక్నాలజీ కల అమెరికా, రష్యా, జపాన్, చైనా, ఫ్రాన్స్ దేశాల సరసన చేరింది. గతంలో రష్యా సరఫరా చేసిన క్రయోజెనిక్ ఇంజన్‌నుపయోగించారు.

2 డన్ అండ్ బ్రాడ్‌పిట్ అందించే రోల్టా కార్పొరేట్ అవార్డును 2009 సంవత్సరానికి ఎరువుల తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ దక్కించుకుంది.

2 వైజాగ్ సెజ్‌లోని అలాయ్ వీల్స్ తయారీ సంస్థ సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్‌కు టయోటా ప్రకటించిన సప్లయర్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం కింద రజత పతకం లభించింది.

2 టీమ్ టర్బైన్‌ల డిజైన్, తయారీకు భాగస్వామ్య సంస్థ జేవీను ఏర్పాటు చేసేందుకు త్రివేణి ఇంజనీరింగ్, జీఈ ఆయిల్ అండ్ గ్యాస్ ఒప్పందం చేసుకున్నాయి. 30 నుండి 100 మెగావాట్ల శ్రేణిలో స్టీమ్ టర్బైన్ల తయారీ కోసం నూతన టెక్నాలజీను అభివృద్ధి చేస్తారు.

**ఏప్రిల్ 16**

2 వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ప్రధానం చేసే తేజస్వీ అవార్డుల విజేతలను యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ప్రకటించింది. నటి విద్యాబాలన్, ఎంపీ ప్రియాదత్, క్రీడాకారిణి మేరీ కోమ్, ఏక్తాకపూర్, నర్తకి రెమావైద్యనాథన్, పారిశ్రామికురాలు మినాల్, రచయిత్రి జై శ్రీ మిశ్రా, డిజైనర్ మ ఒనిషా జైసింగ్, పాత్రికేయురాలు శైలీ చోప్రా, చిత్రకారిణి సీమా కోహ్లీలు ఈ జాబితాలో ఉన్నారు.

2 న్యూఢిల్లీలో జరిగిన సైనికదళా యునిఫైడ్ కమాండర్స్ సదస్సులో రక్షణ శాఖామంత్రి ఏ.కె.ఆంటోని ప్రసంగించారు. సైబర్ దాడులకు వ్యతిరేకంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని త్రివిధ దళాధిపతులకు సూచించారు.

2 పర్యావరణ పరిరక్షణకు జపాన్ విధానాలను మెరుగు పరచేందుకు కృషిచేసిన ఇంటర్ గవర్నమెంటల్ ప్యానల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ ఛైర్మన్ ఆర్.కె.పచౌరీకు ప్రతిష్టాత్మక జపనీస్ అవార్డు “ఆర్డర్ ఆఫ్ ద రైసింగ్ సన్”ను ఆ దేశ చక్రవర్తి అకిహితో తరపున భారత్‌లోని జపాన్ దౌత్యవేత్త హిదేకీ దోమిచీ న్యూఢిల్లీలో ప్రధానం చేశారు.

2 యువ మహిళా సాధకులు పురస్కారం–2010లను కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి ప్రణీత్ కౌర్, ప్రముఖ బాలీవుడ్ నటి విద్యాబాలన్ అందుకున్నారు.

2 ఆటవీ హక్కుల చట్టం కింద ఉత్తరప్రదేశ్‌లోని బహ్రిచ్ జిల్లాలోని గోకుల్‌పూర్ గ్రామం ఆదాయ గ్రామం (రెవెన్యూ విలేజ్)గా మారిన తొలి గిరిజన గ్రామంగా నమోదైంది.

**ఏప్రిల్ 17**

2 నటి విద్యాబాలన్, ఎంపీ ప్రియాదత్, క్రీడాకారిణి మేరికోమ్‌లు తజస్విని అవార్డులను అందుకున్నారు. వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన యువతులకు యంగ్ ఫిక్కీ లేడిస్ ఆర్గనైజేషన్ వీటని ప్రధానం చేస్తుంది.

2 బడుగు, బలహీన వర్గాలతో పాటు మానసిక వైకల్యం, మందబుద్ధి, మెదడు లోపంతో బాధపడుతున్న విద్యార్థులకు విద్యా హక్కు చట్టం కింద ప్రత్యేక ప్రాధాన్యం లభించనుంది. ఇందుకు సంబంధించిన బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 సవరణ బిల్లును రాజ్యసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

2 రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలో టికెట్లు అమ్మే ఆటోమేటిక్ యంత్రాలు స్టేషన్లలో రానున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 900 ఆటోమేటిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఏటిఎం తరహాలో ఉపయోగించే ఈ యంత్రాలను రెండేళ్ళ క్రితమే సెంట్రల్ రైల్వే, పశ్చిమ, దక్షిణ మధ్య రైల్వేలలో ప్రవేశపెట్టారు.

**ఏప్రిల్ 18**

2 ప్రపంచ ప్రఖ్యాత మేనేజ్‌మెంట్ గురుపద్మవిభూషణ్ సీకే ప్రహ్లాద్ అమెరికాలోని శాన్‌డియాగో ఆసుపత్రిలో కన్నుమూశారు.

2 దేశంలో మొదటిసారిగా ఇంజినీరింగ్ విద్యార్థులు నిర్మించిన స్టూడెంట్ శాటిలైట్‌ను భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు అందజేశారు. కార్టోశాట్–2తో పాటు ఈ ఉపగ్రహాన్ని మే 9న శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నారు.

2 పేదవారికి సహాయం చేసేందుకు న్యాయాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలని న్యాయ సలహా సేవలను బలోపేతం చేయాలని రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ సూచించారు.

2 కుల సంకెళ్ల బారినుండి దేశం బయటపడలేదని లోక్‌సభ స్పీకర్ మీరాకుమారి స్పష్టం చేశారు. కులతత్వాన్ని మన చట్టాలు మార్చలేకపోయాయన్నారు. ఢిల్లీలో జరిగిన అఖిల భారత సనాత ధర్మ ప్రతినిధుల సమావేశాంలో పాల్గొని పై విధంగా వ్యాఖ్యానించారు.

**ఏప్రిల్ 19**

2 తన మిత్రురాలికి ఐపీఎల్ కోచీ ఫ్రాంచైజీలో రూ.70కోట్ల ఉచిత వాటా ఇప్పించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి శశిథరూర్ తన మంత్రి పదవి రాజీనామా చేశారు.

2 మేఘమాయ సీఎం లపాంగ్ రాజీనామా చేశారు. ఆయన స్థానంలో కొత్త సీఎంగా ముకుల్ సంగ్మా బాధ్యతలు స్వీకరించనున్నారు.

2 ప్రపంచంలోని అత్యంత కొత్త ఆలోచనలను అమలుజరిపే 50 అగ్రగామి సంస్థల జాబితాలో రెండు భారతీయ కంపెనీలు చోటు సంపాదించుకున్నాయి. ప్రపంచ పరిశోధక సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపు సహకారంతో బిజినెస్‌వీక్ రూపొందించిన ఒక సర్వే ఆధారంగా జాబితాలను వెలువరించారు. ఇందులో

SREE MEDIA & COMMUNICATIONS

టాటా గ్రూపు 17వ స్థానాన్ని, రిలయన్స్ ఇండస్ట్రీస్ 33వ స్థానాన్ని పొందాయి. అమెరికా కంపెనీ యాపిల్ జాబితాలో అగ్రస్థానాన్ని పొందింది. రెండవ స్థానాన్ని మైక్రోసాఫ్ట్ కైవసం చేసుకుంది.

**ఏప్రిల్ 18**

2 ఐపిఎల్ కొచ్చి ఫ్రాంచైజీ వివాద ఫలితంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి శశిథరూర్ తన పదవికి రాజీనామా చేశారు.

2 ఆసియా బ్యాడ్మింటన్ పోటీలు న్యూఢిల్లీలో ముగిశాయి. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్ విభాగాల్లో చైనాకు చెందిన ప్రపంచ ఛాంపియన్ లిన్‌డాన్, లీ జురుయ్‌లు విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో పాన్‌పాన్–కింగ్ తియాన్‌లు, పురుషుల డబుల్స్ చైనీస్ తైపీ జంట లింగ్‌చెన్–లాంగ్‌లిన్‌లు కొరియా జంటపై, మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో మలేసియా ద్వయం పెంగ్ సూన్–లీ యింగ్ గోలు విజయం సాధించారు.

**ఏప్రిల్ 20**

2 మేఘాలయ నూతన ముఖ్యమంత్రిగా ముకుల్ సంగ్మా ప్రమాణ స్వీకారం చేశారు. యుడిపి నాయకుడు లనోంగ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

2 ఆదాయపు పన్ను చెల్లించని వారి డాటాబేస్ రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన హైదరాబాద్ రేంజ్–1, ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ జి.టి. వెంకటేశ్వరరావుకు ప్రతిష్టాత్మకమైన ప్రధాన మంత్రి అవార్డును ప్రధానం చేశారు. సివిల్ సర్వీస్ దినోత్సవం ఏప్రిల్21న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఈ అవార్డు ఆయనకు లభించింది. ఐటీ అధికారికి ఈ అవార్డు దక్కడం ఇదే ప్రథమం.

**ఏప్రిల్ 21**

2 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లానింగ్ అండ్ మేనేజ్‌మెంట్ వివిధ రంగాల్లో సేవ చేస్తున్న ప్రముఖులకు మానవతో వికాస అవార్డులను ప్రధానం చేసింది. అవార్డుల విజేతల్లో ప్రధానం చేసింది. అవార్డుల విజేతల్లో మహాశ్వేతా దేవి, మేథాపాట్కర్, డాక్టర్ అశోక్ సంజయ్ గుహ, సునంద సన్యాల్, డాక్టర్ కౌశిక బసు, షవ ప్రసన్న భట్టాచార్య, ప్రదీప్ బోస్, స్వామినాథన్ తదితరులు ఉన్నారు.

2 ఒరిస్సాలోని సెంట్రల్ రైస్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ అధిక దిగుబడినిచ్చే 11 కొత్త వరి వంగాలను రూపొందించింది.

**ఏప్రిల్ 22**

2 పర్యావరణ సంరక్షణ కోసం కృషి చేస్తున్న వారికి ప్రధానం చేసే ఛాంపియన్స్ ఆఫ్ ద ఎర్త్ పురస్కారం సన్ మైక్రోసిస్టమ్స్ సహ వ్యవస్థాపకుడు వినోద్ ఖోస్లాకు దక్కింది.

2 ప్రభుత్వ రంగం సంస్థ ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు నవరత్న హోదా కల్పిస్తూ పెట్రోలియం సహజ వాయువు శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

2 ఫోర్బ్స్ విడుదల చేసిన అత్యంత శక్తివంతమైన 2000 లిస్టెడ్ కంపెనీల జాబితాలో భారతదేశానికి చెందిన 56 కంపెనీలకు స్థానం లభించింది. వీటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ 126, ఎస్‌బిఐకి 130 స్థానాలు లభించాయి. అమెరికాకు చెందిన జిపి మోర్గాన్ ప్రథమ స్థానంలో నిలిచింది.

**ఏప్రిల్ 23**

2 2010కి గానూ పాలోస్ మార్ గ్రెగోరియన్ అంతర్జాతీయ అవార్డు ప్రముఖ పార్లమెంటేరియన్ కరణ్‌సింగ్‌కు రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ అందజేశారు. మతసామరస్యం, జాతిసమగ్రత, సాంఘిక సంస్కరణల్లో కృషి చేసిన వారికి ఈ అవార్డును ప్రధానం చేస్తున్నారు.

2 ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ప్రస్తుత షిప్పింగ్ విభాగం డైరెక్టర్ జనరల్, భారత ప్రభుత్వ ఎక్స్ అఫీషియో అదనపు కార్యదర్శి లక్ష్మీ వెంకటాచలం నియమితులయ్యారు. ఆమె 2000–2005 మధ్య కాఫీ బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరించారు.

2 మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కేతన్ దేశాయ్ లంచం తీసుకొంటూ అరెస్టయ్యారు.

2 అనుమతిలేకుండా కర్ణాటక ప్రభుత్వం షిమోగా జిల్లాలో నిర్మించతలపెట్టిన దండావతి ప్రాజెక్టును నిలిపివేయాలన్న ఆంధ్ర ప్రభుత్వ వాదనతో కృష్ణా జలట్రిబ్యునల్ ఏకీభవించింది. కర్ణాటక ప్రభుత్వ చర్యను తప్పుబట్టింది.

2 ఈ ఏడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో జరుగనున్న కామన్‌వెల్త్ క్రీడలను ప్రసారం చేసే హక్కులను పొందినట్లు బిబిసి వార్తా సంస్థ తెలియజేసింది. ఈ క్రీడల్లో మొత్తం 17 విభాగాలలో పోటీలను నిర్వహించనున్నారు. 2014లో తదుపరి కామన్‌వెల్త్ క్రీడలను గ్లాస్గోలో నిర్వహిస్తారు.

**ఏప్రిల్ 24**

2 ఢిల్లీలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సదస్సులో పాల్గొన్న ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ పంచాయతీరాజ్ సంస్థల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలను సామాజికంగా, ఆర్థికంగా శక్తివంతం చేయటం కోసం నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్‌ను ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ శాఖా మంత్రి సి.వి.జోషి ఈ సమావేశంలో ప్రకటించారు.

2 ఐపీఎల్‌లో మూడోస్థానానికి జరిగిన పోటీలో బెంగళూరు జట్టు 9 వికెట్ల తేడాతో దక్కన్ ఛార్జర్స్‌ను ఓడించింది.

2 దేశ వ్యాప్తంగా తీవ్రవాదుల దాడుల పెరిగిన నేపథ్యంలో దేశంలో అతిపెద్ద పోర్ట్ అయిన ముంబయి పోర్టుకు సిఐఎస్‌ఎఫ్ రక్షణ కల్పించనున్నారు. సెంట్రల్ పారామిలటరీ ఫోర్స్‌కు చెందిన 530 మందితోపాటు కమెండో శిక్షణ పొందిన మిలటరీ రక్షణగా ఉంటారు.

**ఏప్రిల్ 25**

2 ఐపీఎల్–3 ఫైనల్లో అన్ని రంగాల్లో మెరిసిన చెన్నై సూపర్‌కింగ్స్ 22 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ పై విజయం సాధించింది. చెన్నై విజయంలో సురేష్ రైనా కీలకపాత్ర పోషించాడు.

**ఏప్రిల్ 25**

2 ఐపీఎల్‌లో కొత్త ఫ్రాంచైజీ దక్కించుకొను సహారా ఇండియా జట్టుకు సహారా పూణె వారయర్స్‌గా పేరుపెట్టారు. ఈ జట్టు 2011 సీజన్ నుంచి ఐపీఎల్‌లో ఆడనుంది.

**ఏప్రిల్ 26**

2 ఐపిఎల్ నూతన కమిషనర్‌గా చిరాయు అమీన్ నియమితులయ్యారు.

2 రాజస్థాన్ గవర్నర్ ప్రభారావు అకస్మాత్తుగా మరణించారు.

**ఏప్రిల్ 28**

2 రాజస్థాన్ గవర్నర్‌గా శివరాజ్ పాటిల్ (అడిషనల్ ఛార్జ్) నియమితులయ్యారు.

SREE MEDIA & COMMUNICATIONS

## రాష్ట్రీయం

**జనవరి 25**

2 అక్కినేని నాగేశ్వరరావు అంతర్జాతీయ అవార్డు బాలీవుడ్ గాయని లతామంగేష్కర్‌కు ప్రకటించారు. 2006లో ప్రారంభించిన ఈ అవార్డు విజేతలకు రూ.4లక్షల రూపాయల నగదు బహుమతి అందజేస్తారు.

**జనవరి 26**

2 ప్రముఖ సహాయనటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు హృద్రోగంతో బాధపడుతూ మరణించారు.

2 దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కె.సి.సూద్‌కు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పర్మెనెంట్ వే ఇంజనీర్స్ అందించే కె.సి.సూద్ మెమోరియల్ అవార్డు లభించింది.

**జనవరి 29**

2 థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో మెరుగైన ప్రతిభ కనబర్చిన వీటీపిఎస్‌కు కేంద్ర విద్యుత్ శాఖ జాతీయ అవార్డును ఆ శాఖామంత్రి సుశీల్ కుమార్‌షిండే, ఏపిజెన్‌కో ఎండి విజయానంద్‌కు అందజేశారు.

2 2009 ఉత్తమ గేయ సంకలనంగా సుద్దాల అశోక్ తేజ రచించిన నేలమ్మా, నేలమ్మా.. గీతాన్ని తెలుగు విశ్వవిద్యాలయం ఎంపిక చేసింది.

**జనవరి 31**

2 రాష్ట్ర సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ కళావేదిక సంయుక్తంగా భారతరత్న లతా మంగేష్కర్‌కు "ప్రైడ్ ఆఫ్ ఇండియా" పురస్కారంతో సన్మానించింది. అవార్డు కింద ఆమెకు 15 లక్షల రూపాయల నగదు, వీణ, చార్మినర్ మెమెంటో బహుకరించారు. ఆమె పాడిన తొలి తెలుగు పాట "నిదురపోరా తమ్ముడు" స్వరకల్పన చేసిన ససర్ల దక్షిణామూర్తికి రూ.1,00,000ల నగదును బహుకరించారు.

**ఫిబ్రవరి 1**

2 తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం 13వ వార్షికోత్సవ సమావేశంలో కేంద్ర మానవ వనరుల శాఖా సహాయ మంత్రి డి. పురంధరేశ్వరి పాల్గొన్నారు. సంస్కృత భాష సేవకు గుర్తింపుగా పండిట్ వి. సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆచార్య శ్రీధర్ శిష్ట, ఆచార్య వి. గోపాలకృష్ణ శాస్త్రిలకు మహా మహోపాధ్యయ పురస్కారం లభించింది.

2 హైడ్రాలిక్స్ ఎక్సవేటర్ కర్మాగార నిర్మాణాన్ని జపాన్‌కు చెందిన కొబెల్కో కంపెనీ సత్యవేడు సెజ్‌లో ప్రారంభించింది. హైడ్రాలిక్ ఎక్సవేటర్లను రహదారుల విస్తరణ పనుల్లో వినియోగిస్తారు.

2 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అనిల్‌రమేష్ దవేను ముంబయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేసారు.

**ఫిబ్రవరి 3**

2 తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సీమాంధ్రలో సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉద్యమాల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ అధ్యక్షునిగా ఐదుగురు సభ్యుల సంప్రదింపుల కమిటీను ఏర్పాటుచేసింది. హోంశాఖ మాజీ కార్యదర్శి వి.కె.దుగ్గల్, నేషనల్ లా వర్సిటీ విసి డాక్టర్ రణ్‌బీర్ సింగ్, సీనియర్ పరిశోధకుడు డా. అబూసలెం షరీఫ్, సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ డా.రవీందర్ కౌర్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. గతంలో ముంబయి మారణహోమం వంటి సున్నిత సమస్యలపై జస్టిస్ శ్రీకృష్ణ సమర్థవంతంగా నివేదికను సమర్పించారు.

2 టి.ఎస్. కృష్ణమూర్తి రచించిన కొత్త బంగారు లోకం కథకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ కళా పురస్కారం లభించింది.

2 4రోజుల బయోఏసియా-2010 సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి కోణిజేటి రోశయ్య హైదరాబాద్‌లో ప్రారంభించారు. జినోమ్ వాలీలో అలగ్జాండ్రియా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్స్‌ను ప్రారంభించారు. అమెరికా పెన్సిల్వేనియా రాష్ట్రంలోని సెంటర్ ఫర్ మల్టీవేరియేట్ అనాలసిస్ డైరెక్టర్ సి.ఆర్.రావు, ఇంగ్లండ్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఈఎమ్‌బి ఎల్ ఈరోపియన్ బయో ఇన్ఫర్మాటిక్స్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జానెట్ థారన్‌టన్‌కు జినోమ్ వాలీ ఎక్సెలెన్సీ అవార్డులను ఆయన ప్రధానం చేశారు.

**ఫిబ్రవరి 4**

2 యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతిగా రెండోసారి ప్రొఫెసర్ ఎ.రామచంద్రారెడ్డి నియమితులయ్యారు.

**ఫిబ్రవరి 5**

2 రావిశాస్త్రి రచనా పురస్కారం ప్రముఖ రచయిత, పాత్రికుయుడు డి.వెంకట్రామయ్యకు దక్కింది.

**ఫిబ్రవరి 6**

2 ప్రముఖ నటుడు, దర్శకుడు చాట్ల శ్రీ రాములు రాష్ట్ర ప్రభుత్వం అందించే ఎన్టీర్ రంగస్థల పురస్కారానికి ఎంపికయ్యారు.

**ఫిబ్రవరి 7**

2 మంగపేటలో 60 టన్నుల పుల్లరిన్ నిక్షేపాలు గుర్తించినట్లు రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ రాజగోపాల్ వెల్లడించారు.

2 నాణ్యత, భద్రత, పర్యావరణ నిర్వహణకుగాను రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఇంటి గ్రేటెడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అవార్డులు లభించాయి.

**ఫిబ్రవరి 8**

2 జాతీయ అంతర్జాతీయ ప్రశంసలందుకున్న ప్రముఖ జానపద విజ్ఞాన పరిశోధకులు బిరుదు రాజు రామరాజు మరణించారు. ఆయన తెలుగు వీరుడు, చారిత్రక నవల, యక్షగాన వాంగ్మయం, ఫోక్‌లోర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వంటి ముప్పై తెలుగు, ఇంగ్లీష్ గ్రంథాలను రచించారు.

2 రైల్వే టికెట్లను కార్డుల ద్వారా కొనుగోలు చేసే నూతన విధానాన్ని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ ఎం.ఎస్.జయంత్ ప్రారంభించారు. ఈ విధానంలో ఆటోమెటిక్ టికెట్ వెండింగ్ మిషన్ల ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చు. ఈ సౌకర్యం ద్వారా రైల్వే అధికారులకు రూ.80/-లు చెల్లించి కార్డును పొందవచ్చు. ఈ కార్డులో రూ.30 సెక్యూరిటీ డిపాజిట్ కాగా, మిగతా మొత్తంలో టికెట్లను కొనుగోలు చేయవచ్చు. వినియోగ దారులు రూ.50/-ల నుండి రూ.1000/-ల వరకు టాప్‌అప్ చేసుకోవచ్చు.

**ఫిబ్రవరి 11**

2 ఎం.ఎస్.రామచంద్రరావు, సి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, వేదుల శ్రీనివాసులను హైకోర్టు న్యాయమూర్తులుగా నియమిస్తూ గవర్నర్ ఈ.ఎల్.ఎన్. నరసింహన్ ఆమోద ముద్రవేశారు.

SREE MEDIA & COMMUNICATIONS

**ఫిబ్రవరి 13**

2 జమ్మూ-కాశ్మీర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ నిసార్ అహ్మద్ కక్రూను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు.

**ఫిబ్రవరి 14**

2 సీపీఐ(ఎమ్) రాష్ట్ర సెక్రటరీగా జి.రామకృష్ణన్ నియమితులయ్యారు.

**ఫిబ్రవరి 15**

2 2009 సంగీతనాటక అవార్డులను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ ఏడాదికిగానూ ఆరుగురిని ఈ అవార్డు వరించగా, వారిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కళాకారులు కావడం గమనార్హం. ఆంధ్ర నాట్యంలో కళాకృష్ణ, భరతనాట్యంలో ఆనంద్ శంకర్ జయంత్‌లున్నారు. పండిట్ జస్‌రాజ్, కిషోర్ అమోన్‌కర్‌లను హిందూస్థానీలో లాల్‌గుడి జయరామన్‌కు వయోలిన్‌లో, నర్తకి యామినీ కృష్ణమూర్తి నటుడు శ్రీరాంలగూ, కమలేష్ దత్ తివారీలున్నారు.

2 సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లిమిటెడ్ నూతన ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా టి.కృష్ణబాబు నియమితులయ్యారు.

**ఫిబ్రవరి 17**

2 రూ. 125కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిని అనుసంధానించి రోగులకు సేవాకార్యక్రమాలను విస్తృతం చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖా మంత్రి పితాని సత్యనారాయణ ప్రకటించారు. 104 ఆరోగ్య సలహా కేంద్రానికి "నాస్కామ్ సాంఘిక నూతన ఆలోచనా గౌరవ పురస్కారం-2010" అవార్డు లభించిందని ఆయన తెలిపారు.

2 గృహహింస చట్టం 2005 ప్రకారం మహిళలను కూడా ముద్దాయిలుగా చేర్చవచ్చని మద్రాసు హైకోర్టు కీలక తీర్పునిచ్చింది.

**ఫిబ్రవరి 18**

2 కేంద్రీయ మెట్ట పరిశోధనా సంస్థ (క్రీడా) నిర్వహిస్తున్న మూడు రోజుల సదస్సును రాష్ట్ర గవర్నర్ ఈ.ఎల్.ఎన్ నరసింహన్ ప్రారంభించారు. అధిక దిగుబడినిచ్చే విత్తనాలను, భూగర్భ జలాన్ని పరిరక్షించే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. అంతర్గత భద్రత కంటే ఆహార, ఇంధన భద్రతలే దేశానికి పెద్దసవాళ్లని ఆయన పేర్కొన్నారు.

**ఫిబ్రవరి 19**

2 హైదరాబాద్‌లోని శాప్ టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన ఏఎమ్ఆర్ ఆసియన్ జూనియర్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సింగిల్స్, డబుల్స్ విభాగంలో(బాలురు, బాలికలు) పి.విఘ్నేష్ ప్రభు, ధ్రుతి వేణుగోపాల్‌లు విజయం సాధించారు.

**ఫిబ్రవరి 20**

2 ప్రముఖ హాస్యనటుడు పద్మనాభం తన 78వ ఏట చెన్నైలో మరణించారు. కడప జిల్లా సింహాద్రిపురం ఆయన స్వస్థలం. ప్రముఖ దర్శకుడు గూడవల్లి రామబ్రహ్మం తీసిన 'మాయలోకం' తో సినీరంగ ప్రవేశం చేసిన ఆయన దాదాపు 400 చిత్రాల్లో నటించారు.

**ఫిబ్రవరి 21**

2 ఫిబ్రవరి 23 నుండి ఫిబ్రవరి 27 వరకు హైదరాబాద్‌లోని ఎల్.బి.స్టేడియంలో ప్రారంభమయ్యే ఆఫ్రో-ఆసియాకప్ టి-20 క్రికెట్ పోటీల్లో 6 టీమ్‌లు పాల్గొంటాయని వరల్డ్ ఫ్యూచర్ లీగ్ సిఈఓ రెగో జోసెఫ్ ప్రకటించారు.

**ఫిబ్రవరి 22**

2 వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని అమెరికా అధ్యక్షునిగా బహుకరించనున్నట్లు టిటిడి ఛైర్మన్ ఆదికేశవులు నాయుడు తెలిపారు.

**ఫిబ్రవరి 24**

2 సిడబ్ల్యుసి సభ్యుడు జి.వెంకటస్వామికి ఈశ్వరీబాయ్ స్మారక అవార్డును ముఖ్యమంత్రి కె.రోశయ్య ప్రధానం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర గవర్నర్ ఈ ఎల్.ఎన్.నరసింహన్, మంత్రి గీతారెడ్డి హాజరయ్యారు.

**ఫిబ్రవరి 26**

2 2009 సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రభాకర్ మందరకు లభించింది. యాగటి చిన్నారావు పరిశోధనా పుస్తకం "దళిత్ స్ట్రగుల్ ఫర్ ఐడెంటిటీ"ను ఈయన తెలుగులో "ఆంధ్రప్రదేశ్ దళిత ఉద్యమ చరిత్రగా అనువదించి హైదరాబాద్ బుక్‌ట్రస్ట్ ద్వారా ప్రచురించారు.

**మార్చి 2**

2 రాష్ట్రప్రభుత్వం 2008 దూరదర్శన్ చిత్రాల నంది అవార్డు విజేతలను ప్రకటించింది. దూరదర్శన్ నిర్మించిన 'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువులు" బంగారు నంది, మంచిరాజు సాయిప్రసాద్ నిర్మించిన 'గంటల బండి' వెండి నందులను గెల్చుకొంది.

2 నేషనల్ జాగ్రఫికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్‌గా వై.జె.భాస్కరరావు బాధ్యతలు స్వీకరించారు.

**మార్చి 3**

2 ఆంధ్రప్రదేశ్‌లో బిఎస్ఎన్ఎల్-3జి సర్వీసులను హైదరాబాద్‌లో గవర్నర్ ఈ.ఎల్.ఎన్.నరసింహన్ ప్రారంభించారు.

2 ఐదు రోజుల ఇండియన్ ఏవియేషన్-2010ను పౌర విమానయాన శాఖామంత్రి ప్రఫుల్ పటేల్ హైదరాబాద్‌లో ప్రారంభించారు.

**మార్చి 4**

2 హైదరాబాద్ అంతర్జాతీయ సభాకేంద్రానికి 2008-09 ఏడాదికి బెస్ట్ కన్వెన్షనల్ సెంటర్ అవార్డు లభించింది.

2 జనవరి 30 నుండి ఫిబ్రవరి 7 వరకు తొలి బాలల నాటకోత్సవాల్లో బాపు కలలు కన్న దేశం నాటకంలో గిరిజనుడిగా అద్భుత నటన కనబరచిన కడప జువనైల్ డెలిక్వెంట్స్ అండ్ కరెక్షనల్ సెంటర్ విద్యార్థి విద్యాసాగర్‌కు 2009 బంగారు నంది అవార్డు లభించింది.

**మార్చి 5**

2 కేంద్రప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక సలహాదారు ఆర్. చిదంబరంకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రకటించింది.

2 ప్రస్తుత హైకోర్ట్ చీఫ్ జస్టిస్‌గా పనిచేస్తున్న జస్టిస్ జాస్తి చలమేశ్వర్ కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

SREE MEDIA & COMMUNICATIONS

2 రిక్ జావిక్ ఇంటర్ నేషనల్ చెస్ టోర్నమెంట్‌లో ద్రోణవల్లి హారిక లత్వియాకు చెందిన నార్మండ్స్ మెసెజ్‌తో గేమ్ డ్రా చేసుకొని ద్వితీయ స్థానంలో నిలవడమేకాకుండా తొలి గ్రాండ్ మాస్టర్ నార్మ్‌ను సాధించింది.

**మార్చి 11**

2 ప్రముఖ నటి జమున 2008 ఎన్‌టీఆర్ జాతీయ చలనచిత్ర పురస్కారానికి, ప్రముఖ నటి, దర్శకురాలు విజయ నిర్మల ప్రతిష్ఠాత్మక రఘుపతి వెంకయ్య అవార్డు, ప్రముఖ దర్శకుడు బిఎన్ రెడ్డి జాతీయ చలన చిత్ర అవార్డు ఐమాక్స్ అధినేత రమేషన్ ప్రసాద్, నాగిరెడ్డి, చక్రపాణి జాతీయ చలన చిత్ర అవార్డులకు ఎంపికయ్యారు. ఎన్టీఆర్ అవార్డు కింది రూ.5 లక్షల నగదు, బీఎన్ రెడ్డి, రఘుపతి వెంకయ్య నాగిరెడ్డి, చక్రపాణి పురస్కారాలకు చెరో రూ.2 లక్షల నగదు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తారు.

**మార్చి 14**

2 గంటకు 130 కి.మీ. వేగంతో సికింద్రాబాద్-హజ్రత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) మధ్య ప్రయాణించే దురంతో నాన్-స్టాప్ ఎక్స్‌ప్రెస్‌ను ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైల్వేశాఖ సహాయ మంత్రి మునియప్ప పాల్గొన్నారు.

2 పవిత్ర తిరుమల శ్రీవారి ఆలయ కైంకర్య పర్యవేక్షకులు శ్రీ రంగరామానుజ పెద జీయర్ స్వామి కన్నుమూసారు. ఈయన శ్రీవారి ఆలయంలో గతంలో 18 సంవత్సరాలు ప్రధానార్చకులుగా పనిచేశారు.

2 షెడ్యూలు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలను సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తామని మున్సిపల్‌శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి తెలిపారు.

**మార్చి 15**

2 ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, దళితనేత, మాజీ ఉపముఖ్యమంత్రి కోనేరు రంగారావు (75) మరణించారు. ఆయన 6సార్లు మంత్రిపదవి నలంకరించారు. ఈయన కృష్ణాజిల్లా గూడవల్లికి చెందినవారు.

**మార్చి 16**

2 మహిళలపై నేరాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ ప్రచార కర్తగా ప్రముఖ నటి, కాంగ్రెస్ నాయకురాలు జయసుధ ఎంపికయ్యారు.

**మార్చి 17**

2 పర్యాటకశాఖా మంత్రి గీతారెడ్డి ఛైర్మన్‌గా శ్రీకృష్ణ దేవరాయ 500 ఏళ్ళ పట్టాభిషేక ఉత్సవాల కమిటీను రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఈ కమిటీలో రఘువీరారెడ్డి, రామ్‌నారాయణ రెడ్డి, సాంస్కృతిక శాఖా కార్యదర్శి చెల్లప్ప సభ్యులుగా ఉన్నారు.

**మార్చి 23**

2 రాష్ట్రంలో నమోదైన గృహహింస కేసుల్లో కృష్ణా జిల్లా (444) అత్యధిక కేసులతో ప్రథమ స్థానంలో ఉండగా హైదరాబాద్ (252) తర్వాత స్థానంలో ఉంది.

**మార్చి 25**

2 రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్. రాజశేఖర రెడ్డి స్మారకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయాలని తపాలాశాఖ నిర్ణయించింది. వై.ఎస్. తొలి వర్ధంతి అయిన సెప్టెంబర్ 2న ఈ స్టాంపును విడుదల చేస్తారు.

2 ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ముస్లిం రిజర్వేషన్ కేసులో సుప్రీం కోర్టు తాత్కాలిక స్టే మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించిన 15 గ్రూపులలో 14 గ్రూపులకు రిజర్వేషన్లు సక్రమేనని 15వ గ్రూపుకు చెందిన వారు అనర్హులనీ మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది.

**మార్చి 26**

2 అంతర్జాతీయ గణిత కాంగ్రెస్ 2010ను ఆగస్టు 19 నుండి 27 వరకు హైదరాబాదులో నిర్వహిస్తామని గణిత శాస్త్ర మండలి తెలిపింది. ఈ సమావేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మ్యాథ్స్ నోబెల్ పురస్కారాన్ని తొలిసారిగా అందిస్తారు.

**మార్చి 28**

2 90 డిగ్రీలు సాధించిన దూరదర్శన్ న్యూస్ డైరెక్టర్ పి.జె.సుధాకర్‌కు జీవిత సాఫల్య పురస్కారాన్ని కేంద్ర మంత్రి పురంధరేశ్వరి విశాఖపట్టణంలో ప్రధానం చేశారు.

**మార్చి 29**

2 ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్‌ప్రధానం చేసే ప్రపంచ మానవ వనరుల అభివృద్ధి పురస్కారం-2010 విశాఖ ఉక్కు కర్మాగారానికి లభించింది. ఏప్రిల్ 20న లండన్‌లో జరిగే 39వ సదస్సులో ఈ బహుమతి ప్రధానం చేస్తారు.

2 కాంగ్రెస్ నాయకుడు పర్చూరు ఎమ్మెల్యే డా.దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన తెలుగువారి చరిత్ర క్రీ.పూ.300 - క్రీ.శ.2010 పుస్తకాన్ని ఆవిష్కరించారు.

**మార్చి 30**

2 తిరుమల 44వ పెదజీయర్‌గా శఠగోప రామానుజ చిన్న జీయర్ నియమితులయ్యారు.

2 తొలి భారి నౌక గుడ్‌ఫ్రైడ్‌ను విశాఖ నౌకాశ్రయంలో జలప్రవేశం చేయించారు.

**మార్చి 31**

2 రాష్ట్రప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర సాంస్కృతిక మండలి ఛైర్మన్‌గా ఆర్.వి. రమణమూర్తి నియమితులయ్యారు.

**ఏప్రిల్ 1**

2 సీపీ బ్రౌన్ అకాడమీ, ఆల్ఫా ఫౌండేషన్ సంయుక్తంగా తెలుగు భాష, సాహిత్యంలో విశిష్ట కృషిచేసిన వారికి ప్రధానం చేస్తున్న తెలుగుభారతి పురస్కారం 2010 ఏడాదికిగానూ ప్రముఖ కవి ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు లభించింది. బహుమతి కింద 2.5లక్షల నగదు, బంగారు పతకాలను బహుకరిస్తారు.

2 2009కి శతాబ్ద గాయనిగా ప్రముఖ గాయని పి.సుశీలను, దక్షిణ భారత స్వరవిపంచి బిరుదుతో ప్రముఖ సంగీత విద్వాంసుడు విద్యాసాగర్‌ను సన్మానించనున్నట్లు వైషోణ-స్వర మాధురి ఫౌండేషన్ అధ్యక్షుడు కె.వి.కిరణ్‌కుమార్ తెలియజేశారు.

SREE MEDIA & COMMUNICATIONS

**ఏప్రిల్ 7**

2 ప్రముఖ రచయిత, కథకుడు భమిడి పాటి రామగోపాలం (భరోగో) విశాఖ పట్టణంలో మరణించారు. ఆయనకు 1991లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుతోపాటు పలు ఇతర అవార్డులు లభించాయి. ఆయన విజయనగరం జిల్లాలోని జామి మండం అన్నమరాజుపేట సమీపంలోని పుష్పగిరిలో 1932లో జన్మించారు. ఆరామ గోపాలం ఆయన ఆత్మకథ.

**ఏప్రిల్ 8**

2 ఇండియన్ జర్నల్ ఆఫ్ థొరాసిక్, కార్డియో వాస్క్యులర్ సర్జరీ అసిస్టెంట్ ఎడిటర్‌గా తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ నుండి స్టార్ హాస్పిటల్స్ వైద్యబృందంలోని కీలక సభ్యుడు సజ్జాలోకేశ్వరరావు ఎన్నికయ్యారు.

2 ప్రముఖ గాయని భారతరత్న లతా మంగేష్కర్‌ను తిరుమల తిరుపతి దేవస్థాన జీవిత కాల ఆస్థాన సంగీత విద్వాంసురాలుగానూ, ప్రముఖ గాయని శోభారాజును గౌరవ విద్వాంసురాలుగా నియమించారు.

2 విశాఖపట్టణానికి చెందిన ఇంటర్ విద్యార్థులు అఖిల్, అర్పిత్‌లు మే 27 నుండి 31 వరకు చికాగోలో జరిగే అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనాభివృద్ధి సదస్సుకు ఎంపికయ్యారు.

**ఏప్రిల్ 10**

2 ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితుల అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ కమిటీకి విజ్ఞప్తులు అందజేసే గడువు ఏప్రిల్-10తో ముగిసింది. ఈ కమిటీకి వివిధ పార్టీలు, సంస్థలు, సంఘాల నుంచి 65 వేల విజ్ఞప్తులు వచ్చాయని ఆ కమిటీ కార్యదర్శి వి.కె.దుగ్గల్ వెల్లడించారు.

**ఏప్రిల్ 11**

2 పూణే కంపెనీ టియానా పవర్ ప్రాజెక్ట్స్ నెల్లూరు జిల్లాలో ఉన్న ఆసియన్ గేట్‌వేస్ కనస్ట్రక్షన్‌కు చెందిన బొగ్గు ఆధారిత విద్యుత్ ప్రాజెక్టును కైవసం చేసుకుంది. ఈ ప్రాజెక్ట్ సామర్థ్యం 1,320 మెగావాట్లు. టాయానా పవర్‌ను అమెరికాకు చెందిన నాథాని గ్రూప్ ప్రమోట్ చేస్తుండగా, ఏజీసీ పవర్ మలేషియాకు చెందిన ఏజీసీ కార్పొరేన్ అనుబంధ కంపెనీ.

**ఏప్రిల్ 12**

2 ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా గవర్నింగ్ కౌన్సిల్ అధ్యక్షునిగా జిఎమ్ఆర్ అధినేత గ్రంధి మల్లిఖార్జునరావును నియమించారు.

**ఏప్రిల్ 13**

2 పట్టణాల్లో మౌలిక వసతులు కల్పించే రాజీవ్ అవాస్ యోజన అమలుకు కడప నగరపాలక సంస్థ ఎంపికైంది. ఈ పథకం కింద నగరానికి రాబోయే ఐదేళ్ళలో ప్రతి ఏటా రూ. 500 కోట్ల రూపాయల సహాయం అందుతుంది.

2 కడపజిల్లా పులివెందుల పారిశ్రామిక వాడలో 100 కోట్లతో 10 మెగావాట్ల సామర్థ్యం ఉన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు వీడియోకాన్, కొప్పర్తి పారిశ్రామిక వాడలో రూ. 2500 కోట్ల రూపాయల పెట్టుబడితో 250 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం గల సౌరవిద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయడానికి బిర్లా ఎనర్జీ ముందుకొచ్చాయి.

**ఏప్రిల్ 17**

2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక ప్రణాళిక ఖరారైంది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా. ముఖ్యమంత్రి రోశయ్యల మధ్య జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో వార్షిక ప్రణాళికను రూ. 36,800 కోట్లుగా ఖరారు చేశారు.

**ఏప్రిల్ 18**

2 రాష్ట్రంలోని 122 మున్సిపాలిటీల్లో తీవ్ర కరవు పరిస్థితులు నెలకొన్నాయి. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గుర్తించిన ప్రభుత్వం సమస్యను పరిష్కరించేందుకు విపత్తు సహాయ నిధి నుంచి రూ. 20 బిల్లును మంజూరు చేసింది.

2 రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం సంబంధిత విభాగాలతో రహదారి భద్రత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనుంది. ముఖ్యమంత్రి కె.రోశయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి తెలిపారు.

2 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల సలహాదారుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న పీటర్ టి.హసన్‌ను చీఫ్ కో-ఆర్డినేటర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

**ఏప్రిల్ 22**

2 రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానశ్రయంలో ఒక బిజినెస్ స్కూల్‌ను ఏర్పాటు చేసేందుకు కెనడాలోని టోరంటోకు చెందిన యార్క్ విశ్వవిద్యాలయం స్కూలిక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌తో జీఎంఆర్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

2 తాండూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు నూతనంగా రూపొందించిన కుసుమ వంగడం తాండూరు స్లాఫ్లవర్-1 (టిఎస్ఎఫ్-1)ను విడుదల చేశారు.

**ఏప్రిల్ 24**

2 చిత్తూరు నాగయ్య 106వ జయంతిని పురస్కరించుకొని అంజలీదేవి నేతృత్వంలోని పద్మశ్రీ చిత్తూరు వి.నాగయ్య మెమోరియల్ ట్రస్టు చెన్నైలో ప్రముఖ నటి శారదకు చిత్తూరు నాగయ్య స్మారక అవార్డును ప్రధానం చేసింది.

2 అనంతపురంలోని పిఎబిఆర్ తాగునీటి పథకంను డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తాగునీటి పథకంగానూ, కణేకల్లు తాగునీటి పథకం పేరును డాక్టర్ రాజశేఖర రెడ్డి రాయదుర్గం తాగునీటి సరఫరా పథకంగానూ మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

2 బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐఐఎస్‌టి తన నూతన క్యాంపస్‌ను మన రాష్ట్రంలో అనంతపురంలో స్థాపించాలని నిర్ణయించింది.

2 ఉస్మానియా వర్సిటీ మొట్టమొదటి మహిళా రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ బీనా నియమితులయ్యారు. ప్రొఫెసర్ బీనా గతంలో కోఠి మహిళా కళాశాలలో అకడమిక్ స్టాఫ్ కళాశాల డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

2 దేశ ప్రఖ్యాతి గాంచిన బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ రెండవ క్యాంపస్‌ను అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి కె.రోశయ్య తెలిపారు.

**ఏప్రిల్ 25**

2 అఖిల భారత మేయర్ల కార్యనిర్వాహక మండలి 98వ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది.

SREE MEDIA & COMMUNICATIONS

# లేటెస్ట్ మల్టిపుల్ ఛాయిస్ కరెంట్ అఫైర్స్

1. 2012లో దక్షిణాసియా క్రీడలు ఏ దేశంలో నిర్వహించనున్నారు? (1)
   1. భారత్ 2. బంగ్లాదేశ్
   3. భూటాన్ 4. శ్రీలంక
2. 2010 జూన్‌లో ప్రపంచ మానవ హక్కుల సంస్థ (ఆమ్నెస్టీ) ఇంటర్నేషనల్ నూతన సెక్రటరీ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు? (1)
   1. సలీమ్ శెట్టి 2. శరత్ చంద్రసిన్హా
   3. జీఎం నాయర్ 4. గోపిచంద్ నారాంగ్
3. 2010, ఫిబ్రవరి 12 నుంచి 28 వరకు వింటర్ ఒలింపిక్ క్రీడలు ఎక్కడ ప్రారంభించారు? (1)
   1. వాంకోవర్ 2. సిడ్నీ
   3. మాస్కో 4. పారిస్
4. "నేషనల్ మిషన్ ఫర్ సస్టెయినబుల్ అగ్రికల్చర్"లో ఒక భాగంగా చేర్చబడిన 'సేంద్రీయ' సాగులో ప్రపంచ స్థాయిలో "క్యూబా" ప్రథమ స్థానంలో ఉండగా, రెండవస్థానంలో నిలిచిన ప్రాంతం ఏది? (2)
   1. ఫిజీ 2. ఆంధ్రప్రదేశ్
   3. థాయ్‌లాండ్ 4. గుజరాత్
5. భారత్‌లో కేవలం 9 వారాల వ్యవధిలో ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి యొక్క సంపూర్ణ జన్యుక్రమాన్ని సి.ఎస్.ఐ.ఆర్. శాస్త్రవేత్తలు పూర్తిచేసి ఈ ఘనత సాధించిన ఆరవ దేశీయులుగా ఖ్యాతి గడించారు? (2)
   1. అండమాన్ 2. జార్ఖండ్
   3. త్రిపుర 4. అరుణాచల్‌ప్రదేశ్
6. 2010 మార్చి 5న ఏ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు? (1)
   1. ఒరిస్సా 2. బీహార్
   3. గుజరాత్ 4. ఆంధ్రప్రదేశ్
7. ఇటీవల భారత్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులైనారు?(2)
   1. రాధా వినోద్‌రాజు 2. శరద్ చంద్ర సిన్హా
   3. ఆర్.కె.సింగ్ 4. శివశంఖర్ మినన్
8. 2010లో అమెరికాకు చెందిన ఫోర్బ్స్ పత్రిక ప్రపంచ కుబేరుల జాబితాలో అగ్రస్థానం ఎవరికి ప్రకటించింది? (1)
   1. కార్లోస్ స్లిమ్ (మెక్సికో) 2. వారెన్ బఫెట్ (అమెరికా)
   3. బెర్నార్డ్ ఆర్నాల్డ్ (ఫ్రాన్స్) 4. కార్ల్ అల్‌బ్రెట్ (జర్మనీ)
9. శతాబ్దిలోనే సుదీర్ఘమైన వార్షిక సూర్యగ్రహణం ఏ రోజున ఏర్పడింది? (4)
   1. 2010 జనవరి 9 2. 2010 జనవరి 11
   3. 2010 జనవరి 13 4. 2010 జనవరి 15
10. 2010 సంవత్సరానికి భారత సంగీత మాంత్రికుడు ఎ.ఆర్.రహమాన్ ఎన్ని గ్రామీ అవార్డులు సాధించాడు? (3)
    1. ఒకటి 2. మూడు
    3. రెండు 4. నాలుగు
11. ప్రతి సంవత్సరం బిజినెస్ ఇండియా మ్యాగజైన్ ప్రదానం చేస్తారు "బిజినెస్ న్యూ ఆఫ్ ది ఇయర్ 2009" అవార్డును ఎవరికి అందజేశారు? (1)
    1. హెచ్‌డిఎఫ్‌సి (ఆదిత్యపురి 2. ఐసిఐసిఐ (చందాకోచ్చర్)
    3. యస్‌బిఐ (ఓపిబట్) 4. ఏదీకాదు
12. 2010, ఫిబ్రవరి 11న భారత్ ఎన్ని దేశాలలో పౌర అణు ఒప్పందం కుదుర్చుకున్నది? (4)
    1. 5 2. 6
    3. 7 4. 8
13. ఈ క్రింది వానిలో ఏ దేశంలో అత్యధికంగా ఇంటర్‌నెట్ వినియోగదారులు ఉన్నారు? (2)
    1. అమెరికా 2. ఇండియా
    3. బ్రెజిల్ 4. రష్యా
14. 2010, ఫిబ్రవరి 13న భారత్‌లో ఉచిత నిర్భంధ విద్యాహక్కు చట్టం రాబోయే ఏప్రిల్ 1 నుంచి అమలు చేయనున్నారు. అయితే కేంద్ర రాష్ట్రాలు ఏ నిష్పత్తిలో అమలు చేయనున్నాయి. (2)
    1. 55 : 45 2. 63 : 35
    3. 60 : 40 4. 75 : 25
15. భారత్‌లో పెట్రోలియం, డీజిల్‌పై నియంత్ర పూర్తి ఎత్తివేయాలని ఏ కమిటి సిఫారసులు చేసింది? (3)
    1. జస్టిస్ ముఖర్జి 2. సురేష్ టెండూల్కర్
    3. కిరేట్ పారిఖ్ 4. సి. రంగరాజన్
16. ఇటీవల భారతీయ రైల్వేను నుండి ఏఏ కంపెనీలు ఒప్పందంపై సంతకాలు చేసుకున్నాయి? (4)
    1. టిసియస్ 2. హెచ్‌సిఎల్
    3. ఇనిఫోసిస్ 4. ఎల్ అండ్ టి
17. 2010, ఫిబ్రవరి 23న హాకీ ప్రపంచకప్ మ్యాచ్‌ను ఏ దేశంలో నిర్వహించారు? (3)
    1. పాకిస్థాన్ 2. అర్జెంటీనా
    3. భారత్ 4. జర్మనీ
18. ఇటీవల హోటల్స్ డాట్‌కామ్ అనే వెబ్‌సైట్ నిర్వహించిన సర్వేలో ప్రపంచంలో ఆకర్షణీయ కట్టడాల జాబితాలో మొదటి స్థానాన్ని దేనికి ప్రకటించారు? (3)
    1. తాజ్‌మహల్ 2. బాసిలికా
    3. ఈఫెల్ టవర్ 4. చైనా గోడ
19. ఇటీవల కేరళ సైన్స్ కాంగ్రెస్ సమావేశంలో భారత ప్రధాని మన్‌మోహన్‌సింగ్ ఏ దశాబ్దాన్ని కొత్త ఆలోచనల దశాబ్దిగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు? (2)
    1. 2020–2030 2. 2010–2020
    3. 2030–2040 4. 2015–2025
20. ఇటీవల (1.1.2010) ఏ దేశంలో విదేశీ కరెన్సీ వాడకాన్ని పూర్తిగా నిషేధించారు? (2)
    1. దక్షిణ కొరియా 2. ఉత్తర కొరియా
    3. జపాన్ 4. ఇండోనేషియా

SREE MEDIA & COMMUNICATIONS

21. ఈ క్రింది వానిలో దేవాంగ్ మెహతా అవార్డును ఏ రంగంలో వారికి బహుకరిస్తారు? (4)
1. సామాజిక సేవ 2. వైద్యం
3. పర్యావరణ పరిరక్షణ 4. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

22. ఇటీవల ఏ బ్యాంకులో బంగారం డిపాజిట్ చేసి నెలసరి వడ్డీ పొందే అవకాశాన్ని కల్పించారు? (2)
1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3. బ్యాంక్ ఆఫ్ బరోడా
4. పంజాబ్ నేషనల్ బ్యాంక్

23. ఇటీవల ఏ విశ్వవిద్యాలయానికి చెందిన శ్రావణ్‌కుమార్ కెనడా అత్యున్నత పౌర పురస్కారం 'ద ఆర్డర్ ఆఫ్ కెనడాకు' ఎంపికయ్యారు? (1)
1. అలహాబాద్ యూనివర్సిటీ
2. బెనారస్ హిందూ యూనివర్సిటీ
3. ఢిల్లీ యూనివర్సిటీ
4. అన్నామలై యూనివర్సిటీ

24. 2010 జనవరి 1 నుంచి భారత్ ప్రభుత్వం ఈ క్రింది ఏ దేశస్థులకు వీసా ఆన్ ఎరైవల్‌గా వ్యవహరిస్తున్నారు? (2)
1. ఆస్ట్రేలియా 2. న్యూజిలాండ్
3. దక్షిణ కొరియా 4. ఉత్తర కొరియా

25. ఇటీవల భారత అణుశక్తి కమిషన్ ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (4)
1. అనిల్ కకోద్కర్ 2. షారూఖ్ అబ్దుల్లా
3. యస్.కె.శర్మ 4. శ్రీకుమార్ బెనర్జీ

26. భారత అటవీశాఖ ఏ రాష్ట్రంలో బాంబో ఇయర్-2010 నిర్వహించారు? (4)
1. పశ్చిమ బెంగాల్ 2. ఉత్తర ఖండ్
3. గుజరాత్ 4. మధ్యప్రదేశ్

27. ఈ క్రింది వానిలో భారత్‌లో ఏ రాష్ట్ర వ్యవసాయ శాఖ అగ్రి-మార్ట్‌ను ప్రారంభించుటకు నిర్ణయించారు? (2)
1. మధ్యప్రదేశ్ 2. హర్యానా
3. ఉత్తరప్రదేశ్ 4. పంజాబ్

28. భారత్ ఏ సంవత్సరంలోగా శాటిలైట్‌లలో ఉపయోగించే క్రయోజనిక్ రాకెట్ ఇంజిన్ క్లబ్‌లోనికి ప్రవేశించనున్నది? (3)
1. 2012 2. 2010
3. 2013 4. 2015

29. ఇటీవల దేశంలోని ఏ నగరం పేరులో అదనంగా ఒక 'ఎ' ఆంగ్ల అక్షరాన్ని చేర్చారు? (1)
1. శివకాశి 2. కాన్పూర్
3. హైదరాబాద్ 4. అహ్మదాబాద్

30. ఇటీవల ఏ దేశం భారతీయులకు వీసా పొందుటకు పోలీసుల అనుమతి తప్పనిసరి చేస్తూ చట్టం చేశారు? (2)
1. ఈజిప్ట్ 2. సౌదీ అరేబియా
3. దక్షిణాఫ్రికా 4. ఇండోనేషియా

31. ఇటీవల భారత రిజర్వ్‌బ్యాంక్ ఏ రోజు వరకు 60 సంవత్సరాలు పూర్తి చేసుకుంది? (2)
1. జనవరి 15, 2010 2. జనవరి 1, 2010
3. జనవరి 15, 2010 4. జనవరి 17, 2010

32. 2010 ఫిబ్రవరి 25న ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కెమిస్ట్రీ, ఐయుపిఎస్ ఈ క్రింది వానిలో ఏ మూలకాన్ని అతిభార మూలకంగా గుర్తించింది? (3)
1. బెరిలియా 2. ఫెర్రస్
3. కోపర్నిషియం 4. ఫాస్పరస్

33. ఇటీవల (2010, ఫిబ్రవరి 19న) కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి జైరాం రమేష్ పరంబికుళంలో (అనప్పడి) వద్ద 38వ టైగర్ రిజర్వు ప్రాజెక్టును ప్రారంభించారు? అది ఏ రాష్ట్రంలో ఉన్నది? (4)
1. పశ్చిమబెంగాల్ 2. తమిళనాడు
3. కర్ణాటక 4. కేరళ

34. ఇటీవల కేంద్ర ప్రభుత్వం న్యాయ పర్యవేక్షణ కమిటి ఛైర్మన్‌గా ఎవరిని నియమించారు? (2)
1. రాష్ట్రపతి 2. ఉపరాష్ట్రపతి
3. ప్రధానమంత్రి 4. హోం మంత్రి

35. 2009 సంవత్సరానికి ప్రపంచంలో ఉత్తమ విమానాశ్రయంగా భారత్‌లోని ఏ నగరంలోని విమానాశ్రయంను ఎంపిక చేశారు?
1. చెన్నై 2. హైదరాబాద్ (2)
3. ముంబాయి 4. కోల్‌కత్తా

36. ఈ క్రింది ఏ దేశంలో చైనా అత్యంత పెద్దదైనా ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయనున్నది? (4)
1. భూటాన్ 2. నేపాల్
3. ఇండియా 4. టిబెట్

37. 'యువ నామ సంవత్సరం'లో ఐక్యరాజ్యసమితి ఏ సంవత్సరంలో ప్రకటించింది? (1)
1. 2010 2. 2011
3. 2012 4. 2013

38. 2011లో భారతదేశం ఏ దేశంలో కలిసి సంయుక్త మిలటరి ఆపరేషన్ నిర్వహించమన్నది? (1)
1. చైనా 2. యూఎస్ఏ
3. జపాన్ 4. శ్రీలంక

39. ఈ క్రింది వానిలో ఏ దేశం అంటార్కిటికా ప్రాంతంలో నూతన పరిశోధక కేంద్రం ఏర్పాటు చేయనున్నారు? (2)
1. బంగ్లాదేశ్ 2. భారత్
3. రష్యా 4. కెనడా

40. 2032 సంవత్సరంలోగా భారత ప్రభుత్వం అధనంగా ఎన్ని న్యూక్లియర్ ఎనర్జీ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నారు? (1)
1. 5 2. 7 3. 6 4. 8

41. ఫిబ్రవరి 5, 2010న భారత్‌లో తీవ్ర వివాదస్పదమైన బీటి వంకాయను పూర్తిగా ఏ రాష్ట్రంలో నిషేధించారు? (3)
1. ఉత్తరప్రదేశ్ 2. బీహార్
3. ఉత్తరఖండ్ 4. చత్తీస్‌ఘడ్

42. ఏ సంవత్సరం నుండి ఒలింపిక్ క్రీడలో క్రికెట్ ఆటను ప్రవేశపెట్టనున్నారు? (4)
1. 2012 2. 2016
3. 2024 4. 2020

43. దక్షిణ ధ్రువానికి చేరుకున్న మొదటి భారతీయ మహిళగా ఇటీవల ఎవరు ఘనత సాధించారు? (4)
1. ప్రభారావు 2. ప్రణీత్‌కౌర్
3. అగాధా క్రిస్టీ 4. రీనా కౌశల్

44. భారత్-ఆసియాన్ సమన్వయ కర్త అయిన నూతన దేశం ఏది?
1. ఇండోనేషియా 2. వియత్నాం (4)
3. లావోస్ 4. కాంబోడియా

SAFE MEDIA & COMMUNICATIONS

45. 2010 మార్చి 4న ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల మధ్య వంశధార నదీ జలాలకోసం నెలకొన్న వివాదం పరిష్కారం కోసం కొత్త ట్రిబ్యునల్‌ను ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు? (1)
1. జస్టిస్ అగర్వాల్ 2. జస్టిస్ ఆర్.సి.లాహోటి
3. జస్టిస్ వై.కె.సభర్వాల్ 4. జస్టిస్ ఎ.ఆర్.లక్ష్మణన్

46. ఏ తేదీ నుండి సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన రిక్షా కార్మికులు, క్షురకులు, రోజు కూలీలు వంటి సామాజిక వర్గాలకు నెలనెలా పింఛన్ సౌకర్యం కల్పించనున్నారు? (4)
1. మార్చి 1, 2010 2. ఫిబ్రవరి 1, 2010
3. మే 1, 2010 4. ఏప్రిల్ 1, 2010

47. ఇటీవల ఏ నగరంలో రాడార్ వ్యవస్థ, ఉపగ్రహ సమాచార వ్యవస్థ, వైద్య రంగాల్లో విశేషంగా ఉపయోగిస్తున్న సిగ్నల్ ప్రాసెసింగ్ ప్రక్రియలపై అంతర్జాతీయ సదస్సు జరిగింది? (2)
1. విశాఖపట్నం 2. విజయవాడ
3. హైదరాబాద్ 4. తిరుపతి

48. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) హాల్ ఆఫ్ ఫేమ్ పేరుతో అంతర్జాతీయ క్రికెటర్ల సంఘం సమాఖ్య విడుదల చేసిన జాబితాలో ఏ మాజీ భారత క్రికెటర్‌కు స్థానం దక్కింది?
1. సునీల్ గవాస్కర్ 2. సంజయ్ మంజేద్కర్ (4)
3. జవగల్ శ్రీనాథ్ 4. కపిల్ దేవ్

49. యుద్ధ్–అభ్యాస్–09 పేరిట సైనిక విన్యాసాలు ఈ క్రింది ఏ రెండు దేశాల సహకారంతో నిర్వహించబడ్డాయి? (3)
1. భారత్–కజకిస్థాన్ 2. భారత్–ఫ్రాన్స్
3. భారత్ – అమెరికా 4. భారత్ – రష్యా

50. జనవరి 27, 2010న కర్ణాటకలోని హంపిలో విజయనగర రాజు శ్రీకృష్ణదేవరాయలు ఎన్నవ పట్టాభిషేక్ మహోత్సవాలు నిర్వహించారు? (1)
1. 500 2. 600 3. 700 4. 800

51. రష్యా అనంతరం భారత్‌తో హాట్‌లైన్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసిన దేశం ఏది? (2)
1. అమెరికా 2. చైనా
3. ఫ్రాన్స్ 4. మలేషియా

52. విశ్వంలోని కోటానుకోట్ల ఖగోళ వస్తువుల గుర్తింపే లక్ష్యంగా నాసా 2009 డిసెంబర్ 14న వైడ్ ఏరియా ఇన్ఫ్రారెడ్ సర్వే ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహాన్ని కాలిఫోర్నియాలోని వాండెన్ బర్గ్ ఎయిర్ ఫోర్స్ కేంద్రం నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహాన్ని ఏ రాకెట్ ద్వారా ప్రయోగించారు? (3)
1. డెల్టా–4 2. డెల్టా–3
3. డెల్టా–2 4. డెల్టా–1

53. ఇటీవల ముంబయిలో అనుమానస్పదంగా మరణించిన బీరేశ్వర్ గౌతమ్ ఏ సంప్రదాయ నృత్యంలో అంతర్జాతీయంగా పేరు పొందారు? (3)
1. భరత నాట్యం 2. ఒడిస్సీ
3. కథక్ 4. మణిపురి

54. 2009–10 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో వరి మద్దతు ధరకు అదనంగా ప్రకటించిన ఎంత బోనస్‌కు 2009 డిసెంబరు 10న సీసీఈఎ (క్యాబినెట్ కమిటీ ఆన్ ఎకనమిక్ ఎఫైర్స్) ఆమోదించింది? (2)
1. రూ. 25 2. రూ. 50
3. రూ. 75 4. రూ. 100

55. జనవరి 15, 2010 ఏ రాష్ట్ర ప్రభుత్వం వరకట్న దురాచారం రూపు మాపేందుకు 'మాంగల్య సూత్ర' పథకం ప్రవేశపెట్టారు?(3)
1. ఆంధ్రప్రదేశ్ 2. తమిళనాడు
3. కేరళ 4. ఉత్తరప్రదేశ్

56. సాగునీరు, మురుగు నీటి వ్యవస్థ అంతర్జాతీయ సంఘం అయిదో ఆసియా ప్రాంత సమావేశం 2009 డిసెంబర్ 10న ఎక్కడ జరిగింది? (2)
1. హైదరాబాద్ 2. న్యూఢిల్లీ
3. చెన్నై 4. లక్నో

57. ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు తయారీ సంస్థ ఆర్సెలర్ మిట్టల్ ఏ రాష్ట్రంలో రూ.30వేల కోట్ల భారీ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించింది? (1)
1. కర్ణాటక 2. ఆంధ్రప్రదేశ్
3. గుజరాత్ 4. తమిళనాడు

58. భారత్‌లో ఏ సంవత్సరంలోగా ఇండ్లలలో పూర్తిస్థాయిలో టెలిఫోన్ అందుబాటులోకి తీసుకొని రావలసి లక్ష్యంగా పెట్టుకున్నారు? (3)
1. 2050 2. 2020
3. 2040 4. 2030

59. అమెరికాకు చెందిన అంతర్జాతీయ వ్యవహారాల పత్రిక ఫారిన్ పాలసీ రూపొందించిన ప్రపంచ మేధావుల జాబితాలో చోటు పొందిన భారతీయులను గుర్తించండి? (4)
ఎ. ఆర్థిక వేత్త అమర్త్యసేన్
బి. పర్యావరణ వేత్త ఆర్.కె.పచౌరి
సి. ప్రముఖ కాలమిస్టు సి. రాజమోహన్
డి. పర్యావరణ వేత్త సునీతా నారాయణన్
1. ఎ, బి, సి 2. బి, సి, డి
3. ఎ, బి, డి 4. ఎ, బి, సి, డి

60. ఈ క్రింది వానిలో యూరప్ ఖండంలో ఏ నగరం అత్యంత పచ్చదనంగా ఉంటుంది? (3)
1. ఓస్లో 2. కోపోన్ హెగన్
3. ఆమ్‌స్ట్రాడామ్ 4. యెన్

61. 2009 యూఎస్ ఓపెన్ సెమీ ఫైనల్లో లైన్స్ ఉమెన్‌ను బెదిరించినందుకు సెరినా విలియమ్స్ (అమెరికా)కు ఇటీవల అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ఎంత జరిమానా విధించింది?(3)
1. 1.25 లక్షల డాలర్లు 2. 1.50 లక్షల డాలర్లు
3. 1.75 లక్షల డాలర్లు 4. 2 లక్షల డాలర్లు

62. అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సహాయ సంస్థ అధినేతగా నియమితుడైన భారత సంతతికి చెందిన వ్యక్తి ఎవరు? (4)
1. ప్రకాష్‌పురి 2. రాజీవ్ మాథుర్
3. విక్రమ్ సోలంకి 4. రాజీవ్ షా

63. అమెరికా ప్రభుత్వం తన కర్బన ఉద్గారాలను 2020 నాటికి ఎంత శాతానికి తగ్గిస్తుందని అధ్యక్షుడు బరాక్ ఒబామా ఇటీవల ప్రకటించారు? (3)
1. 20 శాతం 2. 24 శాతం
3. 28 శాతం 4. 32 శాతం

64. ఇటీవల భారత్‌లో తొలిసారి వార్తల మ్యూజియంను ఎక్కడ ఏర్పాటు చేశారు. (3)
1. కోలకతా 2. ముంబయి
3. ఢిల్లీ 4. హైదరాబాదు

SREE MEDIA & COMMUNICATIONS

65. ఢాకాలో జరిగిన శాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. 3–1 గోల్స్ తేడాతో ఫైనల్ టై బ్రేకర్‌లో ఏ జట్టును ఓడించింది? (2)
1. పాకిస్థాన్ 2. మాల్దీవులు
3. శ్రీలంక 4. బంగ్లాదేశ్

66. 2010, ఫిబ్రవరి 11న భారత్ బ్రిటన్ పౌర అణు సహకారానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం చేసుకున్న బ్రిటన్ ఎన్నవ దేశం. (4)
1. 5వ 2. 6వ
3. 7వ 4. 8వ

67. విజయనగర సామ్రాజ్య రాజధాని హంపిలో శ్రీకృష్ణదేవరాయల ఎన్నో పట్టాభిషేక మహోత్సవాలు జనవరి 27–29 తేదీల్లో నిర్వహించారు? (కేంద్ర హోంశాఖా మంత్రి పి. చిదంబరం వీటిని ప్రారంభించారు)? (4)
1. 200 2. 300
3. 400 4. 500

68. మేనేజ్‌మెంట్ గురు : భగవాన్ శ్రీరామ్ పుస్తకాన్ని ఎవరు రచించారు? (1)
1. సునీల్ జోగి 2. ఉపమన్యు ఛటర్జీ
3. వి. సుందరమ్ 4. కె.పి.సింగ్

69. ఆర్డర్ ఆఫ్ మెరిట్ ఆఫ్ ఇటాలియన్ రిపబ్లిక్ పురస్కారాన్ని ఇటీవల ఎవరికి ప్రధానం చేశారు? (3)
1. సునీల్ మిట్టల్ 2. నారాయణమూర్తి
3. రతన్‌టాటా 4. ముఖేష్ అంబానీ

70. జనవరి 2010లో మరణించిన కె.ఎస్.అశ్వథ్‌కు ఏ భాషా చలన చిత్ర రంగంలో ప్రముఖుడిగా పేరొచ్చింది? (1)
1. కన్నడ 2. తమిళ్
3. మరాఠీ 4. కొంకణీ

71. ఐక్యరాజ్యసమితి 2010 సంవత్సరాన్ని ఏమని ప్రకటించింది?(3)
1. అంతర్జాతీయ బాలికా సంవత్సరం
2. అంతర్జాతీయ విజ్ఞాన శాస్త్ర సంవత్సరం
3. అంతర్జాతీయ యువనామ సంవత్సరం
4. అంతర్జాతీయ క్రీడల సంవత్సరం

72. ఇటీవల భారత ప్రభుత్వానికి ఉద్యోగుల్లో ముస్లింలకు 10 శాతం ఇతర మైనారిటీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏ కమిటి సిఫారసు చేసింది? (4)
1. బి.యన్.ముఖర్జీ 2. టక్కర్ నటరాజన్
3. రాజేంద్ర సచార్ 4. రంగనాథ్ మిశ్రా

73. అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటిఎఫ్) ఛాంపియన్స్‌గా ఇటీవల ఎంపికైనవారిని గుర్తించండి? (4)
ఎ. రోజర్ ఫెదరర్, స్విట్జర్లాండ్
బి. సెరెనా విలియమ్స్, అమెరికా
సి. ఆండీ ముర్రే, బ్రిటన్
డి. జస్టిన్ హెనిన్, బెల్జియం
1. ఎ, బి, సి, డి 2. ఎ, సి
3. ఎ, బి, సి 4. ఎ, బి

74. బ్రిటన్ జ్యుడిషియల్ రికార్డర్‌గా భారత సంతతికి చెందిన ఏ మహిళా న్యాయవాదిని బ్రిటన్ రాణి ఎలిజబెత్ నియమించారు?
1. రజనీ పాండే 2. కళ్యాణి కౌల్ (2)
3. రితికాసింగ్ 4. పార్వతి మీనన్

75. ప్రపంచంలో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఇటీవల యునెస్కో ఏ విశ్వవిద్యాలయాన్ని గుర్తించింది? (2)
1. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ
2. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ
3. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం
4. అన్నా విశ్వవిద్యాలయం

76. 1938 నుంచి కొనసాగుతూ దేశంలోనే అతిపెద్ద ఎగ్జిబిషన్‌గా గుర్తింపు పొందిన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్ 2010)ని 2010 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు ఎక్కడ నిర్వహించారు? (3)
1. న్యూఢిల్లీ 2. బెంగళూరు
3. హైదరాబాద్ 4. కోల్‌కతా

77. భారత్‌లో పురాతన స్టాక్ ఎక్స్ఛేంజి క్రింది వానిలో ఏది? (1)
1. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి
2. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి
3. బెంగుళూరు స్టాక్ ఎక్స్ఛేంజి
4. హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

78. ఈ క్రింది ఏ నగరంలో ఇంటర్ నేషనల్ అటమిక్ ఎనర్జీ ఏజెన్సీ ప్రధాన కార్యాలయం ఉన్నది? (2)
1. న్యూయార్క్ 2. వియన్నా
3. జెనివా 4. దిహెగ్

79. జూలై 16, 2009న "సుజాన్నె ముబారక్"చే ప్రారంభించబడిన "నామ్" తొలి ప్రథమ మహిళల సదస్సు ఈ దేశంలో నిర్వహించబడింది? (1)
1. ఈజిప్టు 2. నార్వే
3. బంగ్లాదేశ్ 4. నేపాల్

80. పగడాల దీవి అదృశ్యంపై ఐ.రా.స. కమిటీ హెచ్చరిక నేపథ్యంలో 17 అక్టోబర్ 2009న సముద్ర గర్భంలో కేంద్ర కేబినెట్ సమావేశం నిర్వహించిన దేశం ఏది? (3)
1. నేపాల్ 2. సింగపూర్
3. మాల్దీవులు 4. మలేషియా

81. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్ష పదవి చేపట్టి ఒక సంవత్సరం అయిన సందర్భంగా జనవరి 2010లో లండన్‌లోని ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ మైనపు మ్యూజియంలో ఒబామా, భార్య మిషెల్ ఒబామా విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఒబామా ఏ రోజున అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు? (3)
1. 2009 జనవరి 10 2. 2009 జనవరి 15
3. 2009 జనవరి 20 4. 2009 జనవరి 25

82. ఇంట్లో బంగారం నిరుపయోగంగా ఉంటే దాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేసి, నెలసరి వడ్డీ పొందే అవకాశాన్ని దేశంలోనే తొలిసారిగా సోనాఘర్ పేరుతో హైదరాబాద్‌లో ఇటీవల ఏ బ్యాంక్ ప్రారంభించింది? (1)
1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
2. ఆంధ్రా బ్యాంక్
3. కార్పొరేషన్ బ్యాంక్
4. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

83. 2008, 2009 సంవత్సరాల్లో వరుసగా ఆసియాలోనే సెక్సీయస్ట్ మహిళగా ఎవరు ఎంపికయ్యారు? (2)
1. ఐశ్వర్యరాయ్ 2. కత్రినాకైఫ్
3. కరీనా కపూర్ 4. ప్రీతిజింటా

SREE MEDIA & COMMUNICATIONS

84. యు.కె. కి చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక రూపొందించిన ఈ దశాబ్దాన్ని తీర్చిదిద్దిన 50 మంది మేటివ్యక్తుల జాబితాలో స్థానం పొందిన భారత ప్రముఖులను గుర్తించండి? (4)
ఎ. సోనియాగాంధీ బి. మాయావతి
సి. ఇంద్రానూయి డి. లక్ష్మీమిట్టల్
1. ఎ, బి, సి 2. బి, సి, డి
3. ఎ, బి, డి 4. పై అందరూ

85. వాల్ హెడ్లను మోసుకుపోగల అత్యాధునిక ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ఆర్ఎస్-20 వీ (వోయెవడ) ని 2009 డిసెంబర్ 24న ఒరెన్‌బర్గ్ ప్రాంతం నుంచి ఏ దేశం విజయవంతంగా పరీక్షించింది? (4)
1. చైనా 2. అమెరికా
3. ఉత్తర కొరియా 4. రష్యా

86. డిస్కవర్ ద డైమండ్ ఇన్ యు పుస్తక రచయిత ఎవరు? (1)
1. అరిందమ్ చౌదరి 2. రామ్మోహనరావు
3. గౌతమ్ సేన్ గుప్తా 4. రతన్ భట్నాగర్

87. ఫిబ్రవరి 18, 2010న దళిత ముస్లింలు, క్రిస్టియన్లకు షెడ్యూల్డు కులాల హోదా కల్పించాలని ఏ కమిటీ సిఫారసులను బహిరంగపరచాలని సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసీ) ఆదేశించింది? (3)
1. సి రంగరాజన్ కమిటీ 2. యశ్‌పాల్ కమిటీ
3. రంగనాథ్ మిశ్రా కమిటీ 4. రాజేంద్రపచార్ కమిటీ

88. ఈ క్రింది వానిలో ఏ ప్రాంతంలో భారత పర్యావరణం, అటవీశాఖ నూతనంగా భ్యూరో ఆఫ్ ఫారెస్ట్ జెనెటిక్స్ సంస్థను ఏర్పాటు చేయనున్నారు? (4)
1. పూణె 2. లక్నో
3. భోపాల్ 4. డెహ్రాడూన్

89. ఇవో జోసి పోవిక్ జనవరి 2010లో ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు? (4)
1. జాంబియా 2. దక్షిణ కొరియా
3. సింగపూర్ 4. క్రొయేషియా

90. అణుశక్తి సంఘం (ఎ.ఇ.సి.) ఛైర్మన్‌గా 2009 నవంబరు 30న ఎవరు పదవీ బాధ్యతలు చేపట్టారు? (1)
1. శ్రీ కుమార్ బెనర్జీ 2. ఆర్. చిదంబరం
3. కె. రాధాకృష్ణన్ 4. ఎం. నటరాజన్

91. బ్రిటన్ అత్యున్నత పౌరపురస్కారం నైట్‌హుడ్‌ను పొందిన ఆసియా సంతతికి చెందిన సిక్కు న్యాయవాది ఎవరు? (4)
1. హర్వీందర్ సింగ్ 2. రాజేందర్ సింగ్
3. నవనీత్ సింగ్ 4. మోటాసింగ్

92. ప్రభుత్వ పాలన, అకడమిక్స్, మేనేజ్‌మెంట్ విభాగాల్లో అత్యుత్తమ ప్రావీణ్యాన్ని కనబరిచినందుకు 2009 సంవత్సరానికి ప్రతిష్టాత్మక లాల్ బహాదూర్ శాస్త్రి 10వ జాతీయ అవార్డును 2009 డిసెంబర్ 15న న్యూఢిల్లీలో రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఎవరికి ప్రధానం చేశారు? (3)
1. రతన్ టాటా 2. ముఖేష్ అంబానీ
3. సునీల్ మిట్టల్ 4. అనిల్ అంబానీ

93. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐక్యరాజ్య సమితి శాంతిదూత పదవికి ఎవరు ఎంపికయ్యారు? (4)
1. దలైలామా 2. జార్జి డబ్ల్యు బుష్
3. ఎ.పి.జె.అబ్దుల్ కలాం 4. వంగరిమాతై

94. న్యూఢిల్లీలో నిర్వహించబడిన ఎనిమిదవ దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సమాఖ్య సార్క్ పర్యావరణ మంత్రుల సమావేశానికి సంబంధించిన న్యూఢిల్లీ డిక్లరేషన్ ప్రకారం ఈ క్రింది ఏ దేశంలో 50 వాతావరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు? (4)
1. నేపాల్ 2. భూటాన్
3. బంగ్లాదేశ్ 4. పై మూడు దేశాలలోనూ

95. ఇండియా ఏవియేషన్-2010 పేరుతో భారత్‌లో ఏ నగరంలో ప్రదర్శన నిర్వహించనున్నారు? (3)
1. న్యూఢిల్లీ 2. చెన్నై
3. హైదరాబాద్ 4. బెంగళూరు

96. థాయ్‌లాండ్‌లో నూతన భారత రాయబారిగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2)
1. సి.కె. ప్రహ్లద్ 2. పినాక్ రంజన్ చక్రవర్తి
3. ఎ.కె. గుప్తా 4. ఎస్.జె.అబ్బాస్

97. 27 సభ్యదేశాల యూరోపియన్ యూనియన్‌కు మొదటి అధ్యక్షుడిగా 2009 నవంబర్ 20న హెర్మన్‌వాన్ రాంపుయ్ ఎన్నికయ్యారు. ఈయన ప్రస్తుతం ఏ దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు? (1)
1. బెల్జియం 2. ఆస్ట్రియా
3. ఫిన్లాండ్ 4. డెన్మార్క్

98. 11 జిల్లాలతో ప్రత్యేక కోసల రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఇటీవల ఏ రాష్ట్రంలో వచ్చింది? (3)
1. మధ్యప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. ఒరిస్సా 4. పశ్చిమబెంగాల్

99. 2010, ఫిబ్రవరి 19న భారత నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన యుద్ధ విమానాలు ఏవి? (2)
1. ఐఎన్ఎస్ విరాట్ 2. మిగ్-29కే
3. మిగ్-28కే 4. ఐఎన్ఎస్ ఫల్క

100. 2010లో వజ్రోత్సవాలు జరుపుకున్న ఎన్నికల కమిషన్ ఎప్పుడు ఏర్పడింది? (3)
1. 1950 జనవరి 05 2. 1956 జనవరి 05
3. 1950 జనవరి 25 4. 1956 జనవరి 25

101. అక్టోబర్ 2, 2009 నాటికి అర్థశతాబ్ది ఉత్సవాలు జరుపుకున్న క్రింది ఏ వ్యవస్థకు సంబంధించిన సదస్సు న్యూఢిల్లీలో నిర్వహించబడింది? (3)
1. న్యాయవ్యవస్థ 2. బేసిక్ విద్య
3. పంచాయతీరాజ్ 4. భూసంస్కరణలు

102. సెప్టెంబర్ 8, 2009న న్యూఢిల్లీలో ప్రారంభించబడిన "సాక్షర భారత్ మిషన్" (1988లో ఇది జాతీయ సాక్షరతా మిషన్) ప్రాథమిక లక్ష్యం ఏమిటి? (1)
1. 2012 నాటికి ఏడు కోట్ల మందిలోని ఆరుకోట్ల మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం.
2. దేశవ్యాప్తంగా గల 365 జిల్లాల్లోని లక్షా 70వేల పంచాయితీల్లో ఈ పథకం అమలు జరుపుట
3. రానున్న ఐదేళ్ళ కాలంలో దేశవ్యాప్తంగా 70 మిలియన్ల ప్రజలను అక్షరాస్యులుగా చేయుట.
4. పైవన్నీ

103. ప్రపంచ టైగర్ శిఖరాగ్ర సదస్సు-2010 పులుల సంరక్షణ ముఖ్యాంశంగా ఈ క్రింది నగరంలో నిర్వహించబడింది? (4)
1. భోపాల్ 2. రాంచీ
3. డెహ్రాడూన్ 4. రణతంబూర్

SREE MEDIA & COMMUNICATIONS

104. ఈ క్రింది ఏ దేశంలో భారత్ 2010వ సంలో ఏడు నగరాలలో "దేస్ ఆఫ్ ఇండియా" సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించనుంది?
1. సైప్రస్ 2. మారిషస్ (4)
3. మలేషియా 4. ఆస్ట్రేలియా

105. భారత్–నేపాల్ దేశాల మధ్య అక్టోబర్ 27, 2009న ఈ క్రింది ఏ ప్రాథమిక వస్తువుల జాబితాకు సంబంధించిన ఎగుమతుల "సుంకలేమి" సహకార ఒప్పందం కుదిరింది? (4)
1. పూలతోటల ఉత్పత్తులు 2. మూలికలు
3. పిండి, తవుడు 4. పైవన్నీ

106. "గ్రేట్ ప్రొపెట్" నామకరణంతో "సజీల్" క్షిపణులను పరీక్షించిన దేశం ఏది? (3)
1. పాకిస్థాన్ 2. చైనా
3. ఇరాన్ 4. ఉత్తరకొరియా

107. ఎల్–క్రాస్ (లునార్ అబ్జర్వేషన్ అండ్ సెన్సింగ్ శాటిలైట్) చంద్రునిపై ఏ పరిశోదన కోసం నాసాచే ప్రయోగించబడింది?
1. నివాస యోగ్యతలు 2. నీటి నిర్ధారణ (2)
3. వ్యవసాయ సేద్యం 4. శిలల అధ్యయనం

108. దుబాయ్‌లో క్లోనింగ్ ద్వారా జనించిన "ఇంజాజ్" అను జీవి ఈ క్రింది వానిలో ఏది? (2)
1. ఆవు 2. ఒంటె
3. గొర్రె 4. జింక

109. సౌరకుటుంబ వెలుపల భూమిని పోలిన ఒక గ్రహాన్ని 2010 చివర్లో కనుగొనున్నట్లు జెనీవా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త ఎవరు? (1)
1. మైఖేల్ మేయర్ 2. జేమ్స్ కామెరూన్
3. జెఫ బ్రిడ్జెస్ 4. రాబర్ట్ డైనీ

110. భారత కేంద్ర ప్రభుత్వం ఏ సంవత్సరం నుండి సీబీఎస్ఈ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పూర్తిగా రద్దుచేయనున్నారు?
1. 2011 2. 2012 (1)
3. 2013 4. 2014

111. ఇటీవల నూతనంగా ఇరాన్ ప్రయోగించిన సరికొత్త క్రూయిజ్ క్షిపణిని ఏ పేరుతో పిలుస్తున్నారు? (2)
1. నాజర్–2 2. నాజర్–1
3. నాసీమ్–1 4. నాసీమ్–2

112. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?
1. డిసెంబర్ 20 2. డిసెంబర్ 22 (3)
3. డిసెంబర్ 24 4. డిసెంబర్ 26

113. శిశువు జన్మించినప్పుడు బొడ్డుతాడులోని మూలకణాల నిల్వకు దయాగ్నాస్టిక్ సేవలందిస్తున్న ప్యాథ కేర్ సెంటర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఏర్పాటు చేశారు? (1)
1. హైదరాబాద్ 2. విజయవాడ
3. విశాఖపట్నం 4. తిరుపతి

114. భారత స్టాక్ మార్కెట్‌కు ప్రధాన ప్రామాణికంగా నిలుస్తున్న బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ జనవరి 2, 2010 నాటికి ఎన్ని సంవత్సరాలను పూర్తిచేసుకుంది? (4)
1.27 సంవత్సరాలు 2. 26 సంవత్సరాలు
3. 25 సంవత్సరాలు 4. 24 సంవత్సరాలు

115. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్‌టిఇ) ఇటీవల ఎవరికి లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు (హానరరీ ఫెలోషిప్–2009) ను ప్రధానం చేసింది? (3)
1.ఎస్.కె.దండే, ఐఐటి కాన్పూర్ డైరెక్టర్
2. అజిత్ రంగ్నేకర్, ఐఎస్‌బి డీన్
3. వెంకట్రామిరెడ్డి, ఏపీపీఎస్సీ ఛైర్మన్
4. శ్యామ్‌పిట్రోడా, టెలికాం రంగ పితామహుడు

116. భారత్ కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను ఎప్పటి నుండి అమలు చేయాలనే విషయాన్ని వాయిదా వేసింది? (1)
1. 2010, ఏప్రిల్ 1 2. 2011, ఏప్రిల్ 1
3. 2012, ఏప్రిల్ 1 4. 2013, ఏప్రిల్ 1

117. "మరీకల్చర్" సూచించునది? (3)
1. పట్టుపురుగుల పెంపకం 2. పట్టుగూళ్ళ సంరక్షణ
3. చేపల సంరక్షన 4. పందుల పెంపకం

118. రెలెంజా (జనామివీర్) ఔషధం నిరోధించు వ్యాధి? (3)
1. డయాబెటిస్ 2. మైగ్రెయిన్
3. స్వైన్‌ఫ్లూ 4. ఎనీమియా

119. 'అడిఓ వైరస్'ను జన్యుమార్పిడి చికిత్స ద్వారా ఈ క్రింది ఏ వ్యాధి నిరోధానికై బ్రిటన్ దేశపు శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు?(2)
1. ఇన్‌ఫ్లూయెంజా 2. కేన్సర్
3. లుకేమియా 4. తలసేమియా

120. "సోగీపోర్క్"గా వ్యవహరించే కృత్రిమ మాంసానికి రూపకల్పన చేసిన శాస్త్రజ్ఞులు ఏ దేశీయులు? (3)
1. న్యూజిలాండ్ 2. థాయ్‌లాండ్
3. నెదర్లాండ్స్ 4. చైనా

121. ఇండియాలో తొలి రాబందుల పునరుత్పత్తి కేంద్రం ప్రారంభించబడిన ఈ రాష్ట్రానికి "రాంచీ" ఒక ముఖ్య పట్టణం?
1. ఉత్తరాంచల్ 2. ఛత్తీస్‌ఘడ్ (3)
3. జార్ఖండ్ 4. మధ్యప్రదేశ్

122. మార్చి 8 ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏ నగరానికి ఎయిర్ ఇండియా బోయింగ్ బి 777–200 విమానం పూర్తిగా మహిళలతో నడిపారు? (1)
1. జెనివా 2. వాషింగ్‌టన్
3. కాలిఫోర్నియా 4. న్యూయార్క్

123. ఇటీవల ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ (ఐఐపిఎస్) తాజా గణాంకాల ప్రకారం భారత్‌లో ఏ సంవత్సరం వరకు జనాభాలో ఎక్కువ శాతం మంది యువజనులు ఉండనున్నారు? (4)
1. 2020 2. 2030
3. 2050 4.2040

124. 'వెల్‌వెట్ బీన్' చికిత్స ద్వారా నిరోధించు వ్యాధి ఏది? (2)
1. అంధత్వం 2. వంధ్యత్వం
3. వృద్ధాప్యం 4. ఎనీమియా

125. క్యాడిలాఫార్మా రూపొందించిన ప్రపంచపు తొలి ఫైవ్–ఇన్–ఒన్ అద్భుత మాత్ర 'పాలీకాప్'చే నిరోధించదగిన వ్యాధి ఏది?(4)
1. గుండెపోటు 2. కొలెస్టరాల్
3. కార్డియోవ్యాస్కులర్ వ్యాధులు 4. పైవన్నీ

SREE MEDIA & COMMUNICATIONS

126. ఎన్‌సిఐఓఆర్ (నేషనల్ సెంటర్ ఫర్ అంటార్కిటిక్ అండ్ ఓషన్ రిసెర్చ్) గోవాలో ఏర్పాటు చేయనున్న భారత దేశపు శాశ్వత మూడవ అంటార్కిటికా పరిశోధనా కేంద్రం ఏది? (1)
1. భారతి 2. భరణి
3. మైత్రి 4. దక్షిణ గంగోత్రి

127. భారత మొబైల్ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ ఏ దేశంలో కార్యకలాపాలు నిర్వహించేందుకు ఇటీవల ఒక ఒప్పందం కుదుర్చుకుంది? (4)
1. పాకిస్థాన్ 2. నేపాల్
3. భూటాన్ 4. బంగ్లాదేశ్

128. బీబీసీ ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో అఫ్ఘానిస్థాన్ వాసులు అభిమానిస్తున్న దేశాల జాబితాలో అగ్రస్థానంలో ఏ దేశం నిలిచింది? (3)
1. పాకిస్థాన్ 2. జర్మనీ
3. భారత్ 4. అమెరికా

129. గ్రామీణ ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు ప్రవేశ పెట్టిన జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం (ఎన్.ఆర్.హెచ్.ఎం.)కు సంబంధించి 2010-11 సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్ ఎంతకు చేరుకోనుంది? (4)
1. రూ.1,000 కోట్లు 2. రూ.1,025కోట్లు
3. రూ.1,050కోట్లు 4. రూ.1,05 కోట్లు

130. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని ఆదర్శంగా గైకొన్న ప్రపంచ ఆరోగ్య సదస్సు తొలిసారిగా నిర్వహించబడిన నగరం ఏది?
1. రియోడిజనీరో 2. బెర్లిన్ (2)
3. సాల్వెడార్ 4. ప్యారిస్

131. "155321" టోల్‌ఫ్రీ నెంబర్ కాల్‌సెంటర్ ఈ క్రింది ఏ ప్రభుత్వ పథాకానికి వర్తిస్తుంది? (4)
1. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
2. ఇందిరా క్రాంతి పథకం
3. వై.ఎస్.ఆర్.అభయహస్తం
4. పై అన్నింటికీ

132. ఇటీవల - 2009లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశిష్ట గుర్తింపు కార్డుల జారీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారి ఏ జిల్లాలో ప్రారంభించనున్నారు? (1)
1. మెదక్ 2. వరంగల్
3. కరీంనగర్ 4. కర్నూలు

133. 2010, మార్చి 7న న్యూఢిల్లీలో విడుదల చేసిన-పర్యావరణ సూచీలో భారత్‌కు ఎన్నవ స్థానం కేటాయించారు? (1)
1. 123 2. 124
3. 125 4. 126

134. 2010, మార్చి 4న ఐక్యరాజ్యసమితి వాతావరణ మార్పుల ఫైనాన్సింగ్ సలహాదారుల గ్రూప్‌లోనికి భారత్ నుండి ఎవరిని ఎంపిక చేశారు? (4)
1. శశిధరూర్ 2. యస్.ఎం.కృష్ణ
3. రాజేంద్ర పచౌరి 4. మాంటెక్‌సింగ్ అహ్లువాలియా

135. ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సవరణ) బిల్లు 2010, ఆర్థికమంత్రి ప్రణబ్‌ముఖర్జీ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దీనిలో కేంద్ర వాటా ఎంత శాతానికి తగ్గించనున్నారు? (1)
1. 51 2. 52
3. 54 4. 55

136. భారత్‌లో పేదరికాన్ని అంచనా వేయటానికి నూతన విధానమును ప్రతిపాదిస్తూ ఏర్పడిన కమిటీకి నేతృత్వం వహించినది? (3)
1. డా॥ సి.రంగరాజన్ 2. డా॥రఘురాం రాజన్
3. డా॥ సురేష్ టెండూల్కర్ 4. డా॥విజయ్ కేల్కర్

137. ఫోర్బ్‌జాబితా ప్రకారం అమెరికా పెద్ద కంపెనీలలో ఎనిమిదవ భారతీ సిఐవో (1)
1. విక్రం పండిట్ 2. నీల్ కష్కరి
3. శంతను నారాయణ్ 4. ఇంద్రానూయి

138. ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లలో సచిన్ టెండూల్కర్ ఎన్ని సంవత్సరాలు పూర్తి చేశాడు? (1)
1. 20 2. 25
3. 30 4. 35

139. ఐ.పి.ఎల్. మూడవ ఎడిషన్ మార్చ్ 12, 2010న ఎక్కడ ప్రారంభం అవుతుంది? (2)
1. కొల్‌కత్తా 2. ముంబాయి
3. నాగ్‌పూర్ 4. రాజ్‌కోట్

140. 2018 నాటికి కాగితపు చెక్కులను పూర్తిగా విరమించుకోవాలని నిర్ణయించిన దేశం (1)
1. ఇంగ్లండ్ 2. అమెరికా
3. ఫ్రాన్స్ 4. ఇండియా

141. భారత ప్రభుత్వం ఆగమన వీసా పద్ధతిని ఎన్ని దేశాల పౌరులకు ఇవ్వాలని నిర్ణయించింది? (3)
1. రెండు 2. నాలుగు
3. ఐదు 4. ఆరు

142. ........... రెండవ పులుల రిజర్వ్ వచ్చే సంవత్సరానికి ఆరంభమవుతుంది? (4)
1. గోవాలో 2. కర్నాటకలో
3. గుజరాత్‌లో 4. కేరళలో

143. ఇటీవల ఎఫ్.ఐ.ఎఫ్.ఎ. ర్యాంకులలో భారత పరిస్థితి? (4)
1. 121 2. 127
3. 130 4. 134

144. కైయేన్ ఆల్డోరినో 2009 మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్నారు, ఆమె ఏ దేశానికి చెందినది? (4)
1. రష్యా 2. మెక్సికో
3. దక్షిణ ఆఫ్రికా 4. జిబోల్టర్

145. ఏ భారతదేశ మాజీ రాష్ట్రపతి భారత పర్యావరణ అంబాసిడర్‌గా నియమించబడ్డారు? (1)
1. ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 2. కె.ఆర్.నారాయణన్
3. శంకర్ దయాల్ శర్మ 4. ఆర్ వెంకటరామన్

146. అటమిక్ ఎనర్జీ కమీషన్ ఛైర్మన్‌గా నియమించబడిన వారు?(4)
1. అనిల్ కాకోద్కర్ 2. ఫరూక్ అబ్దుల్లా
3. యస్.కె.శర్మ 4. శ్రీకుమార్ బెనర్జీ

147. భారతీయ స్టేట్ బ్యాంకు మార్చ్ 2010 నాటికి ఎన్ని విదేశీ బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని సంకల్పించింది (3)
1. 19 2. 21
3. 23 4. 27

SREE MEDIA & COMMUNICATIONS

148. పేరుగాంచిన ---- ఉస్తాద్ షరాఫత్ అలీఖాన్ మరణించారు?
1. జర్నలిస్టు 2. రాజకీయ వేత్త (4)
3. రచయిత 4. గాయకుడు

149. భారతదేశపు మొట్టమొదటి సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించబడిన చోటు (1)
1. మధ్యప్రదేశ్ 2. హర్యానా
3. మహారాష్ట్ర 4. పంజాబ్

150. భారతదేశ న్యాయస్థానాలలో పెండింగ్‌లో ఉన్న కేసులు (3)
1. 2 కోట్లు 2. 3 కోట్లు
3. 4 కోట్లు 4. 5 కోట్లు

151. సిఆర్‌పిఎఫ్‌కు రాబోయే సంవత్సరాలలో ఎన్ని క్రొత్త బెటాలియన్లను చేరుస్తారు? (1)
1. 38 2. 34
3. 25 4. 23

152. శ్రామిక వర్గానికి మేలు చేసే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ రోజుభత్యం రూ.80 నుండి ------- పెంచారు? (1)
1. 100 2. 120
3. 130 4. 150

153. కామన్ వెల్త్ దేశాల సమావేశం 2011కు ఏ దేశం ఆతిథ్యం కల్పిస్తోంది?
1. కెనడా 2. మయన్మార్ (4)
3. బ్రెజిల్ 4. ఆస్ట్రేలియా

154. క్రింది వానిలోని ఏ దేశం కామన్ వెల్త్ దేశాల కూటమిలో 54వ సభ్య దేశంగా చేరింది? (2)
1. సెర్బియా 2. రువాండా
3. ఉక్రయెన్ 4. ఉగాండా

155. ఏ బోర్డును అంతర్జాతీయ బోర్డుగా మానవ వనరుల అభివృద్ధి మంత్రి మార్పు చేశారు? (3)
1. ఐసిఎస్ఇ బోర్డు 2. బీహార్ బోర్డు
3. సిబిఎస్ఇ బోర్డు 4. యుపి బోర్డు

156. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో ఎన్ని మోడల్ పాఠశాలలను 11వ ప్రణాళికలో ప్రారంభించారు? (2)
1. 2800 2. 2500
3. 2600 4. 2700

157. భారత ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కలసి పోవడానికి దాని ఏ అనుబంధ బ్యాంక్‌కు ఆమోదం తెలిపింది?
1. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెంకూర్ (4)
2. స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్
3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్
4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర

158. ఏ దేశంలో చైనా తన నాల్గవ ఎయిర్‌పోర్ట్‌ను ప్రారంభించనుంది?
1. బంగ్లాదేశ్ 2. భారతదేశం (3)
3. టిబెట్ 4. తైవాన్

159. క్రింది వానిలో ఏ విదేశీ బ్యాంకు తన శాఖలను భారత్‌లో ప్రారంభించనుంది? (4)
1. ఐసిఐసిఐ 2. విటిబి
3. సిటి బ్యాంక్ 4. స్బెర్ బ్యాంక్

160. క్రింది వానిలోని ఏ కంపెనీ ప్రతిష్ఠాత్మక భారత ప్రభుత్వ పటెంట్ అవార్డు 2009ను గెలుచుకుంది? (3)
1. రాన్‌బాక్సి 2. బయోకాన్
3. వోక్‌హార్డ్ లిమిటెడ్ 4. రెడ్డి లిమిటెడ్

161. ప్రపంచకప్ కబడ్డీ–2010 మార్చిలో భారత్‌లో ఏ నగరంలో నిర్వహించనున్నారు? (3)
1. చెన్నై 2. హైదరాబాద్
3. చండీఘర్ 4. గాంధీనగర్

162. భారత వైమానిక దళం 2010, ఫిబ్రవరి 28న వాయుశక్తి–2010 పేరు ప్రత్యేకంగా విన్యాసాలను ఈ క్రింది ఏ రాష్ట్రంలో నిర్వహించారు? (3)
1. ఆంధ్రప్రదేశ్ (హైదరాబాద్) 2. కర్ణాటక (బెంగళూరు)
3. ఉత్తరప్రదేశ్ (లక్నో) 4. రాజస్థాన్ (ఫోఖ్రాన్)

163. న్యూక్లియర్ పవర్ స్పేస్ క్రాఫ్‌టను రూపొందించిన మొదటి దేశం ఏది? (1)
1. చైనా 2. జర్మనీ
3. అమెరికా 4. రష్యా

164. పేదరిక నిర్మూలన కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌కి ఎంత రుణాన్ని ఇవ్వాలని ప్రపంచబ్యాంకు నిర్ణయించింది? (2)
1. 5 కోట్ల డాలర్లు 2. 10 కోట్ల డాలర్లు
3. 15 కోట్ల డాలర్లు 4. 20 కోట్ల డాలర్లు

165. కామన్వెల్త్ దేశాల స్పీకర్లు, ప్రిసైడింగ్ అధికారుల 20వ సదస్సును 2010 జనవరి 5న ఎక్కడ నిర్వహించారు? (1)
1. న్యూఢిల్లీ 2. కోల్‌కతా
3. ముంబయి 4. హైదరాబాద్

166. రైల్వేలో ఐటీ సేవల వినియోగంపై ఏర్పాటైన నిపుణుల కమిటీకి ఎవరు నేతృత్వం వహిస్తున్నారు? (1)
1. శ్యామ్ పిట్రోడా 2. ఎ.కె. బజాజ్
3. రతన్ టాటా 4. ప్రమోద్ బాసిన్

167. ఇటీవల ఏ దేశం పొగాకు, పొగాకు ఉత్పత్తుల దిగుమతులపై నిషేధం విధించింది? (2)
1. జపాన్ 2. యు.ఎ.ఇ.
3. బంగ్లాదేశ్ 4. శ్రీలంక

168. 2010 మార్చి 11న ఈ క్రింది వానిలో ఐక్యరాజ్యసమితి హెచ్ఐవి–ఎయిడ్స్ సౌహార్ధ రాయబారిగా నియమితులయిన బాలీవుడ్ నటి ఎవరు? (3)
1. కత్రినా కైఫ్ 2. కరినా కపూర్
3. ప్రీతి జింతా 4. లారాదత్తా

169. 'టానింగ్ టెక్నాలజీ' సూచించునది? (1)
1. పర్యావరణం 2. అంతరిక్ష పరిశోధన
3. రక్తప్రసరణ 4. పాటల వర్గీకరణ

170. 2010 సంవత్సరానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ రూపొందించిన జాబితాలో ప్రపంచ యువనేతల్లో ఎంతమంది భారతీయులు ఉన్నారు? (3)
1. 11 2. 10
3. 12 4. 14

SREE MEDIA & COMMUNICATIONS

# లేటెస్ట్ కరెంట్ జనరల్ నాలెడ్జ్

## అవార్డులు

### మన్మోహన్‌కు అంతర్జాతీయ రాజనీతిజ్ఞ అవార్డు

ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన అంతర్జాతీయ రాజనీతిజ్ఞ అవార్డును అందుకోబోతున్నారు. ది అపీల్ ఆఫ్ కాన్‌సైన్స్ ఫౌండేషన్ దీనిని ప్రకటించింది. ఈ అవార్డును సెప్టెంబర్‌లో ప్రధానం చేయనున్నట్లు మాజీ విదేశాంగ ఉపమంత్రి జాన్ నెగ్రొపొంటె వెల్లడించారు. ప్రధాన మంత్రి ఈ అవార్డును గౌరవంగా స్వీకరించినట్లు శంకర్ పేర్కొన్నారు. గతంలో బ్రిటీష్ ప్రధానమంత్రి గొర్డాన్ బ్రౌన్ (2009), ఫ్రెంచ్ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ (2008), జర్మన్ అధ్యక్షుడు ఎంజిల్ మెర్కెల్ (2007), బ్రిజిల్ అధ్యక్షుడు లుయిాజ్ ఇనాసియో లులా ద సిల్వా (2006) ఈ అవార్డును అందుకున్నారు.

### 82వ ఆస్కార్ అవార్డులు

సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆస్కార్ అవార్డు చరిత్రలో అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. శతవార్షిక మహిళా దినోత్సవం అతివ మకుటంలో కొత్త వజ్రాన్ని పొదిగింది. ఉత్తమ దర్శకత్వం విభాగంలో ఆస్కార్ అవార్డు అందుకున్న తొలి మహిళగా 58 ఏళ్ల కేథరిన్ బిగ్‌లో రికార్డు సృష్టించింది.

### ఉత్తమ అవార్డులు

| | |
|---|---|
| చిత్రం | ది హర్ట్ లాకర్ |
| దర్శకత్వం | కేథరిన్ బిగెలో (ది హర్ట్ లాకర్) |
| ఎడిటింగ్ | బాబ్ మురావ్‌స్కి, క్రిస్‌ఇన్నిస్ (ది హర్ట్ లాకర్) |
| సౌండ్ ఎడిటింగ్ | పాల్ ఎన్‌జే ఓట్టోసన్ (ది హర్ట్‌లాకర్) |
| ఒరిజనల్ స్క్రీన్‌ప్లే | మార్క్ బోల్ (ది హర్ట్ లాకర్) |
| సౌండ్ మిక్సింగ్ | ది హర్ట్ లాకర్ |
| విజువల్ ఎఫెక్ట్స్ | అవతార్ |
| కళ | అవతార్ |
| సినిమాటోగ్రఫీ | అవతార్ |
| సహాయ నటి | మోనిక్ (ప్రీషియస్) |
| అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే | జెఫ్రీ ప్లెషర్ (ప్రీషియస్) |
| నటుడు | జెఫ్ బ్రిడ్జెస్ (క్రేజీ హర్ట్) |
| నటి | సౌండ్రా బుల్లక్ (ది బ్లైండ్ సైడ్) |
| సహాయ నటుడు | క్రిస్టాఫ్ వాల్స్ (ఇంగ్లోరియస్ బాస్టర్డ్స్) |
| యానిమేషన్ చిత్రం | అప్ |
| దుస్తులు | శాండీ పావెల్ (ది యంగ్ విక్టోరియా) |
| డాక్యుమెంటరీ (ఫీచర్) | ది కోవ్ డాక్యుమెంటరీ |
| విదేశీ చిత్రం | ది సీక్రెట్ ఇన్ దెయిర్ ఐస్ (అర్జెంటీనా) |
| మేకప్ | బార్నీ బర్మన్, మైండీ హాల్, జోల్‌హార్లో |
| సంగీతం (ఒరిజినల్ స్కోర్) | మైఖేల్ గియాషినో (అప్) |
| సంగీతం (ఉత్తమ గీతం) | రియాన్ బింగామ్, టి.బోన్ బర్నెట్ క్రేజీ (హర్ట్ సినిమాలోని ది వీరీ కైండ్ పాట) |
| లఘు చిత్రం (యానిమేటెడ్) | లోగోరమా |
| లఘు చిత్రం (లైఫ్ యాక్షన్) | ది న్యూ టెనెంట్స్ |

### జమునకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం

ఎన్‌టిఆర్ జాతీయ చలనచిత్ర పురస్కారాన్ని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఎన్‌టిఆర్‌తో అనేక చిత్రాలలో నాయికగా నటించి సత్యభామ పాత్రకు తన నటనా వైదుష్యంతో విలక్షణతను చూకూర్చిన నటీమణి జమున ప్రతిష్ఠాత్మక ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారం లభించింది. ఈ వరుసలోనే 2008 సంవత్సరానికి చెందిన ప్రతిష్ఠాత్మక మూడు జాతీయ పురస్కారాలను ప్రకటించారు. ఈ అవార్డులకోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా జ్యూరీ కమిటీని ఏర్పరచింది. చలనచిత్ర ప్రముఖులు జి.ఆదిశేషగిరిరావు, కె.సి.శేఖర్‌బాబు, ఎన్.శంకర్ ఈకమిటీలో ఉన్నారు. ఎన్‌టిఆర్ జాతీయ పురస్కారానికి ఎంపికైన నటవిదుషీమణి జమునకు 5లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించారు. బిఎన్‌రెడ్డి జాతీయ చలనచిత్ర అవార్డును ప్రముఖ దర్శకుడు కె.బి.తిలక్‌కు అందించారు. అవార్డు గ్రహీతకు 2 లక్షల రూపాయల నగదు, ప్రత్యేక జ్ఞాపిక, ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించారు. నాగిరెడ్డి, చక్రపాణి అవార్డుకు ప్రముఖ నిర్మాత ఎ.రమేష్‌ప్రసాద్‌ను ఎంపికచేశారు. చలన చిత్రసీమకు గర్వకారణమైన రఘుపతి వెంకయ్య పురస్కారానికి నటీమణి, మహిళా దర్శకురాలు విజయనిర్మల ఎంపికయ్యారు. రెండు లక్షల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం ఇచ్చి ఈ నటీమణినిని సత్కరించారు.

### కత్రీనాకైఫ్‌కు అసోచామ్ అవార్డు

బాలీవుడ్ అతిలోక సుందరి కత్రీనాకైఫ్ ఖాతాలో మరో పురస్కారం చేరింది. సినీరంగంలో ఉత్తమ ప్రదర్శనకుగాను అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (అసోచామ్) ఆమెకు అవార్డును ప్రధానం చేసింది.

### జీఎన్ రావుకు ప్రపంచ కార్నియా కాంగ్రెస్ మెడల్

ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యాలయ సంస్థ ఛైర్మన్ డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వరరావుకు 'ప్రపంచ కార్నియా కాంగ్రెస్ మెడల్–2010' పురస్కారం దక్కింది. మసాచుసెట్స్‌లోని బోస్టన్‌కు చెందిన 'ది కార్నియా సొసైటీ' ఏప్రిల్‌లో జీఎన్ రావుకు మెడల్‌ను ప్రదానం చేయనుంది. ఎల్వీ ప్రసాద్

SREE MEDIA & COMMUNICATIONS

నేత్ర వైద్యాలయ సంస్థకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ భరద్వాజకు రామలింగస్వామి ఫెలోషిప్ దక్కింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని బయోటెక్నాలజీ విభాగం 2009-10కి భరద్వాజను ఎంపిక చేసింది.

### ఉత్తమ శాస్త్రవేత్తగా ఆర్.కనకరాజన్

నౌకదళ భౌతిక, సముద్ర అధ్యయన ప్రయోగశాల (ఎన్‌పీఓఎల్) అసోసియేట్ డైరెక్టర్ ఆర్.కనకరాజన్‌కు 'ఈ ఏడాది శాస్త్రవేత్త (సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్) పురస్కారం లభించింది. దీన్ని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) అందిస్తుంది. సముద్ర నౌకలు, జలాంతర్గాముల కోసం 'సోనార్ వ్యవస్థ' రూపకల్పన, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినందుకు ఆయనకు ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఎన్‌పీఓఎల్‌కు చెందిన మరో శాస్త్రవేత్త కె. అజిత్‌కుమార్‌ను '2009 యవ శాస్త్రవేత్త' గా డీఆర్‌డీవో ప్రకటించింది.

### టర్కీ చిత్రానికి 'గోల్డెన్‌బేర్'

జర్మనీలో కన్నుల పండుగగా కొనసాగిన 60వ బెర్లిన్ చిత్రోత్సవాలు ముగిశాయి. ఇందులో ప్రదర్శించిన పలు చిత్రాలకు జ్యూరీ అవార్డులు ప్రకటించింది. టర్కీ దర్శకుడు సెమిహ్ కప్లనోగ్లూ తీసిన చిత్రం 'బల్'(హనీ) ఉత్తమచిత్రంగా ఎంపికై 'గోల్డన్ బేర్' అవార్డు దక్కించుకుంది. ఉత్తమ దర్శకుడి విభాగంలో ఫ్రెంచ్ దర్శకుడు రోమన్ పొలన్‌స్కీ 'సిల్వర్ బేర్' సొంతం చేసుకున్నారు. 'ది ఘోస్ట్ రైటర్' చిత్రానికిగాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఫ్లోరియన్ సెర్బన్ రూపొందించిన 'ఇఫ్ ఐ వాంట్ టు విజిల్' చిత్రం 'గ్రాండ్ ప్రైజ్ ఆఫ్ ది జ్యూరీ'గా ఎంపికైంది. ఇదే చిత్రం 'ఆల్‌ఫ్రెడ్ బార్ ప్రైజ్'ను సైతం సొంతం చేసుకుంది. జపాన్ తార షినోబు తెరజిమ ఉత్తమనటిగా ఎంపికై 'సిల్వర్ బేర్' అందుకున్నారు. ఉత్తమనటుడు అవార్డుకు గ్రిగోరీ డోబ్రిజిన్, సెర్జీ పుస్కెపలిస్‌లు సంయుక్తంగా ఎంపికయ్యారు. చైనా దర్శకుడు వాంగ్ క్వాన్ ఉత్తమ స్క్రీన్‌ప్లే అవార్డును సొంతం చేసుకున్నారు. జపాన్ దర్శకుడు యోజియమద 'గోల్డెన్ కెమెరా'ను దక్కించుకున్నారు.

## వార్తల్లో వ్యక్తులు

### అత్యంత నమ్మకస్థుడు కలాం

దేశంలో అత్యంత నమ్మకమైన వ్యక్తుల జాబితాలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం తొలి స్థానంలో నిలవగా టాటా గ్రూపు ఛైర్మన్ రతన్ టాటా రెండో స్థానం దక్కించుకొన్నారు. ఇక రాజకీయ నాయకుల్లో అగ్రస్థానం ప్రధాన మన్మోహన్ సింగ్‌దే. ఈ విషయంలో మన్మోహన్ కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీని సైతం వెనక్కు నెట్టడం విశేషం. రీడర్స్ డైజెస్ట్ మేగజీన్ ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో అత్యంత నమ్మకస్థులైన 100 మంది ప్రముఖుల జాబితా రూపొందించింది ఈ జాబితాలో కలాం మొదటి స్థానం దక్కించుకోగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి మాయావతి 100వ స్థానాన్ని సొంతం చేసుకొన్నారు. కిరణ్‌బేడీ, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, స్వర మాంత్రికుడు ఏఆర్ రెహ్మాన్, చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌లు వరుసగా 3, 4,5,6 స్థానాల్లో నిలిచారు. జాబితాలో ఏడో స్థానంలో ఉన్నప్పటికీ మన్మోహన్‌ది రాజకీయ నాయకుల్లో తొలిస్థానం రాహుల్ కూడా ఆయనకంటే ఎంతో వెనుకబడి 29వ స్థానంలో నిలిచారు. సోనియాకు ఏకంగా 72వ స్థానం దక్కింది. హోం మంత్రి చిదంబరం ఆమె కంటే మెరుగ్గా 50వ స్థానంలో నిలిచారు. చిత్రకారుడు ఎం.ఎఫ్.హుస్సేన్‌కు 91వ స్థానం దక్కింది. శరద్ పవార్, ప్రకాశ్ కారత్, లాలూ ప్రసాద్‌లు వరుసగా 97, 98, 99 స్థానాలు సొంత చేసుకున్నారు. దేశంలోనే అత్యంత నమ్మకస్థుల జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉన్న మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌ది క్రికెట్‌లో మాత్రం తొలిస్థానమే. కెప్టెన్ ధోనీకి 42వ స్థానం దక్కింది.

### ఆర్ట్స్, హ్యుమానిటీస్ కమిటీలో ఝుంపా లాహిరి

అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా నేతృత్వంలో పనిచేసే ఆర్ట్స్, హ్యుమానిటీస్ కమిటీలో పులిట్జర్ ప్రైజ్ గెలుచుకున్న ఇండియన్ అమెరికన్ రచయిత్రి ఝుంపా లాహిరిని సభ్యురాలుగా నియమించారు. లాహిరితోపాటు మరి ఐదుగురుకూడా ఈ కమిటీలో సభ్యులుగా నియమితులయారు. ఈ కమిటీలో నియమితులైన ఇతర సభ్యులు - చుక్ క్లోజ్, ఫ్రెడ్ గోల్డ్ రింగ్ షీలా జాన్సన్, పమెల్లా జాయ్‌నర్, కెన్ సోలమన్ అని వైట్ హౌస్ తెలిపింది. కాల్పనిక కథల రచయిత లాహిరి తొలి కథల సంకలనం 'ఇంటర్‌ప్రైటర్ ఆఫ్ మాలడీస్'కు పులిట్జర్ ప్రైజ్ లభించింది.

### చెన్నై చెఫ్ గిన్నిస్ రికార్డు

మన నలభీముల వారసుడికి గిన్నిస్ రికార్డు దక్కింది. చెన్నైకి చెందిన ప్రముఖ చెఫ్ జాకబ్ సహాయ కుమార్ అరుణీ ఏకధాటిగా 24 గంటల పాటు షడ్రశోపేతమైన వంటలు వండి గిన్నిస్‌కెక్కాడు. చెన్నై సమీపంలోని రాడిన్సన్ టెంపుల్ బే హోటల్ లాన్‌లో జాకబ్ 150 మాంసాహార వంటకాలు సహా 485 భారతీయ వంటలు వండాడు.

### యేల్ ఆచార్యుడిగా రాకేశ్ మోహన్

ప్రఖ్యాత భారతీయ ఆర్థికవేత్త, రిజర్వ్‌బ్యాంకు మాజీ డిప్యూటీ గవర్నర్ రాకేశ్ మోహన్ ప్రతిష్టాత్మకమైన యేల్ విశ్వవిద్యాలయం ఆచార్యుడుగా నియమితులయ్యారు. యేల్‌స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రొఫెసర్‌గానూ యేల్ విశ్వవిద్యాలయం జాక్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ అఫైర్స్‌లో సీనియర్ పరిశోధకుడిగా మోహన్ నియమితులైనట్టు విశ్వవిద్యాలయం అధ్యక్షుడు రిచర్డ్ సి.లెవిన్ తెలిపారు.

### భారత సంతతి వ్యక్తికి ఒబామా సర్కారులో చోటు

అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా సర్కారులోకి నామినేట్ అయిన 27 మంది నియామకాలకు ఆ దేశ సెనేట్ ఆమోదముద్ర వేసింది. వీరిలో భారత సంతతికి చెందిన సురేష్ కుమార్ కూడా ఉన్నారు. క్లింటన్ ఫౌండేషన్‌లో సురేష్ కుమార్ ప్రత్యేక సలహాదారుగా పనిచేశారు. భారత్‌లో 1970 నుంచి 1985 మధ్య న్యూస్ యాంకర్‌గా వ్యవహరించారు. ఒబామా వాణిజ్య సేవల విభాగానికి డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆయనకు నిష్ణాతుడిగా పేరుంది.

### యుఎన్ గుడ్‌విల్ అంబాసిడర్‌గా సచిన్

యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ (యుఎన్‌ఇపి)కు గుడ్‌విల్ అంబాసిడర్‌గా భారత్ క్రికెట్ సూపర్ స్టార్ సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. వన్డే ఇంటర్నేషనల్స్‌లో పదివేల పరుగులు

SREE MEDIA & COMMUNICATIONS

పూర్తి చేసిన మొదటి ఆటగాడు, సచిన్ తన ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం ద్వారా ప్రపంచంలోను, భారత్‌లోను పర్యావరణ చర్యలపై అవగాహనను పెంపొందిస్తాడని యుఎన్ఇపి తెలిపింది. భూగోళాన్ని రక్షించే ప్రయత్నంలో భాగంగా సవాలును తాను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నానని, ప్రపంచవ్యాప్త అభిమానులతోను, యుఎన్ఇపితోను కలిసి పనిచేయడం తనకు మంచిదని, కలిసి మనం సాధించగలమని సచిన్ తెలిపారుజ. పర్యావరణాత్మక చర్యల ప్రచారాన్ని పెంపొందించడంలో టెండూల్కర్ ప్రవర్తన, వ్యక్తిగత గౌరవం, తెలివితేటలు ఉపయోగపడతాయని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అచిమ్ స్టెయినెర్ అన్నాడు. యుఎన్ జీవవైవిధ్య అంతర్జాతీయ సంవత్సరంగా 2010లో ప్రపంచ వ్యాప్తంగా భూగోళిక వైవిధ్యం, జంతువుల నష్టానికి భూగోళిక బాధ్యతను పెంచడంలో సంస్థతో క్రికెట్ లెజెండ్ కలిసి పనిచేయడం దోహదపడుతుంది. యుఎన్‌తో కలిసి పని చేయడం సచిన్‌కు ఇది కొత్త కాదు. ఇంతకు ముందు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను భారత్‌లో ప్రచారం చేసేందుకు యుఎన్ చిల్డ్రన్స్ ఫండ్ (యునిసెఫ్) తరపున పాల్గొన్నాడు.

### అంటార్కిటికాలో ఎత్తైన శిఖరమెక్కిన యువతి

ప్రపంచంలో కెల్లా ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ ఎవరెస్ట్‌ను (8,848 మీటర్లు) అధిరోహించిన తొలి మహారాష్ట్ర యువతిగా రికార్డు సృష్టించిన పుణెకు చెందిన పర్వతారోహకురాలు కృష్ణా పాటిల్ తాజాగా మరో అరుదైన రికార్డు నెలకొల్పింది. కనుచూపు మేరంతా గడ్డకట్టిన మంచు ఎముకలు కొరికే చలిగాలులతో అత్యంత ప్రతికూల వాతావరణంతో నిండిన అంటార్కిటికాలోని ఎత్తైన పర్వతం మౌంట్ విన్సన్ మాసిఫ్‌ను (4,897 మీటర్లు) అధిరోహించి పర్వతారోహణలో మరో మైలురాయిని అందుకుంది.

### ఐఈఏ నూతన అధ్యక్షుడిగా సుఖ్‌దేవ్

భారత ఆర్థిక సంఘం (ఐఈఏ) నూతన అధ్యక్షుడిగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఛైర్మన్ సుఖ్‌దేవ్ థోరాట్ ఎంపికయ్యారు. ఈ మేరకు థోరాట్ 2010 సంవత్సరానికి ఐఈఏ అధ్యక్షుడిగా భాధ్యతలు నిర్వహిస్తారు. ఆయన పేరును 92వ ఐఈఏ సర్వసభ్యసమావేశం ఎకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ సమావేశాన్ని ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రారంభించారు. సుఖ్‌దేవ్ ఆర్థికశాస్త్రంలో ఆచార్యులు. 2009సంవత్సరానికి ఐఈఏ అధ్యక్షునిగా ప్రొఫెసర్ హనుమంతరావు వ్యవహరిస్తున్నారు.

### బ్రిటన్ జ్యుడీషియల్ రికార్డర్‌గా భారత సంతతి మహిళ

బ్రిటన్‌లోని ప్రముఖ న్యాయవాదులలో ఒకరుగా పేరు వేసిన కళ్యాణి కౌల్ (49)కు కీలక న్యాయపదవి లభించింది. ఆమె భారత సంతతి మహిళ కావడం విశేషం. బ్రిటన్ రాణి ఎలిజబెత్ కళ్యాణి కౌల్‌ను రికార్డర్‌గా నియమించారు. రికార్డర్‌గా కౌల్ కేసుల విచారణకు సిద్ధం చేస్తారు. గ్రామీణ ప్రాంత న్యాయస్థానాలలో వాదనలను వింటారు. హైకోర్టు ఉపన్యాయమూర్తి హోదాలో కళ్యాణి ఛాన్సరీకి, హైకోర్టులోని రాణి డివిజన్ బెంచీలకు హాజరు కాగలుగుతారు. గ్రామీణ న్యాయస్థానాలు లేదా రాయల్ కోర్ట్స్ ఆఫ్ జస్టిస్‌లకు న్యాయమూర్తిగా వ్యవహరించగలుగుతారు. కళ్యాణికౌల్, బ్రిటన్‌లోని సుప్రసిద్ధ పాత్రికేయులు మహేంద్రకౌల్, రజనీకౌల్‌ల కుమార్తె వారిద్దరూ వాయిస్ ఆఫ్ అమెరికా, బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ ఏజెన్సీలలో సుదీర్ఘకాలంపాటు పనిచేశారు. కళ్యాణి బ్రిటన్‌లోని ప్రముఖ న్యాయవాదిగా పేరుగడించారు. తీవ్రనేరాలలో ఆమె నిపుణురాలు. రువాండా ప్రభుత్వానికి మున్యుయాఎజాకు మధ్య యుద్ధనేరస్తుని అప్పగింత కేసు, 2005లో జరిగిన చౌహాన్ కుటుంబం కిడ్నాప్, హత్యల కేసు, హత్యానేరాన్ని ఎదుర్కొన్న అత్యంత వృద్ధురాలు బచ్చన్ కౌర్ అత్వాల్ (70) కేసు వంటి పలు సంచలనాత్మక కేసులను ఆమె వాదించారు. ఆమె ప్రస్తుతం బ్రిటన్ మహిళా న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు.

### గణతంత్ర దినోత్సవాల అతిథిగా కొరియా అధ్యక్షుడు

భారత గణతంత్ర దినోత్సవాలకు కొరియా అధ్యక్షుడు లీ మ్యూంగ్ బాక్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు జనవరి 24 నుంచి 27 వరకు భారత్ సందర్శించారు. భారత రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఆహ్వానాన్ని పురస్కరించుకుని కొరియా అధ్యక్షుడు లీ, ఆయన సతీమణి కిమ్ యూన్-ఒక్, ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గణతంత్ర ఉత్సవాలను వీక్షించారు.

## నియామకాలు

### 'ఆమ్నెస్టీ' అధిపతిగా భారతీయుడు

ప్రపంచ మానవ హక్కుల సంస్థ 'అమ్నెస్టీ ఇంటర్నేషనల్' సెక్రటరీ జనరల్‌గా భారత్‌కు చెందిన సలీల్ శెట్టి ఎంపికయ్యారు. దీంతో ఈ సంస్థ పగ్గాలు చేపట్టిన తొలి భారతీయుడిగా సలీల్ రికార్డు సృష్టించారు. ఈఏడాది జూన్‌లో ఆయన ఈ పదవిని చేపట్టనున్నారు. స్వచ్ఛంధ సంస్థల కార్యకలాపాల్లో సలీల్‌కు అపార అనుభవమున్న నేపథ్యంలో ఆయనను ఈ పదవికి ఎంపిక చేపారు. దాదాపు ఎనిమిదేళ్లుగా సంస్థ సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన ఐరిన్ ఖాన్ 2009, డిసెంబర్ 31న పదవీ విరమణ చేశారు. దీంతో ఖాన్ స్థానంలో కొత్తగా సలీల్ బాధ్యతలను స్వీకరిస్తారు. 1961లో లండన్‌లో ప్రారంభమైన ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్‌కు ప్రస్తుతం 150 దేశాల్లో 22 లక్షల మంది సభ్యులున్నారు.

### కోస్టారికా తొలి మహిళా అధ్యక్షురాలిగా చిన్‌చిల్లా

లాటిన్ అమెరికాలోని కోస్టారికా దేశపు తొలి మహిళా అధ్యక్షురాలిగా లారా చిన్ చిల్లా ఎన్నికయ్యారు. వ్యాపార అనుకూల విధానాలు కొనసాగిస్తామని ప్రకటించిన ఆమె తన ప్రత్యర్థులపై 47 శాతం ఓట్లతో నెగ్గింది. దీంతో లాటిన్ అమెరికా దేశాల్లో అధినేతలుగా ముగ్గురు మహిళలు వ్యవహరించనున్నారు. అర్జెంటీనాకు చెందిన క్రిస్టినా ఫెర్నాండెజ్, చిలీకి చెందిన మిచెల్లీ బాచెలెట్ సరసన లారా చిన్‌చిల్లా కూడా చేరారు.

### జాతీయ భద్రతా సలహాదారుగా మీనన్

మాజీ విదేశాంగ కార్యదర్శి శివశంకర్ మీనన్ జాతీయ భద్రతా సలహాదారుగా నియమితులయ్యారు. సహాయమంత్రి హోదాలో ఆయన్ను ఆ పదవిలో నియమిస్తూ నియామకాలపై ఏర్పాటైన కేబినెట్ కమిటీ నిర్ణయం తీసుకుంది. దౌత్యవేత్తగా అపార అనుభవం ఉన్న మీనన్, చరిత్రాత్మక భారత్ అమెరికా అణు ఒప్పందంలో కీలకపాత్ర పోషించారు.

SREE MEDIA & COMMUNICATIONS

# వార్తల్లో ప్రదేశాలు

## ఈఫిల్ టవర్ భేష్

ప్రపంచంలోని భవంతుల్లోకెల్లా ఈఫిల్ టవర్ నిర్మాణం ఎంతో భేషైనదని పర్యాటకులు అంటున్నారని ఓ వెబ్‌సైట్ సర్వేలో వెల్లడైంది. అత్యధికంగా పర్యాటకులు అభిమానించే కట్టడం ఏది అనే అంశంపై హోటల్స్ కామ్ ఐదు ఖండాల్లో ఓ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో 10 వేల మందికి పైగా (16 శాతం) ఈఫిల్ టవర్‌కు ఓటేశారని వివరించింది. భారతీయ చారిత్రక కట్టడం తాజ్‌మహల్ (8శాతం) మూడోస్థానంలో నిలించింది. రెండోస్థానాన్ని వాటికన్ సిటీలోని పీటర్స్ బాసిలికా (9శాతం) కైవసం చేసుకొంది. అమెరికాకు చెందిన గోల్డన్ గేట్ బ్రిడ్జి, ఎంపైర్ స్టాట్యూ బిల్డింగ్, స్టాట్యూ ఆఫ్ లిబర్టీ తర్వాత మూడు స్థానాల్లో నిలిచాయి. సిడ్నీలోని ఓపెరా హౌస్. బార్సిలోనాలోని సగ్‌రాదా ఫామిలియా, ఏథెన్స్‌లోని అక్రోపోలిస్, రియోడిజనిరోలోని క్రిస్ట్ ద రీడిమర్‌లు తొలి పదిలో స్థానంలో సంపాదించాయి.

## కొవ్వాడలో న్యూక్లియర్ ఎనర్జీ పార్కు

ఆంధ్రప్రదేశ్‌లో 2032 కల్లా న్యూక్లియర్ ఎనర్జీ పార్కు కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వాడలో ఆ పార్కు నిర్మించనున్నట్లు అణు ఇంధన సంస్థ ఛైర్మన్, అణు ఇంధన విభాగ కార్యదర్శి శ్రీకుమార్ బెనర్జీ వెల్లడించారు. మొత్తం ఐదు జనరేషన్ న్యూక్లియర్ ఎనర్జీ పార్కులను 2032 కల్లా వినియోగంలోకి వచ్చేలా నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు. పశ్చిమబెంగాల్‌లోని హరిపూర్, గుజరాత్ మిథివిర్ది, మహారాష్ట్రలోని జైతపూర్, తమిళనాడు కుదంకుళమ్‌లను ఎన్నుకున్నట్లు బెనర్జీ తెలిపారు. 2020 లోపు 35 వేల మెగావాట్ల అణుశక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రణాళిక చేపట్టారు.

## హైదరాబాద్‌లో అంతర్జాతీయ గణిత కాంగ్రెస్

దేశంలోనే తొలిసారిగా అంతర్జాతీయ గణిత కాంగ్రెస్ (ఐసీఎం-2010)ను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. మ్యాథమెటిక్స్‌లో 'నోబెల్' స్థాయి పురస్కారాలను ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ప్రధానం చేస్తారు. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 4 వేల మంది గణిత శాస్త్రజ్ఞులు పాల్గొనే ఈ కార్యక్రమం ఆగస్టు 19 నుంచి 27 వరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ హయ్యర్ మ్యాథమెటిక్స్ (ఎన్‌బీహెచ్‌ఎం) ఆధ్వర్యంలో జరుగనుంది. 1897 నుంచి నిర్వహిస్తున్న ఐసీఎం ఆసియా దేశాల్లో ఇప్పటి వరకూ జపాన్ (1990), చైనా (2002)ల్లో మాత్రమే నిర్వహించారు. ధ్వర్యంలో జరుగనుంది. 1897 నుంచి నిర్వహిస్తున్న ఐసీఎం ఆసియా దేశాల్లో ఇప్పటి వరకూ జపాన్ (1990), చైనా (2002)ల్లో మాత్రమే నిర్వహించారు.

## యానాంలో అతిపెద్ద భారతమాత విగ్రహం

దేశంలోని అతి పెద్ద భారతమాత కాంస్య విగ్రహాన్ని పుదుచ్చేరి యానాం సమీపంలోని సముద్రపు ఒడ్డున జనవరి నెల ఆరో తేదిన ఆవిష్కరించనున్నారు. 36 అడుగుల ఎత్తైన ఈ విగ్రహాన్ని కోటి రూపాయలతో విజయవాడకు చెందిన సాయిబాబా తయారు చేయించారు. ఈ విగ్రహాన్ని పుదుచ్చేరి సీఎం వి.వైద్యలింగం, ఆంధ్రప్రదేశ్ సీఎం కె. రోశయ్యలు జాతికి అంకితం చేయనున్నారు.

## ప్రపంచంలోనే ఎత్తైన హోటల్ దుబాయిలో

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం 'బుర్జ్ ఖలీఫా'ను ప్రారంభించిన తర్వాత మరో రికార్డును కైవసం చేసుకుంది. 72 అంతస్తులతో ప్రపంచంలోనే ఎత్తైన హోటల్‌ను ప్రారంభించి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. 393 మీటర్ల ఎత్తుతో రోతానా గ్రూప్ నిర్మించిన 'రోజ్ రేహాన్' ప్రారంభమైంది. ఈ హోటల్‌లో మొత్తం 482 గదులున్నాయి. ప్రపంచంలోనే ఎత్తైన హోటల్‌గానే కాక తమ ఆల్కహాల్ రహిత ఉత్పత్తి 'రేహాన్' బ్రాండ్‌ను అంతర్జాతీయంగా నిలబెట్టేందుకు రోజ్ రేహాన్ తోడ్పాటునందించగలుగుతుందని రొతానా యూఏఈ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ ఒమర్ జడ్ కద్దారీ తెలిపారు. 2004లో నిర్మాణం ప్రారంభమైన రోజ్ రేహాన్‌కు ఖాతిబ్ అండ్ అలామీ ఆర్కిటెక్చరల్ గ్రూప్ ప్లాన్‌ను రూపొందించింది. ప్రస్తుతం రోతానా గ్రూప్ ఆధ్వర్యంలో దుబాయిలో 11 హోటళ్లు ఉన్నాయి.

## చెన్నైలో భాగస్వామ్య సదస్సు

చివరి క్షణంలో హైదరాబాద్ నుంచి చెన్నైకి తరలివెళ్లిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు జనవరి 22-24 తేదీల్లో చెన్నై ట్రేడ్ సెంటర్‌లో జరిగింది. దీనికి 22 దేశాల నుంచి దాదాపు 1,500 మంది ప్రతినిధులు, మాల్దీవుల అధ్యక్షుడు మాహ్మద్ నషీద్, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి అనంద్ శర్మ వంటి ప్రముఖులు హాజరు అయ్యారు.

## పర్యాటకుల స్వర్గం మైసూర్

ప్రముఖ పత్రిక 'ద న్యూయార్క్ టైమ్స్' విడుదల చేసిన 2010లో దర్శించదగిన 31 ప్రదేశాల జాబితాలో రెండు భారత నగరాలు చోటు దక్కించుకొన్నాయి. యోగ విద్యకు ప్రసిద్ధి చెందిన మైసూర్ నగరం నాలుగో స్థానం, దేశం ఆర్థిక రాజధాని ముంబయి 13వ స్థానం సంపాదించాయి. శ్రీలంక తొలి స్థానంలో నిలిచింది. మైసూర్ నగరంలోని యోగశాలలు పర్యాటకులకు మెరుగైన సేవలందిస్తున్నాయని తన కథనంలో పేర్కొంది. సంస్కృత పఠనం ఆయుర్వేద చికిత్స, మహారాజ భవంతుల సందర్శనలు ఇవన్నీ నగరానికి ప్రత్యేకతను తెచ్చాయని తెలిపింది. ఈ జాబితాలో అర్జెంటీనా లోయలోని పెటగోనియా వైన్ కంట్రీ రెండో స్థానంలో నిలిచింది. అమెరికా నగరాలు లాస్ ఏంజెల్స్ 11, లాస్‌వెగాన్ 17 స్థానాల్ని దక్కించుకున్నాయి. ఆసియా నగరాల్లో థాయ్‌ల్యాండ్‌లోని కోకూడ్ 6, షాంఘై 12, షెయిన్ 20, టర్కీలోని ఇస్తాంబుల్ 19, కౌలాలంపూర్ 30, నేపాల్ 31వ స్థానాన్ని పొందాయి.

## గుజరాత్‌లో 4,500 ఏళ్లనాటి హరప్పా పట్టణం

గుజరాత్‌లోని కచ్ జిల్లాలో పురావస్తు శాఖ జరిపిన తవ్వకాల్లో 4,500 ఏళ్ళ నాటిదిగా భావిస్తున్న హరప్పా నాగరికతకు చెందిన పట్టణమొకటి బయటపడింది. జిల్లాలోని షికార్‌పూర్‌లో మూడేళ్ళుగా జరుగుతున్న తవ్వకాలకు ఈ పట్టణం బయటపడింది. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని నిలిచేందుకు ఈ పట్టణం చుట్టూ మట్టి ఇటుకలతో బలమైన గోడను నిర్మించారు. హెక్టార్ మేర వైశాల్యమున్న ఈ పట్టణం చుట్టూ హరప్పా నాగరికత నాటి కొలతలనే వినియోగించి ఈ రక్షణ గోడను నిర్మించారు. ఈ పట్టణం నిర్ణీత కాలంలో నిర్మితమైందని రూఢీ కాకున్నా 4,500 ఏళ్ళ క్రితం నిర్మించి ఉంటారని భావిస్తున్నారు.

SREE MEDIA & COMMUNICATIONS

# స్పోర్ట్స్ రౌండప్

## దక్షిణాసియా క్రీడల్లో తిరుగులేని భారత్

దక్షిణాసియా క్రీడల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని ఈసారీ భారత్ నిలుపుకుంది. మొత్తం 175 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఢాకాలోని బంగబంధు స్టేడియంలో కన్నుల పండువగా జరిగిన వేడుకల నడుమ 11వ దక్షిణాసియా క్రీడలు ముగిసినట్టు బంగ్లాదేశ్ అధ్యక్షుడు జిల్లూర్ రెహమాన్ అధికారికంగా ప్రకటించారు. 12వ క్రీడలు భారత్‌లో జరుగుతాయి. గేమ్స్ జెండాతో పాటు టార్చ్‌ను భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షుడు సురేశ్ కల్మాడీకి ఆర్మీ చీఫ్, బంగ్లాదేశ్ ఒలింపిక్ అధ్యక్షుడు జనరల్ అబ్దుల్ ముబిన్ అందించారు. మొత్తం ఎనిమిది దేశాలు ఈ క్రీడల్లో పాల్గొన్నాయి. భారత్, ఆతిథ్య బంగ్లా మినహాయిస్తే నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, పాకిస్థాన్, మాల్దీవులు, శ్రీలంక ఇతర జట్లు. ఈ సారి క్రీడల్లో మొత్తం 158 స్వర్ణ పతకాల కోసం పోటీ జరిగింది. భారత్ ఖాతాలోని పతకాల్లో 90 స్వర్ణ, 55 రజితం, 30 కాంస్యం ఉన్నాయి. పాక్ మొత్తం పతకాల సంఖ్య 80 (25 రజితం, 56 కాంస్యం) పతకాలు సాధించింది. భారత్ అగ్రభాగాన నిలవడం ఇది వరుసగా పదకొండోసారి.

## వింటర్ ఒలింపిక్స్

ఒలింపిక్స్ తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన వింటర్ ఒలింపిక్స్ కెనడాలోని వాంకోవర్‌లో ఆరంభమయ్యాయి. బీసీ ప్లేస్ స్టేడియంలో అత్యంత అద్భుతంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. మొత్తం 82 దేశాల నుంచి 2638 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటారు. భారత్ నుంచి ముగ్గురు అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. పరేడ్‌లో శివకేశవన్ జాతీయ జెండాతో జట్టుకు నాయకత్వం వహించాడు. 16 రోజుల పాటు జరిగిన ఈ క్రీడల కోసం కెనడాలోని మంచుకొండలను సిద్ధం చేశారు. వాంకోవర్‌లో 4.8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది.

## ప్రపంచకప్ హాకీ విజేత ఆస్ట్రేలియా

న్యూఢిల్లీలోని ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో జరిగిన ప్రపంచకప్ హాకీ చాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఈ జట్టు 2–1 తేడాతో డిఫెండింగ్ చాంపియన్ జర్మనీని ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. 1986 లండన్ ప్రపంచకప్‌లో చివరిసారి ట్రోఫీని సాధించిన ఆస్ట్రేలియా, గత రెండు పర్యాయాలు ఫైనల్ చేరినప్పటికీ జర్మనీ చేతిలో పరాజయాలను చవిచూసింది. 2002, 2006 సంవత్సరాల్లో మాదిరిగానే ఈసారి కూడా ఈ రెండు జట్లు ఫైనల్ చేరగా, విజయాల హ్యాట్రిక్‌తో రికార్డు సృష్టించాలని జర్మనీ తహతహలాడింది. మొత్తం 12 జట్టు ఢీకొన్న ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ అట్టడుగున ఉండగా, భారత్‌కు ఎనిమిదో స్థానం దక్కింది.

**గత చాంపియన్ జట్లు:**

1971–పాకిస్థాన్, 1973–నెదర్లాండ్స్, 1975–భారత్, 1978–పాకిస్థాన్, 1982–పాకిస్థాన్, 1986–ఆస్ట్రేలియా, 1990–నెదర్లాండ్స్, 1994–పాకిస్థాన్, 1998–నెదర్లాండ్స్, 2002–జర్మనీ, 2004–జర్మనీ, 2010–ఆస్ట్రేలియా.

## ముంబైకే రంజీ టైటిల్

రంజీ ట్రోఫీలో తమకు ఎదురులేదని డిఫెండింగ్ చాంపియన్ ముంబై మరోసారి నిరూపించుకుంది. దాదాపుగా ఓటమి ఖాయమనుకున్న మ్యాచ్‌లో బౌలర్లు తమ అనుభవాన్ని రంగరించి జట్టుకు విజయాన్ని అందించారు. ఫలితంగా ముంబై 39వ సారి రంజీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అత్యంత నాటకీయ పరిణామాల మధ్య ముగిసిన ఫైనల్లో ముంబై ఆరు పరుగుల తేడాతో కర్ణాటకపై విజయం సాధించింది. రసవత్తరంగా సాగిన ఈ మ్యాచ్‌లో కర్ణాటక బ్యాట్స్‌మెన్ అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించారు. చివరకు స్వల్ప తేడాతో మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. టైటిల్ విజేతకు రూ. రెండు కోట్ల ప్రైజ్‌మనీ లభించింది. అలాగే ముంబై జట్టు సభ్యులకు, సహాయక సిబ్బందికి ఒక్కొక్కరికి రూ. లక్ష నగదు పురస్కారాన్ని ముంబై క్రికెట్ సంఘం (ఎంసీఏ) ప్రకటించింది.

# రోదసీ రంగం

## సూర్యుడిపై పరిశోధనకు ఎస్‌డీవో

సూర్యుడిపై పరిశోధనల కోసం అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ (ఎస్‌డీవో) ఉపగ్రహాన్ని ప్రయోగించింది. అట్లాస్–5 రాకెట్ ద్వారా ఫ్లోరిడా నుంచి ఈ ప్రయోగం జరిగింది. మునుపెన్నడూ లేని విధంగా సూర్యుడిపై ఎస్‌డీవో పూర్తిస్థాయిలో పరిశోధనలు జరుపుతుంది. ప్రచండ భానుడిలోపల జరుగుతున్న మార్పులు, దాని ఉపరితలం, బాహ్యవలయం (కరోనా)లపై ప్రధానంగా దృష్టిసారిస్తుంది. ఈ ఉపగ్రహం ఐదేళ్లపాటు పనిచేస్తుంది. సూర్యుడికి సంబంధించి అత్యంత స్పష్టమైన చిత్రాలను అందిస్తుంది. అయస్కాంత క్షేత్రాలపై కచ్చితమైన లెక్కలు కడుతుంది. సౌరవాయువులు, కరోనా నుంచి పదార్థాలు విడుదల కావడం వంటి విపత్కర పరిస్థితులపై అధ్యయనం చేస్తుంది. వీటివల్ల సౌరతుపాన్లపై విలువైన సమాచారం లభ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. సౌరతుపాన్ల వల్ల ఉపగ్రహాలు, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని వ్యోమగాములు, భూమి మీదున్న ఎలక్ట్రానిక్ ఇతర పరికరాలపై పెను ప్రభావం పడుతుంది.

## భారత తొలి మానవరహిత అంతరిక్ష యాత్ర

భారత్ తన తొలి మానవసహిత అంతరిక్ష యాత్రను 2013లో చేపట్టే అవకాశం ఉంది. రష్యా వ్యోమనౌక ద్వారా ఇద్దరు భారత వ్యోమగాముల్ని రోదసిలోకి పంపనుంది. ఇందుకోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సోయజ్ వ్యోమనౌక సమీకరణకు నిధులు సమకూర్చనుంది. రష్యాకు చెందిన కమాండర్ ద్వారా వ్యోమగాములకు ఇందులో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ యాత్రకు రష్యా వ్యోమగామి నేతృత్వం వహిస్తారు. మానవసహిత అంతరిక్ష యాత్రలకు సంబంధించి పరస్పరం సహకరించుకునేందుకు 2008లో భారత్ రష్యాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని కింద తొలుత భారత వ్యోమగాములను రష్యా రోదసి నౌకలో అంతరిక్షంలోకి తీసుకెళతారు. 2015లో భారత్ సోయజ్

SREE MEDIA & COMMUNICATIONS

డిజైన్లలో మార్పులు చేసి దేశీయ వ్యోమనౌకను సిద్ధం చేసుకుంటుంది. లోగడ 1984 ఏప్రిల్ 2న భారత్‌కు చెందిన రాకెట్ కేంద్రానికి పయనమయ్యారు. ఆయన 8 రోజుల పాటు అంతరిక్షంలో ఉన్నారు.

**సోయజ్:**

- సోయజ్ అంటే రష్యా భాషలో 'సంగమం' అని అర్థం. ఈ వ్యోమనౌక 1967 నుంచి వినియోగంలో ఉంది.
- ప్రస్తుతం దీన్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు నరకులు వ్యోమగాములను రవాణా చేసేందుకు ఉపయోగిస్తున్నారు.
- లోగడ సోయాజ్ - టి రకాన్ని వాడేవారు. దీన్ని మరింత అధునికీకరించి సోయజ్-టిఎం రకాన్ని తయారుచేశారు. ఇందులో ముగ్గురు వ్యోమగాములు ప్రయాణించవచ్చు.
- సోయజ్-టిఎంలో డాకింగ్ కోసం కొత్తగా అత్యాధునిక రేడియో కమ్యూనికేషన్లు, అత్యవసర, ఇంటిగ్రేటెడ్ పారాచూట్/ల్యాండింగ్ ఇంజిన్ వ్యవస్థను అమర్చారు. మరింత పటిష్టమైన లోహాన్ని వాడారు. భూమికి తిరిగొచ్చే సమయంలో ఉద్భవించే తట్టుకునేందుకు వాడిన ఉష్ణరక్షణ కవచం కోసం తేలికపాటి లోహాన్ని రూపొందించారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఎప్పుడూ ఒక సోయజ్ సిద్ధంగా ఉంటుంది. ఏదైనా అనుకోని విపత్తు తలెత్తిన సమయంలో భూమికి అత్యవసరంగా తిరిగిచ్చేందుకు దీన్ని వాడుతారు.

### చంద్రుడిపై అతిపెద్ద బిలం

జాబిలిపై బిలాల గురించి శాస్త్రవేత్తలు మరో స్పష్టమైన అంశాన్ని గుర్తించారు. చంద్రుడిపై ఓ అతిపెద్ద, లోతైన బిలం ఉన్నట్లు తెలిపారు. ఇది 2,400 కిలోమీటర్ల పొడవు, తొమ్మిది కిలోమీటర్ల లోతున్నట్లు వెల్లడించారు. భారత తొలి మానవ రహిత చంద్రనౌక చంద్రయాన్-1లో అమెరికా అంతరిక్ష కేంద్రం (నాసా) అమర్చిన మూన్ మినరాలజీ మ్యాపర్(ఎం3) అనే పరికరం పంపిన సమాచారంతో ఈ విషయం వెల్లడైంది.

### నింగికెగసిన నాసా ఉపగ్రహం

భూమిపైన తుఫాన్లు సహా ఇతర వాతావరణ మార్పులను ఎప్పటికప్పుడు తెలియజేసే 'గోస్-పీ' అనే అత్యాధునిక ఉపగ్రహాన్ని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) ఫ్లోరిడాలోని కేప్ కెనవరాల్ ప్రయోగ కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించింది. జియోస్టేషనరీ ఆపరేషనల్ ఎన్విరాన్మెంటల్ శాటిలైట్ పీ(గోస్-పీ)గా పిలిచే ఈ ఉపగ్రహాన్ని డెల్టా-4 రాకెట్ ద్వారా నింగిలోకి పంపింది.

### ఏటీవీ ప్రయోగం సక్సెస్

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తొలిసారిగా గాలిలోని ఆక్సిజన్‌ను స్వీకరించి నడిచే ఒక రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగిం చింది. ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వెహికల్ (ఏటీవీ) డెవలప్‌మెంట్ ఆపరేషన్-1 (డీఓ-1) సౌండింగ్ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని సౌండింగ్ రాకెట్‌లాంచ్ కాంప్లెక్స్ నుంచి ప్రయోగించారు. 10.3 మీటర్ల పొడవు, 3,050 కిలోల బరువున్న ఈ రాకెట్ రెండు నిమిషాల వ్యవధిలో 46 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్ళింది. వాతావరణాన్ని శాస్త్రీయంగా పరిశోధించేందుకు ఇస్రో ఏటీవీకి రూపకల్పన చేసింది. ఎయిర్ బ్రీతింగ్ ప్రొపల్షన్ సిస్టమ్ పేరుతో గాలిలోని ఆక్సిజన్‌ను పీల్చుకోంటూ స్క్రామ్ జెట్ ఇంజన్లు రాకెట్‌ను సమర్థవంతంగా అంతరిక్షంలోకి చేర్చాయి. ఇలాంటి రెండు ఇంజన్ల సాయంతో ఎలాంటి ఒడిదుడుకులకు లోనుకాకుండా వెళ్లగలిగిన సామర్థ్యం ఈ రాకెట్‌కు ఉందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇస్రో చరిత్రలో ఇంతటి భారీ సౌండింగ్ రాకెట్‌ను ప్రయోగించడం ఇదే ప్రథమం. ఇలాంటి అత్యాధునిక స్క్రామ్ జెట్, రామ్‌జెట్ ఇంజన్లతో కూడిన రాకెట్లను ఈ ఏడాది మరో 10 ప్రయోగించనున్నారు.

### ఇస్రోకు కాన్పూర్ ఐఐటీ నానో ఉపగ్రహం

కాన్పూర్ ఐఐటి విద్యార్థులు, బోధన సిబ్బంది తయారు చేసిన సూక్ష్మ (నానో) ఉపగ్రహం జుగ్నూను భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు అందజేశారు. ఐఐటి రజతోత్సవవేడుకల్లో రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ సమక్షంలో దీన్ని ఇస్రోకు స్వాధీనం చేశారు. జుగ్నూ రూపకర్తలను ఆమో అభినందించారు. మూడు కేజీల బరువున్న జుగ్నూ పొడవు ఒక అడుగు, వెడల్పు పది సెంటిమీటర్లు. దీన్ని శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్వీ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెడతారు. ఇది ఏడాది పాటు అంతరిక్షంలో ఉండి అత్యధిక స్పష్టత గల ఫోటోలను ఇస్రోకు పంపుతుంది. ఇవి కరువు నివారణకు దోహదపడతాయి. ఇస్రో నానో ఉపగ్రహ నిర్మాణం కోసం 2008లోకాన్పూర్ ఐఐటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.

## డిఫెన్స్ న్యూస్

### మానవరహిత జలాంతర్గామి

సముద్ర గర్భంలో దాగిన అపార వనరులు, జీవరాసుల అన్వేషణకు భారత శాస్త్రవేత్తలు మానవ రహిత జలాంతర్గామిని ఆవిష్కరించారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ ఘనత సాధించిన ఏడో దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. రోబో మాదిరిగా పనిచేసే ఈ పరికరాన్ని 'అటానమస్ అండర్ వాటర్ వెహికిల్-150' (ఏయూవీ) అని వ్యవహరిస్తున్నారు. కొచ్చిన్ సమీపంలోని ఇడుక్కి నదిలో ఏయూవీకి నిర్వహించిన సామర్థ్య పరీక్షలు విజయవం తమయ్యాయి. దుర్గాపూర్‌లోని కేంద్రీయ మెకానికల్ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థకు అనుబంధంగా ఉన్న భారత శాస్త్ర పారిశ్రామిక పరిశోధన మండలి శాస్త్రవేత్తలు ఆరేళ్ళపాటు శ్రమించి దీన్ని రూపొందించారు. ఖరగ్‌పూర్ ఐఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చింది. సాగరంలో ఉష్ణోగ్రత, లోతు, జీవరాసులు, వృక్ష సంపద, ఖనిజాల వివరాలను అందించటంతోపాటు ఛాయాచిత్రాలను కూడా తీస్తుంది. తీరంలో సహజవాయువు వివరాలను సేకరిస్తుంది. శత్రు జలాంతర్గాముల జాడను పసిగడుతుంది. తీర ప్రాంతాలను కంటికి రెప్పలా కాపాడుతుంది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 6 కోట్ల 80 లక్షలు వెచ్చించారు. తన మార్గానికి ఏదైనా అడ్డువస్తే దిశను మార్చుకోవటం ఏయూవీ ప్రత్యేకత.

SREE MEDIA & COMMUNICATIONS

### నిర్భయ్ క్రూయిజ్ క్షిపణ

కొత్తగా తయారు చేయనున్న 'నిర్భయ్' క్రూయిజ్ క్షిపణి కోసం పీడన వ్యవస్థను రూపొందించినట్లు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అధ్యక్షుడు వీకే సారస్వత్ తెలిపారు. 800 కి.మీ. దూరంలోని లక్ష్యాలను చేధించే నిర్భయ్ క్షిపణి రూపకల్పనలో భాగంగా పీడన వ్యవస్థ తయారీని పూర్తి చేశారు. "క్షిపణి వ్యవస్థ అభివృద్ధి ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం పీడన వ్యవస్థ తయారీని పూర్తి చేశారు. ఇంకా దాన్ని కలపలేదు.

### వాయు శక్తి విన్యాసాలు

ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో భారత వాయుసేన వాయు శక్తి పేరుతో నిర్వహించిన వైమానిక దాడుల విన్యాసాల్లో ధ్రువ్ హెలికాప్టర్ల అబ్బురపరిచే విన్యాసాలు చేసింది. నిప్పులు కురిపిస్తున్న ఐఎల్-76 రవాణా విమానం పగలే కాకుండా రాత్రికూడా లక్ష్యాలపై కచ్చితత్వంతో దాడిచేసే విన్యాసాలను పలు యుద్ధ విమానాలు ఇందులో ప్రదర్శించాయి. రాష్ట్రపతి ప్రతిభాపాటిల్, రక్షణ మంత్రి ఏకే ఆంటోనీలు ఈ విన్యాసాలను వీక్షించారు.

### క్షిపణిని నేలకూల్చిన లేజర్ ఆయుధం

అత్యంత శక్తిమంతమైన లేజర్ ఆయుధాన్ని అమెరికా పరీక్షించింది. ఇది విజయవంతంగా ఒక బాలిస్టిక్ క్షిపణిని నేలకూల్చింది. ఈ తరహా పరీక్ష జరగడం ప్రపంచంలోనే ఇది మొదటిసారని అమెరికా రక్షణశాఖ పేర్కొంది. మధ్య కాలిఫోర్నియాలోని వెంచురా తీరం సమీపంలో ఈ పరీక్ష జరిగింది. ఇది శత్రువుల క్షిపణులను నేలకూల్చే సామర్థ్యాన్ని ప్రదర్శించిందని అధికారులు తెలిపారు. బోయింగ్ సంస్థ తయారు చేసిన ప్రత్యేక విమానంలో అమర్చిన ఈ లేజర్ ఆయుధం గగనతలం నుంచి శత్రువుల క్షిపణిని గుర్తించి, శక్తివంతమైన లేజర్ కిరణాలను విడుదల చేసి, నేలకూలుస్తుంది. విస్ఫోట నియంత్రణ వ్యవస్థను లాక్‌హీడ్ మార్టిన్ అందిస్తుంది.

## ఆర్థికరంగం

### సెన్సెక్స్‌కు పాతికేళ్లు

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ 'సెన్సెక్స్' సిల్వర్ జూబ్లీ ఇయర్‌లో అడుగుపెట్టింది. 30 స్క్రిప్ట్స్‌తో రూపొందిన ఈ ఇండెక్స్ దేశీయ స్టాక్ మార్కెట్లకు ప్రామాణికంగా నిలుస్తుంది. 1978-79ని బేస్ ఇయర్‌గా చేసుకుని జనవరి 2, 1986లో సెన్సెక్స్‌ను ప్రవేశపెట్టారు. తొలిరోజు సెన్సెక్స్ 549 పాయింట్ల వద్ద ముగిసింది.

### సేవల వాణిజ్యం

మనదేశానికి చెందిన భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) జరిపిన అధ్యయనం ప్రకారం అమెరికా, ఇండియా మధ్య వేగంగా పెరుగుతున్న సేవల వాణిజ్యం 2015 నాటికి 150 బిలియన్ డాలర్ల మేరకు పెరుగుతుంది. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం నెలకొన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య సేవల వాణిజ్యం స్థిరంగా కొనసాగింది. అమెరికాకు ఎగుమతి చేసే వస్తువుల్లో వైవిధ్యాన్ని పాటించాలని సిఐఐ నివేదిక వెల్లడించింది. ఆర్థిక, వినోదం, ఆరోగ్య సంబంధ సేవలు తదితర రంగాలకు ఎగుమతులను విస్తరించాలని కోరింది.

### మనదేశపు అతిపెద్ద దిగుమతిదారు యుఏఈ

2008-09 సంవత్సరంలో మనదేశపు అతిపెద్ద దిగుమతిదారు దేశంగా అమెరికా బదులుగా యుఎఇ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) అవతరించింది. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్ అయిన అమెరికాలో మన దేశంలో తయారైన వస్తువులకు డిమాండ్ తగ్గింది. 2009-10లో మొదటి ఆరు నెలల కాలంలో అమెరికాకు మనదేశం నుంచి ఎగుమతులు 18.7 శాతం తగ్గి, 10.44 బిలియన్ డాలర్లకు మాత్రమే పరిమితమయ్యాయి. అయితే అంతకు క్రితం ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో ఈ ఎగుమతుల విలువ 12.84 బిలియన్ డాలర్లు కావటం విశేషం. 2007-08 వరకు అమెరికాకు మనదేశం అత్యధికంగా వస్తువులు, సేవలను ఎగుమతి చేసేది. అయితే అమెరికా స్థానాన్ని యుఎఇ ఆక్రమించింది. దీనికి ప్రధాన కారణంగా విలువైన రాళ్లు, బంగారం వాణిజ్యంలో వచ్చిన మార్పు 2008లో మనదేశపు బంగారు అభరణాల ఎగుమతిదార్లకు ప్రయోజనాలను అమెరికా ఉపసంహరించుకుంది. దీంతో భారతీయ వజ్రాలకు దుబాయి ఒక ప్రధాన వాణిజ్య కేంద్రంగా అవతరించింది. దీంతో యుఎఇకి ఆభరణాల ఎగుమతులు రెట్టింపై, 10 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అదే సమయంలో అమెరికాకు ఎగుమతులు ఐదు బిలియన్ డాలర్లకు తగ్గాయి. సంప్రదాయకంగా మనదేశంలో బంగారు ఆభరణాలను ఈ రెండు దేశాలకు అత్యధికంగా ఎగుమతి చేస్తోంది.

### ఎస్‌బిఐలో ఇండోర్ బ్యాంక్ విలీనం ప్రక్రియ

దేశంలో అతి పెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియా (ఎస్‌బిఐ)లో అనుబంధ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ విలీనం ప్రక్రియ ప్రారంభమైంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌కు చెందిన ప్రతి వంద షేర్లకు బదులుగా 34 ఎస్‌బిఐ షేర్లను జారీ చేయడానికి అంగీకరించడంతో పాటు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌కు చెందిన మైనార్టీ వాటాదారులకు పది రూపాయల ముఖ విలువ గల లక్షా 16వేలకు పైగా షేర్లను జారీ చేయడానికి అంగీకరించినట్లు ఎస్‌బిఐ బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి (బిఎస్ఇ)కి తెలియజేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్ విలీనం జరుగుతుందని ఎస్‌బిఐ చైర్మన్ ఒపిబట్ తెలిపారు.

2008 ఆగస్టులో ఎస్‌బిఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్రను విలీనం చేసుకున్న తర్వాత జరుగుతున్న రెండో విలీనం ఇది. ఈ విలీనం తర్వాత ఎస్‌బిఐకి మరో అయిదు అనుబంధ బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాల, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మిగిలి ఉంటాయి. వీటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్కూర్‌లు స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్ అయిన బ్యాంకులు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్‌లో ఎస్‌బిఐకి 98 శాతం వాటా ఉంది. 2008-09 ఆర్థిక సంవత్సరంలో ఈ బ్యాంక్ 279 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది. ఎస్‌బిఐ, ఫ్రాన్స్‌కు చెందిన సోసియేట్ జనరల్ జాయింట్‌వెంచర్ అయిన ఎస్‌బిఐ కస్టోడియల్ సర్వీసెస్ కార్యకలాపాలను ప్రారంభించినట్లు కూడా బ్యాంక్ బిఎస్ఇకి తెలిజేసింది.

SREE MEDIA & COMMUNICATIONS

## సైన్స్ అండ్ టెక్నాలజీ

### భూమ్యాకర్షణ పటం సిద్ధం

భూమికి అకర్షణశక్తి (గురుత్వాకర్షణ) ఉందని న్యూటన్ మహాశయుడు ఎప్పుడో గుర్తించినా ఈ శక్తి భూమి అంతటా ఒకే విధంగా ఉంటుందా, వేర్వేరుగా ఉంటుందా అన్న వివరాలు తెలియవు. ఈ లోటును యూరోపియన్ అంతరిక్ష కేంద్రం తీర్చింది. ఈ సంస్థ ఈ ఏడాది మార్చిలో ప్రయోగించిన 'జీవో సీఈ ప్రోబ్' అందించిన సమాచారం ఆధారంగా భూమి గురుత్వాకర్షణ క్షేత్రానికి సంబంధించిన మెట్టమొదటి పటం తయారైంది. గురుత్వాకర్షణ శక్తి భూమ్మీద అంతటా ఒకే విధంగా ఉండకపోవచ్చన్న అంచనాలను ఈ పటం నిజం చేసింది. ఈ సమాచారం వల్ల అగ్నిపర్వతాలు సంభవించే ప్రాంతాలు, వరదలు పోటెత్తే ప్రాంతాలను గుర్తించే అవకాశం లభిస్తుంది.

### మంచుయుగపు మనిషి జన్యుపటం సిద్ధం

నాలుగువేల సంవత్సరాల క్రితం ముంచుయుగపు చివరి రోజుల్లో జీవించిన ఒక పురాతన ఎస్కిమో జన్యుపటాన్ని తొలిసారిగా శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. ఈ ఎస్కిమో ఆర్కిటిక్, అట్లాంటిక్ మహాసముద్రాల మధ్య ఉన్న ప్రాంతంలో జీవించినట్లు వారు చెబుతున్నారు. వీరు తొలి ఎస్కిమో జాతికి చెందిన వారు. వీరిని సక్కాకులుగా వ్యవహరిస్తారు. వీరు ధ్రువపు జింకలను వేటాడేవారు. ఈ జాతికి చెందిన  ఒక వ్యక్తి వెంట్రుకలు గ్రీన్‌ల్యాండ్‌లోని మంచు ఫలకాల్లో 1986లో లభించాయి. వీటిలోని డీఎన్ఏను అధ్యయనం చేయడం ద్వారా చర్మం రంగు, వెంట్రుకల మందం వంటి వివరాలు వెల్లడయ్యాయి. ఆధునిక మానవుడి జన్యుపటంతో ఈ సక్కాకుల జన్యువులను సరిపోల్చవచ్చని పరిశోధనకు నాయకత్వం వహించిన విల్లర్స్‌లెవ్ తెలిపారు. "ఈ వ్యక్తికి గోధుమ రంగు కళ్ళు అదే రంగు వెంట్రుకలు, కొద్దిగా బట్టతల ఉన్నట్లు వెల్లడైంది. చిన్న వయస్సులోనే అతడు చనిపోయినట్లు తేలింది". అతడి బ్లడ్ గ్రూప్‌ను ఎ పాజిటివ్‌గా గుర్తించారు. ఈ వ్యక్తికి ఐనుక్ అని పేరు పెట్టారు.

### ప్రపంచంలో అతి చిన్న ట్రాన్సిస్టర్ తయారీ

అత్యంత సూక్ష్మమైన ట్రాన్సిస్టర్ తయారీలో అమెరికా, దక్షిణకొరియా శాస్త్రవేత్తలు విజయం సాధించారు. కేవలం ఆరు అణువులంత పరిమాణం మాత్రమే ఉండే ఈ ట్రాన్సిస్టర్ ప్రపంచంలోనే అత్యంత చిన్న ట్రాన్సిస్టర్‌గా గుర్తింపు పొందింది. దీనిని మాలిక్యులర్ ట్రాన్సిస్టర్‌గా పిలుస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ ఉపకరణాలకు ఈ ట్రాన్సిస్టర్లే గుండెకాయల్లాంటివి. రెండు బంగారు ఎలక్ట్రోడుల మధ్య ఒక కార్బన్ పరమాణువు నుంచి ఈ ట్రాన్సిస్టర్‌ను రూపొందించడం వైజ్ఞానిక అద్భుతం కావచ్చు కానీ దాని వల్ల శాస్త్రీయప్రయోజనాలు మాత్రం తక్కువే. ప్రస్తుతం ఉన్న అతి చిన్న ట్రాన్సిస్టర్ల పరిమాణం 45 నానోమీటర్లు. కొన్ని ప్రయోగశాలల్లో ప్రత్యేకంగా ఇంతకన్నా చిన్న ట్రానిస్టర్లను కూడా ఉపయోగిస్తున్నారు. ఇంత ట్రానిస్టర్లను తయారుచేయడం కంటే వాటి అప్లికేషన్లను రూపొందించడమే చాలా క్లిష్టమని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టాండర్డ్స్ అండ్ టెక్నాలజీ తెలిపింది.

## అంతర్జాతీయ పరిణామాలు

### భారత్ - బంగ్లాదేశ్ సంయుక్త నదీ సంఘం

తీస్తా నది జలాల పంపకానికి సంబంధించి సంయుక్త నదీ సంఘం(జాయింట్ రివర్ కమిషన్–జేఆర్‌సీ) 37న సమావేశం మార్చి 20, 2010న న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో తీస్తా నదీ జలాల పంపకంపై ఇరుదేశాలు ఒక ఒప్పందానికి వచ్చాయి. భారత్, బంగ్లా జల వనరుల మంత్రులు పవన్ కుమార్ బన్సాల్, రమేష్ చంద్రసేన్‌తోపాటు త్రిపుర రాష్ట్ర ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్–బంగ్లాదేశ్‌ల మధ్య నదీ జలాల పంపకంపై ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణకు 1972 నుంచి సంయుక్త నదీ సంఘం (జేఆర్‌సీ) పనిచేస్తుంది. త్రిపురలో ప్రవహించే ఫెని, మను, ఖోవై గుమై నదీ జలాలపై చర్చలు జరిగాయి. తాగునీటి సరఫరా, ఎత్తిపోతల పథకాలు, తీర సంరక్షణ, వరద నివారణ చర్యలు, 1996 నాటి గంగానదీ జలాల ఒప్పందం వంటి అంశాలపై అవగాహనకు వచ్చాయి. నదీ జలాలను అనుసంధానం చేసే తిపాయ్‌ముఖ్ ఒప్పందంపై భారత సహకారానికి బంగ్లాదేశ్ హర్షం ప్రకటించింది.

### జన్యుమార్పిడి బంగాళదుంపకు ఐరోపా కమిషన్ అనుమతి

ఐరోపా సమాఖ్య దేశాల్లో జన్యుమార్పిడి బంగాళ దుంప సాగుకు ఎట్టకేలకు ఐరోపా కమిషన్ అనుమతించింది. అయితే మనుషుల ఆహారపు వినియోగానికి దీన్ని ఉత్పత్తి చేయడానికి వీల్లేదు. కేవలం జంతువుల ఆహారానికి, పారిశ్రామికంగా గంజిపొడి (స్టార్చ్) ఉత్పత్తికి మాత్రమే సాగు చేయాల్సి ఉంటుంది. జన్యుపరంగా మార్పులు చేసిన ఆమ్‌ఫ్లోరా రకం బంగాళదుంప సాగుకు బీఏఎస్ఎఫ్ ప్లాంట్‌సైన్స్ 13 ఏళ్ళక్రితం దరఖాస్తు చేసుకుంది. ఇది జర్మనీకి చెందిన రసాయనాల సంస్థ బీఎస్ఎఫ్‌లో ఓ అనుబంధ సంస్థ. ఎట్టకేలకు ఐరోపా కమిషన్ సానుకూలంగా స్పందించడంతో స్వీడన్ అధికారికంగా అనుమతి ఇస్తుంది. జన్యుమార్పిడి పంటలకు ఇది రెండో అనుమతి. ఇంతకు ముందు 1998లో మోన్‌శాంటో అభివృద్ధి చేసిన ఎంఓఎన్ 810 రకపు మొక్కజొన్నకు ఐరోపా కమిషన్ అనుమతిచ్చింది.

### రెండు టైమ్‌జోన్లను రద్దుచేసిన రష్యా

దేశంలోని పదకొండు టైమ్ జోన్లలో రెండింటిని రష్యా ప్రభుత్వం రద్దు చేసింది. దేశ ఆర్థిక సమైక్యతను పెంపొందించడంలో భాగంగా అధ్యక్షుడు దిమిత్రి మెద్వదెవ్ చొరవ మేరకు రష్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ఫలితంగా మాస్కో గడియారాలు ఒక గంట ముందుకు మారాయి. పగటి వెలుతురును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఈ మార్పు చేపట్టారు. పశ్చిమ బాల్టిక్ ప్రాంతం నుంచి తూర్పున అమెరికాలోని అలాస్కాకు చేరువగా ఉన్న పెట్రోపావ్లోవ్‌స్క్ కామ్‌చాత్‌స్కీ వరకు విస్తరించినందుకు రష్యాలో పదకొండు టైమ్‌జోన్లు ఉన్నాయి.

### అమెరికాతో భారతీయ ఆసుపత్రుల ఒప్పందాలు

భారత్‌కు చెందిన అపోలో, ఫోర్టిస్ హాస్పిటల్, మాక్స్ హెల్త్‌కేర్ వంటి ప్రముఖ హాస్పిటల్ చెయిన్లు అమెరికా కార్పొరేట్లతో ఇటీవల

SREE MEDIA & COMMUNICATIONS

ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారత్‌లో తక్కువ ధరకే లభించే నాణ్యమైన వైద్యసేవలు పొందడానికి అమెరికా నుంచి పెద్దసంఖ్యలో పేషెంట్లు ఇండియాకు రావడానికి ఈ ఒప్పందాలు దోహదపడతాయి. మూడు అమెరికన్ కంపెనీలతో అగ్రిమెంట్లు కుదుర్చుకున్నామని ఫోర్టిస్, అపోలో హాస్పిటల్స్ పేర్కొన్నాయి. ఒప్పందాలు కుదిరిన నాటి నుంచి నేటివరకు 20 మంది పేషెంట్లకు చికిత్స అందించామని ఫోర్టిస్ తెలిపింది. ఒప్పందాల తర్వాత తమ వద్దకు వచ్చే అమెరికా పేషంట్ల సంఖ్య రెట్టింపైందని అపోలో పేర్కొంది. అమెరికాతో పోలిస్తే భారత్‌లో చికిత్సకయ్యే ఖర్చు పదోవంతే. ఉదాహరణకు మోకాలి రిప్లేస్‌మెంట్ చికిత్సకు అమెరికాలో దాదాపు రూ. 15 లక్షలు ఖర్చవుతుంది. భారత్‌లో ఫైవ్‌స్టార్ హాస్పిటల్స్‌లో సైతం ఇందుకు రూ. 2.50 లక్షలు మించదు. రానుపోను విమాన చార్జీలతో కలిపి చూసినా, అమెరికా కంటే ఇండియాలో చికిత్స ఖర్చు 60 శాతం తక్కువ. దీంతో, పలు దేశాల నుంచి ముఖ్యంగా అమెరికా నుంచి రోగులు భారత్‌కు తరలివస్తున్నారు.

దక్షిణాసియాలో సింగపూర్, థాయ్‌లాండ్ వంటి దేశాలు సైతం ఫారిన్ పేషంట్లను ఆకర్షిస్తున్నాయి. అమెరికన్ కార్పోరేట్లతో తాజాగా కుదుర్చుకున్న ఒప్పందాలతో భారత్‌కు లబ్ధి చేకూరుతుంది. శస్త్రచికిత్సల్లో విజయాల రేటు అమెరికాలో 97.5 శాతం ఉండగా, భారతీయ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇది 98.7 శాతంగా ఉంది. ఫారిన్ పేషెంట్లను ఆకర్షించడానికి ఈ గణాంకాలు కూడా దోహదపడుతున్నాయి. 2012 నాటికి భారత్‌లో మెడికల్ టూరిజమ్ పరిమాణం 200 కోట్ల డాలర్లకు పెరుగుతుందని కేంద్ర పర్యాటక శాఖ అంచనా.

## ఆసియా కుబేరుడు లక్ష్మీ మిట్టల్

ఫోర్బ్స్ ప్రపంచ సంపన్నుల జాబితాలో అయిదో స్థానంలో నిల్చిన ఉక్కు దిగ్గజం లక్ష్మీనివాస్ మిట్టల్ తాజాగా బ్రిటన్‌లో అత్యంత సంపన్న ఆసియా దేశస్తుడిగా నంబర్‌వన్ స్థానం దక్కించుకున్నారు. ఉక్కు సంస్థ ఆర్సెలర్ మిట్టల్ చైర్మన్ అయిన ఆయన సంపద విలువ సుమారు 17 బిలియన్ పౌండ్లని అంచనా. ఆసియన్ మీడియా అండ్ మార్కెటింగ్ గ్రూప్‌కి చెందిన ఈస్టర్న్ ఐ మ్యాగజైన్ రూపొందించిన ఆసియన్ సంపన్నుల జాబితా 2010లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. హిందుజా సోదరులు శ్రీచంద్, గోపీచంద్‌లు 8 బిలియన్ పౌండ్ల సంపదతో రెండో స్థానంలో నిలవగా, మైనింగ్ గ్రూప్ వేదాంతా రిసోర్సెస్ అధిపతి అనిల్ అగర్వాల్ (4 బిలియన్ పౌండ్లు) ఆ తర్వాత స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో పాకిస్తాన్ ప్రవాసీయుడు బెస్ట్‌వేస్ హోల్డింగ్స్ చైర్మన్ అన్వర్ పర్వేజ్ (715 మిలియన్ పౌండ్లు) కపారో గ్రూప్‌నకు చెందిన లార్డ్ స్వరాజ్ పాల్ (510 మిలియన్ పౌండ్లు) ఉన్నారు. లండన్‌లోని సొఫిటెల్ హోటల్లో జరిగిన సంపన్నుల జాబితా విడుదల కార్యక్రమం సందర్భంగా హిందుజా సోదరులకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం చేశారు. వివిధ రంగాల్లో వారు చేసిన కృషికి ఈ పురస్కారాన్ని అందించారు. యూరోపియన్ స్టీల్ దిగ్గజం ఆర్సెలర్‌ను టేకోవర్ చేయడం పారిశ్రామికవేత్తగా మిట్టల్ ప్రతిభను మరోసారి చాటిచెప్పిందని ఈ సందర్భంగా జాబితాలో పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభం పరిస్థితుల నేపథ్యంలో మిట్టల్ కంపెనీల విలువ కాస్త తగ్గినప్పటికీ ఆయన భవిష్యత్తులో మరింతగా పుంజుకోగలరని అంచనా.

## 'విద్యా హక్కు' దేశాల సరసన భారత్

విద్యను హక్కుగా గుర్తించిన దేశాల జాబితాలో భారత్ చేరింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి రావడంతో ఉచిత విద్య అందించడానికి చట్టాలు చేసిన సుమారు 135 దేశాల సరసన భారత్ చేరిందని యునెస్కోకు చెందిన 'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ గ్లోబల్ మానిటరింగ్ రిపోర్టు-2010' స్పష్టంచేసింది. చట్టాలు చేసినప్పటికీ కొన్ని దేశాల్లో ప్రాథమిక విద్యకు ఫీజులు వసూలుచేస్తున్నారని తెలిపింది. కేవలం 13 దేశాలే పూర్తిగా ఉచిత ప్రాథమిక విద్యను అందిస్తున్నామని 2005 నాటి ప్రపంచ బ్యాంకు సర్వేను నివేదిక ఉటంకించింది. భారత్‌లో విద్యా హక్కు చట్టం అమలును ఐరాస స్వాగతించింది. ఈ చర్య భారత్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుందని యునిసెఫ్, యునెస్కో, ఐఎల్‌వో ప్రశంసించాయి.

## ప్రపంచంలోనే సుదీర్ఘ వలస పక్షులు

సాధారణంగా ఈ భూమి మీద పుట్టిన జీవులన్నింటికీ వలస వెళ్లే గుణం ఉంటుంది. అయితే స్టెర్నా ప్యారడైసియా అనే పక్షి ఏకంగా 71 వేల కిలోమీటర్ల సుదీర్ఘ దూరం వలస వెళుతోంది. దాదాపు ఉత్తర ధృవం నుంచి దక్షిణ ధృవం వరకు ప్రయాణిస్తుంది. ఈ పక్షి జీవిత కాలం 30 సంవత్సరాలు కాగా, జీవిత కాలంలో సగటున ఎగిరే దూరం 24 లక్షల కిలోమీటర్లు. ఇది మూడుసార్లు చంద్రుని దగ్గరికి వెళ్లిరావడంతో సమానం.

## అతి పెద్ద న్యూస్‌పేపర్ మార్కెట్‌గా భారత్

న్యూస్‌పేపర్లు, న్యూస్ పబ్లిషర్లకు సంబంధించిన ప్రపంచ సంస్థ వాన్-ఇఫ్రా అధ్యయనం ప్రకారం, ప్రపంచంలో అతిపెద్ద న్యూస్‌పేపర్ మార్కెట్‌గా భారత్ అవతరించింది. దేశంలో రోజు 10.7 కోట్ల దినపత్రికలు అమ్ముడవుతున్నాయి. భారత్, చైనా, జపాన్ దేశాల్లోనే ప్రపంచంలో 60 శాతం దినపత్రికల అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ వివరాలను గత ఏడాది డిసెంబర్ 2వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ న్యూస్‌పేపర్ కాంగ్రెస్ సమావేశంలో వెల్లడించారు. ప్రపంచ దిన పత్రికల అమ్మకాలలో అమెరికాకు కేవలం 14 శాతం మాత్రమే వాటా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజు 190 కోట్ల మంది పేపర్‌ను చదువుతున్నారు. ఇది ప్రపంచ జనాభాలో 34 శాతానికి సమానం. ప్రపంచ జనాభాలో 24% మంది మాత్రమే ఇంటర్నెట్‌ను వినియోగిస్తున్నారు. 2008లో న్యూస్‌పేపర్ సర్క్యులేషన్ 1.8 శాతం పెరగ్గా, గత ఐదేళ్లలో దాదాపు 9శాతం వృద్ధి చెందింది. ఆఫ్రికా, ఆసియా, లాటిన్, అమెరికా దేశాల్లో స్థిరమైన వృద్ధి కొనసాగగా, అమెరికా, యూరోపియన్ యూనియన్‌లలో వృద్ధి మందగించింది. వంద దేశాల్లో న్యూస్‌పేపర్ సర్క్యులేషన్ పెరిగిందని అధ్యయనం పేర్కొంది.

## కజక్ పార్లమెంట్‌లో నెహ్రూకు నివాళి

కజకస్థాన్ పార్లమెంట్‌లో నవభారత నిర్మాత జవహర్‌లాల్ నెహ్రూ పేరు మారుమోగింది. నెహ్రూ నిర్ణయాలు సాహసోపేతమని కజకస్థాన్ అధ్యక్షుడు నూర్ సుల్తాన్ నజర్ బయేవ్ శ్లాఘించారు. మధ్య ఆసియా ఆర్థిక పురోగతికి నెహ్రూ విధానాలే కారణమని చెప్పారు. ధైర్యంగా వ్యవహరించేవారి వెంట విజయం నడిచి వస్తుందని, నెహ్రూ ఇందుకు తిరుగులేని ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆర్థిక సంస్కరణలో భారత్, చైనా చూపిన బాటలో తాము నడుస్తున్నట్లు సుల్తాన్ తెలిపారు.

SREE MEDIA & COMMUNICATIONS

# జాతీయ పరిణామాలు

## చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో (రాజ్యసభను మినహాయించి) మహిళలకు 1/3 వంతు స్థానాల్లో కేటాయించే 108వ రాజ్యాంగ సవరణ బిల్లును రాజ్యసభ మార్చి 9, 2010న 2/3 వంతు మెజార్టీతో ఆమోదించింది. ఈ బిల్లును లోక్‌సభ, సగం రాష్ట్రాలు ఆమోదించాల్సి ఉంది. ఈ బిల్లు చట్టంగా మారితే లోక్‌సభలో 543 స్థానాలకు 181, 28 రాష్ట్రాల్లోని 4109 శాసనసభ స్థానాలకు 1370 మహిళలకు కేటాయిస్తారు. ఈ రిజర్వేషన్లు 15 ఏళ్లు అమల్లో ఉంటాయి. సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జేడీ, లోక్ జనశక్తి, బీఎస్పీ వంటి పార్టీలు మినహా ప్రధాన ప్రతిపక్షం బీజేపీ సహా దేశంలోని పార్టీలన్నీ బిల్లును మద్దతు తెలిపాయి. చట్టం అమల్లోకి రావాలంటే రాజ్యాంగంలోని, 239ఎ(ఎ), 331, 333లను సవరించి 330ఎ, 332ఎ, 334ఎ అధికరణాలను కొత్తగా చేర్చుతారు. సెప్టెంబర్ 12, 1996న దేవగౌడ ప్రభుత్వం తొలిసారి మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. తర్వాత 1998, 1999ల్లో ఎన్‌డీఏ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ అనేక ఆటంకాలతో అది అటకెక్కింది. ప్రపంచ మహిళా దినోత్సవం వందేళ్లు పూర్తి చేసుకున్న మరునాడే బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకం.

శాసన వ్యవస్థలో మహిళల భాగస్వామ్యం విషయంలో మనదేశం ప్రస్తుతం 99వ స్థానంలో ఉంది. ప్రస్తుత 15వ లోక్‌సభలో మహిళ సభ్యుల సంఖ్య 59(10.7 శాతం). ఎంతో వెనుకబడిన రువాండాలో ఇది 56.3 శాతం. కాంగ్రెస్ ఎంపీ జయంతీ నటరాజన్ నేతృత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 2008 నాటి బిల్లును యథాతథంగా ఆమోదించాలని చేసిన సిఫార్సుల మేరకు బిల్లు ప్రవేశపెట్టారు. ఇప్పటికే బీహార్, ఒడిశా రాష్ట్రాలు స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం స్థానాలు కేటాయించాయి.

## యాచన ఇక నేరం

భారతదేశంలో భిక్షాటన గతంలో ఒక వృత్తిగా ఉన్న దాఖలాలు కనిపిస్తాయి. మారిన విలువలు, విచ్ఛిన్నమైన పల్లెలతో నగరాలు, పట్టణాలు అడ్డదిడ్డంగా విస్తరించడంతో 'భిక్షాటన' ఒక వ్యాపారంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం భిక్షాటనను రూపుమాపడానికి ప్రభుత్వపరంగా అనేక రకాల ప్రయత్నాలూ, ప్రయోగాలు కొనసాగుతూనే ఉన్నాయి. అలా రూపొందిన చట్టమే 'భిక్షాటన నిరోధన చట్టం –1977'. మార్చి 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భిక్షాటనను శిక్షార్హమైన నేరంగా ప్రకటిస్తూ, కఠినంగా అమలు చేయడానికి 'భిక్షాటన నిరోధక నిబంధనలు 2010'ను రూపొందించింది. వాటిని రాష్ట్రంలో మార్చి 30వ తేదీ నుంచి అమలు చేస్తామని సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ప్రకటించారు. దీని ప్రకారం బహిరంగస్థలాల్లోనూ, ట్రాఫిక్ కూడళ్లలో, ప్రయాణ ప్రాంగణాలు వంటి ప్రదేశాల్లో భిక్షాటన నేరం. ఆ నేరానికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరుస్తారు. నేరానికి పాల్పడ్డ వ్యక్తి వయసు, దేహదారుఢ్యం మొదలైన అంశాల ప్రాతిపదికన విచారణ జరిపి కోర్టు వారికి గరిష్ఠంగా మూడు సంవత్సరాల వరకూ శిక్ష విధించవచ్చు. శిక్షపడ్డ వ్యక్తులను సాధారణ జైలుకుకాక, ప్రత్యేకశిక్షణా కార్యాలయాలకు అప్పగిస్తారు. వృత్తులలో, సేద్యంలో శిక్షణనిచ్చి, దానికి తగిన జీతాన్ని నిర్ణయించి వారి పేర జమచేస్తారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద వర్సిటీ ఇగ్నో

ఇప్పటికే ఎన్నో ప్రత్యేకతలు సొంతం చేసుకున్న ఇందిరాగాంధీ జాతీయ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) కీర్తికిరీటంలో మరో మేలిమి వజ్రం వచ్చిచేరింది. ఇగ్నోను ప్రపంచంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా యునెస్కో గుర్తించింది. ఐక్యరాజ్య సమితి సంస్థ యునెస్కో ప్రధాన సంచాలకులు ఇరినా బోకోవా ఈ విషయాన్ని తమ వెబ్‌సైట్‌లో ప్రకటించారు. దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ కలిగి ఉండటంతోపాటు 34 దేశాల నుంచి 30 లక్షల మంది విద్యార్థులు కలిగిన ఇగ్నో సమాచార, ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని అద్భుత రీతిలో వినియోగిస్తోందని పేర్కొన్నారు. మొత్తం 1,500 కోర్సులతో దూర విద్యలో ప్రపంచ నేతగా చెలామణి అవుతోంది. భారత్‌లో బహుళసంఖ్యలోని కేంద్రాలతోపాటు 52 విదేశీ కేంద్రాలతో సేవలు అందిస్తోందనీ, విద్య కోసమే పరిమితమైన 'ఎడ్యుశాట్' ఉపగ్రహ సాయంతో విద్యార్థులకు సేవలు అందించడం ప్రశంసనీయం.

## ప్రాథమిక హక్కుగా విద్య

ఆరు నుంచి 14 ఏళ్లలోపు పిల్లలందరికీ చదువుకునే అవకాశాన్ని విద్యాహక్కు చట్టం 2009 కల్పించింది. ఎన్నో అడ్డంకులు అధిగమించి యుపిఏ సర్కారు ఈ ఘనత సాధించింది. ఈ చట్టం ఏప్రిల్ ఒకటినుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చింది. ఏప్రిల్ నుంచి దేశంలోని 6–14 ఏళ్ల పిల్లలందరూ చదువుల గుడులకు వెళ్లారు. విద్యాహక్కు చట్టం దేశ చరిత్రలో ఓ మైలురాయని మానవవనరుల అభివృద్ధిశాఖ మంత్రి కపిల్ సిబాల్ పేర్కొన్నారు. విద్యారంగంలో సమూల మార్పులకు విద్యాహక్కు చట్టం శ్రీకారం చుడుతుంది.

## జాతీయ విజ్ఞాన నెట్‌వర్క్

దేశవ్యాప్తంగా ఉన్న 1500 విద్యాసంస్థలను హైస్పీడ్ డాటా కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌తో అనుసంధానించే భారీ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. నేషనల్ నాలెడ్జి నెట్‌వర్క్ (ఎన్.కె.ఎన్)గా వ్యవహరించే ఈ ప్రాజెక్టు కోసం పదేళ్లలో రూ. 5,990 కోట్లు వెచ్చిస్తారు. ఢిల్లీలో ప్రధాని మన్మోహన్ అధ్యక్షతన సమావేశమైన క్యాబినెట్ కమిటీ (మౌలికవసతులు) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. జాతీయ విజ్ఞాన కమిషన్ (ఎన్.కె.సి) సిఫార్సుల్లో ఒకటైన ఎన్‌కెఎన్‌కు ఈ ఏడాది జనవరి 21 ప్రభుత్వం లాంఛనప్రాయంగా అంగీకరించింది. ఎన్‌కెఎన్‌లో 25 కోర్ పీఓపీ (పాయింట్ ఆఫ్ ప్రెజెన్స్)లు, 600 ద్వితీయ స్థాయి పీఓపీలు ఉంటాయి. వీటి ద్వారా దేశంలోని 1500 విద్యా సంస్థలు అనుసంధానమవుతాయి. దీనికి అవసరమయ్యే కోర్ నెట్‌వర్క్ స్థాపన 24 నెలల కాలపరిమితిలో పూర్తవుతుంది. విజ్ఞానాధారిత సమాచారం, ప్రత్యేక వనరుల పరస్పర పంపిణీ, ఉమ్మడి పరిశోధనలు తద్వారా మేధోసంపత్తిని సృష్టించటం ఎన్ కె ఎన్ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లోని శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు సంక్లిష్టమైన, వినూత్నమైన అంశాల్లో సమష్టి కృషి చేయటానికి ఇది ఉపకరిస్తుంది.

SREE MEDIA & COMMUNICATIONS

## దేశంలో గ్రీన్ కోర్టుల ఏర్పాటు

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుంబిగించింది. ప్రపంచంలోనే మొదటిసారిగా మన దేశంలో హరిత ట్రిబ్యునల్స్ (గ్రీన్‌కోర్టులు) ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. పర్యావరణ, అటవీ చట్టాలను మరింత సమర్థంగా అమలు చేసి పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా హరిత ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది చివరినాటికి వీటిని ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తాజా చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించడమే తరువాయి. 'జాతీయ హరిత ట్రిబ్యునల్స్ (ఎన్‌జీటీ)'తో పాటు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసే పర్యావరణ ప్రత్యేక కోర్టులు పర్యావరణ వివాదాలను పరిష్కరిస్తాయని కేంద్ర పర్యావరణ అటవీ శాఖ మంత్రి జైరాం రమేష్ పకటించారు. పర్యావరణ వివాదాలకు న్యాయ పరిష్కారం చూపాలన్నదే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. పర్యావరణానికి విఘాతం కల్గించిన వారి నుంచి పరిహారాన్ని రాబట్టేలా కొత్త చట్టాలను రూపొందిస్తున్నారు. అలాగే జాతీయ పర్యావరణ పరిరక్షణ సమితి (ఎన్‌ఈపీఏ)ని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ఎన్‌ఈపీఏ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని పర్యావరణ అనుమతులు ఇస్తుంది. గాలి, వాయు, జల కాలుష్యంతో పాటు పరిశ్రమల, వ్యవసాయ రంగాల్లో కాలుష్యానికి తావులేకుండా చట్టాలను అమలు చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ చట్టం–1986 సమర్థంగా అమలు కావడం లేదని భావించిన కేంద్రం ఈ మేరకు ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ప్రకృతి విధ్వంసంపై కాలుష్య నియంత్రణ మండలి, హైకోర్టు, సుప్రీంకోర్టులకు మాత్రమే విచారించే అధికారం ఉండగా ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటైతే ఈ కేసులను ఇక్కడే విచారించి తగిన చర్యలు చేపట్టవచ్చు.

## రక్షణశాఖ పరిధిలోకి హిందుస్థాన్ షిప్‌యార్డు

జాతీయ భద్రతా అవసరాల దృష్ట్యా నౌకాయాన శాఖకు చెందిన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వద్దనున్న హిందూస్థాన్ షిప్‌యార్డును (హెచ్‌ఎస్‌ఎల్) రక్షణ మంత్రిత్వ శాఖకు బదిలీ చేసేందుకు కేంద్ర మంత్రిమండలి (కేబినేట్) అనుమతించింది. ఈ విషయాన్ని కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార ప్రసార మంత్రి అంబికా సోని తెలిపారు. నౌకాదళం కోసం 6 కొత్త తరహా అణు సబ్‌మెరైన్ల నిర్మాణం కోసం హెచ్‌ఎస్‌ఎల్‌ను తీర్చిదిద్దనున్నట్లు అభిజ్ఞవర్గాల సమాచారం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మరో కొత్త షిప్‌యార్డను నిర్మించేందుకూ కేబినేట్ పచ్చజెండా ఊపింది.

## పులుల సంరక్షణకు మేగజిన్

పులుల సంరక్షణకు ఓ ప్రత్యేక మేగజీన్ ప్రచురించాలని కేంద్రం నిర్ణయించింది. పులుల సంవత్సరం 2010కి గుర్తుగా దీన్ని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి జైరాంరమేశ్ విడుదల చేసారు. నెలకు రెండు సార్లు వచ్చే ఈ జర్నల్‌కు 'ఔట్రీచ్' అని పేరు పెట్టారు. పులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పులుల అంచనా, నిర్వహణ తదితర విషయాలను ఇందులో వివరిస్తారు. జాతీయ పులుల సంరక్షణ సంస్థ (ఎన్‌టీసీఏ) ఈ మేగజీన్ ప్రచురణ బాధ్యతలు నిర్వహిస్తుంది.

## ఇండియా ఏవియేషన్-2010

మార్చి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని నగరంలోని పాత బేగంపేట విమానాశ్రయంలో జరిగిన ఇండియా ఏవియేషన్–2010 ఘనంగా ముగిసింది. భారత విమానయాన రంగ కీర్తి పతాకను అంతర్జాతీయంగా ఎగురవేయడంలో హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం శాశ్వత వేదికగా ఉపకరిస్తోంది. 2008లో జరిగిన తొలి అంతర్జాతీయ విమాన ప్రదర్శనకు భాగస్వామ్య దేశంగా అమెరికా వ్యవహరించగా, ఈసారి అది ఫోకస్ కంట్రీగా బాధ్యత తీసుకుంది. ఫ్రాన్స్ భాగస్వామ్యం తీసుకుంది.

## దేశంలో రహదారులు

ఏటా 700 కి.మీ పొడవున రహదారులను నిర్మించాలన్నది ప్రభుత్వ సంకల్పం. ప్రపంచంలో భారత్ రెండో అతి పెద్ద రోడ్డు నెట్‌వర్క్‌గల దేశం. దేశంలో 3.4 మిలియన్ కిలోమీటర్ల మేర రోడ్డు మార్గం ఉంది. ఈ విషయంలో అమెరికా తరువాతి స్థానం మనదే. ఇందులో చైనా కూడా మన కంటే వెనుకబడే ఉంది. రానున్న దశాబ్దిని మౌలిక వసతుల కల్పన దశాబ్దంగా మంత్రి కమల్‌నాథ్ అభివర్ణించారు. రానున్న ఐదేళ్ళలో 35 వేల కి.మీ. రోడ్డు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకు 9 కి.మీ. చొప్పున రోడ్డు నిర్మాణం జరుగుతుండగా 2010 ఏప్రిల్ 1 నుంచి ఇది రోజుకు 20 కి.మీ. పెరుగుతుంది.

## ఉపాధి హామీపై ఐరాస ప్రశంసలు

యుపిఏ సంకీర్ణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టి అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎస్‌ఆర్‌ఇజిఎస్)ను ఐక్యరాజ్యసమితి ప్రశంసించింది. పేదరిక నిర్మూలనకు ఇలాంటి పథకాలు ఎంతో దోహదం చేస్తాయని 2010 యుఎన్ రిపోర్టులో పేర్కొన్నారు. 'దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి అంకిత భావం ఉండాలి. ప్రభుత్వం అమలు చేసే ఆర్థిక, సామాజిక విధానాలు పౌరుల ఉన్నతికి ఉపయోగపడాలి. భారత ప్రభుత్వం చేపట్టిన ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం ఆ కోవకే చెందుతుంది 'రీ థికింగ్ పావర్టీ' పేరుతో రిపోర్టు విడుదలైంది.

## రాజ్యాంగం 111వ సవరణ

30 నవంబరు, 2009న లోక్‌సభలో ప్రవేశపెట్టబడిన విధంగా రాజ్యాంగం (నూట పదకొండవ సవరణ) బిల్లు, 2009 బసుదేబ్ ఆచారియా, ఎంపి అధ్యక్షతన ఏర్పడి వ్యవసాయముపై శాఖా పరమైన సంబంధిత స్థాయి సంఘానికి పార్లమెంట్ పరిశీలన, నివేదికకు నిర్దేశించబడింది. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వయం ప్రతిపత్తితో, వృత్తినైపుణ్యంతో నిర్వహించే విధంగా సహకార సంఘాల కార్యకలాపాలను క్రమబద్ధీకరించుటకు న్యాయపరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడానికి వీలుగా రాజ్యాంగంలో కొత్త భాగం చేర్చాలని రాజ్యాంగం (నూట పదకొండవ సవరణ) బిల్లు 2009 ప్రతిపాదించింది. సహకార సంఘాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడాన్ని స్వయంప్రతిపత్తితో నిర్వహించుటను, ప్రజాస్వామ్యబద్ధంగా నియంత్రణ చేయడాన్ని, వృత్తిపరంగా నిర్వహను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించడానికి రాష్ట్రాల కొరకు రాజ్యాంగం పార్ట్–4 (ప్రభుత్వ విధానంలో ఆదేశిక సూత్రాలు) లో ఒక కొత్త ఆర్టికల్ కూడా చేర్చాలని ప్రతిపాదించబడింది.

SREE MEDIA & COMMUNICATIONS

# రాష్ట్రీయ పరిణామాలు

## విశాఖ స్టీల్‌కు అంతర్జాతీయ గుర్తింపు

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రతిభకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. లండన్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్స్ సంస్థ (ఇఫ్‌డో) విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గ్లోబల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ అవార్డ్స్–2010ను ప్రకటించారు. మానవవనరుల అభివృద్ధిలో విశాఖ స్టీల్ యాజమాన్యం అంతర్జాతీయ ప్రమాణాలను పాటిస్తోంది. సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో వృత్తి నైపుణ్యతను మరింత పెంచుతూ, తద్వారా నాణ్యమైన ఉత్పత్తిని అందచేసే విధంగా వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నామని స్టీల్ యాజమాన్యం పేర్కొంది. ఈ అవార్డును ఇఫ్‌డో 39వ వార్షికోత్సవం సందర్భంగా లండన్‌లో జరగనున్న కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.

## చెన్నైలో వీధికి వైఎస్ఆర్ పేరు

చెన్నైలో ఒక వీధికి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరు పెట్టారు. తెలుగు వారు ఎక్కువగా నివసించే కొరట్టేరు అగ్రహారంలోని వీధికి 'డాక్టర్ వైఎస్ఆర్ స్ట్రీట్'గా నామకరణం చేశారు. ఇక్కడి ప్రజల కోరికను చెన్నై కార్పొరేషన్ కూడా అంగీకరించడంతో వెంటనే ఆ వీధికి పేరు మార్చారు. చెన్నైలో ఇదివరకు తెలుగు పేర్లు అనేకం ఉన్నా వాటి స్థానంలో తమిళ పేర్లను మారుస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా వైఎస్ఆర్ పేరుతో వీధిని ఏర్పాటు చేయడం పట్ల చెన్నైలోని తెలుగు వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శాసనసభలో సేకరణ చట్టం 2010 బిల్లు

ప్రభుత్వ సేకరణ (ప్రొక్యూర్‌మెంట్) విధానం అమల్లోకి తెచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేకరణ చట్టం 2010 బిల్లుని శాసనసభలో ప్రవేశపెట్టింది. భారీ నీటిపారుదలశాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బిల్లును ప్రతిపాదించారు. ప్రస్తుతం ప్రభుత్వశాఖలు వేటికవే టెండర్లు పిలుస్తున్నాయి. నియమ నిబంధనలు కూడా వేర్వేరుగా ఉంటున్నాయి. ఒక నుంచి ప్రభుత్వశాఖలన్నీ టెండర్ల విషయంలో ఒకే విధానం పాటించేందుకు ఈ చట్టాన్ని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రపంచబ్యాంకు సంస్కరణల్లో సేకరణ విధానం కూడా షరతుగా విధించింది. రాష్ట్రానికీ అనేక రంగాల్లో రుణాలు అందిస్తున్న బ్యాంకు ఒత్తిడితో ఈ బిల్లుకు రూపకల్పన జరిగింది. దీనిని శాసనసభ ఆమోదం తెలపాల్సి ఉంది.

## చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి క్లస్టర్ అభివృద్ధి పథకం

రాష్ట్రంలో చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి క్లస్టర్ పథకాలను ప్రవేశ పెట్టనున్నారు. అన్ని జిల్లాలో ఈమేరకు సమగ్రంగా అధ్యయనం చేసి క్లస్టర్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం జిల్లా స్థాయిలో కలెక్టర్లకు విధానాలను రూపొందించారు. ప్రతీ జిల్లాలో మూడు లేదా నాలుగు క్లస్టర్లను ఏర్పాటు చేసి వెంటనే అధ్యయన రిపోర్టులు పంపాలని ఆదేశించారు. చిన్న తరహా పరిశ్రమలన్నీ ఒకే తాటిపైకి తీసుకు వచ్చి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ, మార్కెటింగ్ వంటివి కల్పిస్తారు.

## విశాఖలో కాలుష్యం స్థాయి అధికం

విశాఖలో కాలుష్యం తారస్థాయిని చేరింది. ఫార్మా కంపెనీలతో పాటు భారీ ట్రాఫిక్, ఇతరత్రా చిన్న పరిశ్రమలతో ఇప్పటిదాకా రాష్ట్రంలో కాలుష్య రాజధానిగా ఉన్న హైదరాబాద్‌ను కూడా తోసిరాజని విశాఖ నెంబర్–1 పొల్యూటెడ్ సిటీగా మారింది. ఈ పరిస్థితిపై ఆందోళన చెందిన కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మరో ఆరునెలల పాటు విశాఖలో కొత్త పరిశ్రమల ఏర్పాటును నిషేధించింది. అంతేకాక విశాఖ ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న తూర్పు నౌకాదళం కాలుష్య కారక ప్రాంతాల నుంచి తక్షణం ఖాళీ చేయాలని తన సిబ్బందికి ఆదేశాలు కూడా జారీ చేసింది. దేశవ్యాప్తంగా కాలుష్యం తీవ్రంగా ఉన్న 88 క్లస్టర్లను ఇటీవల కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) సమగ్రంగా అధ్యయనం చేసింది. వీటిలో 43 ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాద స్థాయిని చేరినట్లు గుర్తించింది. అందులో విశాఖది 40వ స్థానం. హైదరాబాద్‌ది 43వ స్థానం. రాష్ట్రంలో విశాఖ తొలి, హైదరాబాద్ రెండో స్థానాల్లో నిలిచాయి. దాంతో పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆయా ప్రాంతాలతో పాటు విశాఖలో కూడా ఆగస్టు వరకూ కొత్త పరిశ్రమల ఏర్పాటుపై విస్తరణ కూడా అనుమతించరాదని స్పష్టం చేసింది. గాలి, నీరు, భూమి ఎంతమేర కలుషితమవుతున్నాయనే విషయమై సీపీసీబీ అధ్యయనం చేసింది. విశాఖపట్నానికి సంబంధించి గాలిలో 57, నీటిలో 57.50, భూమిలో 55 పాయింట్లతో మొత్తంమీద సమగ్ర పర్యావరణ కాలుష్య సూచీ (సీఈపీఐ) 70.82 ఉన్నట్లు నిర్ధారించారు. హైదరాబాద్ విషయానికి వస్తే 50, 59, 54 పాయింట్లతో సీఈపీఐ 70.07గా ఉంది. సీఈపీఐ గనక 70 దాటితే తీవ్ర కాలుష్య నగరం / ప్రాంతంగా పరిగణిస్తారు. విశాఖలో పోర్టు, కోరమాండల్, హెచ్‌పీసీఎల్, ఎస్సార్, రెయిల్ కాల్సెనింగ్ లిమిటెడ్ (ఆర్‌సిఎల్), హిందూస్తాన్ జింక్ వంటి కర్మాగారాలు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నాయి.

## వంశధార జల వివాద ట్రిబ్యునల్ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య నెలకొన్న వంశధార జల వివాదంపై కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అగర్వాల్ ఛైర్మన్‌గా ఏర్పాటైన ఈ ట్రిబ్యునల్‌లో జమ్మూకాశ్మీర్, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తులు నిర్మల్‌సింగ్, బి.ఎన్.చతుర్వేదిలను సభ్యులుగా నియమించారు. వంశధారపై ఆంధ్రప్రదేశ్ చేపట్టిన ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ 2006లో ఒరిస్సా ప్రభుత్వం కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేసింది. ఈ వివాదంపై కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల నీటిపారుదలశాఖ అధికారుల మధ్య చర్చలు జరిగాయి. చర్చలు కొనసాగుతుండగానే ఒరిస్సా 2007 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. ఈ వివాద పరిష్కారానికి కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. దీంతోపాటు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన నేరేడు బ్యారేజీ, హీరమండలం రిజర్వాయర్‌కు నీటిని మళ్లించే వరద కాలువ నిర్మాణాలను ఆపాలని ఆదేశించింది. వంశధార నదికి ఆనుకొని సైడ్ వియర్ (ఓపెన్ ఛానల్) తవ్వకాన్ని ఆంధ్రప్రదేశ్ చేపట్టింది. నిర్మాణంలో ఉన్న ఈ పనులను కూడా ఆపేయాలని కోర్టు పేర్కొంది. కోర్టు తీర్పు ఆధారంగా ఆరునెలల తర్వాత కేంద్రం కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేసింది.

SREE MEDIA & COMMUNICATIONS

# వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు

| రాష్ట్రం | రాజధాని | గవర్నర్ | ముఖ్యమంత్రి |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | హైదరాబాద్ | ఇ.ఎస్.ఎల్.నరసింహమ్ | కె. రోశయ్య |
| అరుణాచల్ ప్రదేశ్ | ఈటానగర్ | జనరల్ జె.జె.సింగ్ | డోర్జీ ఖండూ |
| అసోం | దిస్పూర్ | జె.బి. పట్నాయక్ | తరుణ్ గగోయ్ |
| బీహార్ | పాట్నా | దేవానంద్ కొన్వార్ | నితీష్ కుమార్ |
| ఛత్తీస్ఘర్ | రాయ్పూర్ | శేఖర్ దత్ | రమన్ సింగ్ |
| గోవా | పనాజీ | ఎస్.ఎస్. సిద్ధూ | దిగంబర్ వి. కామత్ |
| గుజరాత్ | గాంధీనగర్ | కమ్లా | నరేంద్ర మోడీ |
| హర్యానా | ఛండీఘర్ | జగన్నాథ్ పహాడియా | బుపిందర్ ఎస్. హుడా |
| హిమాచల్ ప్రదేశ్ | సిమ్లా | ఊర్మిళా బెన్ పటేల్ | ప్రేమ్ కుమార్ ధుమాల్ |
| జమ్మూ అండ్ కాశ్మీర్ | శ్రీనగర్ (సమ్మర్) జమ్మూ (వింటర్) | ఎన్.ఎన్. వోహ్రా | ఓమర్ అబ్దుల్లా |
| జార్ఖండ్ | రాంచీ | మొహసినా కిద్వాయ్ | శిబుసోరెన్ |
| కర్ణాటక | బెంగళూరు | హన్స్రాజ్ భరద్వాజ్ | బి.ఎస్. యద్యూరప్ప |
| కేరళ | తిరువనంతపురం | రామకృష్ణ ఎస్. గవాయ్ | వి.ఎస్. అచ్యుతానందన్ |
| మధ్యప్రదేశ్ | భోపాల్ | రామేశ్వర్ ఠాకూర్ | శివాజీ సింగ్ చౌహాన్ |
| మహారాష్ట్ర | ముంబయి | కె. శంకర్ నారాయణ్ | అశోక్ చవాన్ |
| మణిపూర్ | ఇంఫాల్ | గురుబచ్చన్ జగత్ | ఒక్రమ్ ఇబొబి సింగ్ |
| మేఘాలయ | షిల్లాంగ్ | ఆర్.ఎస్. మూషాహారీ | ముకుల్ సంగ్మా |
| మిజోరం | ఐజ్వాల్ | లె॥ జనరల్ ఎమ్.ఎమ్. లఖేరా | లాల్థాన్హవ్లా |
| నాగాలాండ్ | కోహిమా | నిఖిల్ కుమార్ | నిఫ్యూరియో |
| ఒరిస్సా | భువనేశ్వర్ | ఎమ్.సి. భండారే | నవీన్ పట్నాయక్ |
| పంజాబ్ | ఛండీఘర్ | శివరాజ్ పాటిల్ | ప్రకాశ్ సింగ్ బాదల్ |
| రాజస్థాన్ | జైపూర్ | శివరాజ్ పాటిల్(అడిషనల్ ఛార్జ్) | అశోక్ గెహ్లోట్ |
| సిక్కిం | గ్యాంగ్టక్ | బాల్మీకి ప్రసాద్ సింగ్ | పవన్ ఛామ్లింగ్ |
| తమిళనాడు | చెన్నై | ఎస్.ఎస్. బర్నాలా | ఎమ్.కరుణానిధి |
| త్రిపుర | అగర్తలా | డి.వై.పాటిల్ | మాణిక్ సర్కార్ |
| ఉత్తరాఖండ్ | డెహ్రాడూన్ | మార్గరేట్ ఆల్వా | రమేష్ పోఖ్రియల్ నిషాంక్ |
| ఉత్తరప్రదేశ్ | లక్నో | బి.ఎల్.జోషి | మాయావతి |
| వెస్ట్బెంగాల్ | కోల్కతా | ఎం.కె.నారాయణన్ | బుద్ధదేవ్ భట్టాచార్జీ |

SREE MEDIA & COMMUNICATIONS

## కేంద్రపాలిత ప్రాంతాలు

| | | | |
|---|---|---|---|
| ఢిల్లీ | ఢిల్లీ | తెజేంద్ర కన్నా | షీలా దీక్షిత్ |
| అండమాన్ అండ్ నికోబార్ దీవులు | పోర్ట్ బ్లెయిర్ | లె॥ జనరల్ భూపేంద్ర సింగ్ | ---- |
| ఛండీఘర్ | ఛండీఘర్ | జనరల్ ఎస్.ఎఫ్. రోడ్రిగ్స్ | ---- |
| దాద్రా అండ్ నగర్ హవేలీ | సిల్వస్సా | సత్య గోపాల్ | ---- |
| డామన్ అండ్ దయ్యూ | డామన్ | సత్య గోపాల్ | ---- |
| లక్ష్యదీప్ | కవరట్టీ | జె.కె. దాదూ | ---- |
| పుదుచ్చేరి | పుదుచ్చేరి | ఇక్బాల్ సింగ్ | వి. వైతిలింగమ్ |

# ప్రముఖ కార్యాలయాలు - అధిపతులు

రాష్ట్రపతి : శ్రీమతి ప్రతిభా పాటిల్
ఉపరాష్ట్రపతి (రాజ్యసభ ఛైర్మన్) : మహ్మద్ హమీద్ అన్సారీ
ప్రధానమంత్రి : డా. మన్మోహన్ సింగ్
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి : జస్టిస్ కె.జి.బాలకృష్ణన్
లోక్‌సభ స్పీకర్ : మీరాకుమార్
లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ : కరియాముండా
రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్ : కె.రహమాన్ ఖాన్
ప్రణాళిక సంఘం ఛైర్మన్ : డా.మన్మోహన్‌సింగ్
ప్రణాళికాసంఘు ఉపాధ్యక్షుడు : మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా
అటార్నీ జనరల్ : గులాం ఇ.వాహన్‌వతి
సొలిసిటర్ జనరల్ : గోపాల్ సుబ్రమణియం
కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ : వినోద్ రాయ్
ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ : నవీన్ బి. చావ్లా
ఎన్నికల సంఘం కమిషనర్లు : డా.ఎస్.వై.ఖురేషి, వి.ఎస్.సంపత్
ప్రధానమంత్రికి ప్రధాన కార్యదర్శి : టి.కె.ఎ.నాయర్
జాతీయ భద్రతా సలహాదారు : శివశంకర్ మీనన్
కేంద్ర ప్రభుత్వ సాంకేతిక సలహాదారు : డా.ఆర్.చిదంబరం
కేబినెట్ సెక్రటరీ : కె.ఎం.చంద్రశేఖర్
లోక్‌సభ సెక్రటరీ జనరల్ : పి.డి.టి. ఆచారి
రాజ్యసభ సెక్రటరీ జనరల్ : డా.వి.కె. అగ్నిహోత్రి
అణుశక్తి సంఘం ఛైర్మన్ : శ్రీకుమార్ బెనర్జీ
సిబిఎస్ఇ ఛైర్మన్ : అశోక్ గంగూలీ
కేంద్ర ప్రత్యక్ష పన్నుల ఛైర్మన్ : ఎన్.బి.సింగ్
కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ బోర్డు ఛైర్మన్ : ఏ.కె.సింగ్
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఛైర్ పర్సన్ : షర్మిలా ఠాగూర్
నాబార్డ్ ఛైర్మన్ : యు.సి.సారంగి
కేంద్ర ఆహార సంస్థ ఛైర్మన్ : అలోక్ సిన్హా
విదేశీ పెట్టుబడి, ప్రోత్సాహక బోర్డు ఛైర్మన్ : పి.గోవిందరాజన్
ఇస్రో ఛైర్మన్ : కె. రాధాకృష్ణన్
రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ : డి. సుబ్బారావు
జాతీయ భద్రతా సలహా సంఘు అధ్యక్షుడు : కె.ఎన్. బాజ్‌పేయి
నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ ఛైర్మన్ : సురేష్ టెండూల్కర్
చీఫ్ విజిలెన్స్ కమిషనర్ : ప్రత్యూష్ సిన్హా
నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్ : శ్యాం పిట్రోడా
ప్రసార భారతి ఛైర్మన్ : మృణాల్ పాండే
ఎల్ఐసి ఛైర్మన్ : టి.ఎస్. విజయన్
కంపెనీ లా బోర్డ్ ఛైర్మన్ : ఎస్.బాలసుబ్రమణ్యం
సెంట్రల్ వాటర్ కమిషన్ ఛైర్మన్ : ఏ.కె. బజాజ్
నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ : ఓంపురి
నేషనల్ బుక్ ట్రస్టు ఛైర్మన్ : బిపిన్ చంద్ర
జాతీయ రైతుల కమిషన్ ఛైర్మన్ : డా.ఎమ్.ఎస్.స్వామినాథన్
జాతీయ మైనార్టీ కమిషన్ ఛైర్మన్ : మహ్మద్ షఫీ ఖురేషి
జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ : భూటాసింగ్
జాతీయ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ : కున్వర్‌సింగ్
సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ : రామ్ నివాస్ మిర్ధా
సాహిత్య అకాడమీ ఛైర్మన్ : సునీల్ గంగోపాధ్యాయ
లలిత కళా అకాడమీ ఛైర్మన్ : అశోక్ వాజ్‌పాయ్
కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ : ప్రేమ కరియప్ప
చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ ఆఫ్ ఇండియా : నఫీసా అలీ
జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ : గిరిజా వ్యాస్
సిబిఐ డైరెక్టర్ : అశ్వని కుమార్
విక్రం సారాబాయ్ అంతరిక్ష కేంద్రం : కె.రాధాకృష్ణన్
ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ : రాజీవ్ మాధుర్
ఎన్‌సిఈఆర్‌టి డైరెక్టర్ : ప్రొ.కృష్ణకుమార్
రీసెర్చ్ అండ్ ఎనాలిసింగ్ వింగ్ డైరెక్టర్ : కె.సి.వర్మ
సరిహద్దు రహదారుల సంస్థ డైరెక్టర్ జనరల్ : లెఫ్టినెంట్ జనరల్ ఎం.సి.బధాని
బిఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ : ఎమ్.ఎల్. కుమావత్
సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ : విక్రం శ్రీవాస్తవ
ఐటిబిపి డైరెక్టర్ జనరల్ : ఆర్.కె. భాటియా
కోస్ట్ గార్డు డైరెక్టర్ జనరల్ : వైస్ అడ్మిరల్ అనిల్ చోప్రా
ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జనరల్ : పి.సి. చతుర్వేది
అసోచామ్ అధ్యక్షుడు : స్వాతి పిరమల్
ఫిక్కి అధ్యక్షుడు : హర్ష్‌పతి సింఘానియా
నాస్‌కామ్ అధ్యక్షుడు : హర్ష్ మాంగ్లిక్
ఇండియన్ న్యూస్ పేపర్స్ సొసైటీ : హొర్ముషి ఎన్.కామ
ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ : సురేష్ కల్మాడీ
లలిత కళా అకాడమీ అధ్యక్షుడు : అశోక్ వాజ్‌పేయి
జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ ఛైర్మన్ : జస్టిస్ ఎస్. రత్నవేల్ పాండ్యన్
జాతీయ మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ : జి.పి. మాధుర్
కేంద్ర పెట్టుబడుల కమిషన్ ఛైర్మన్ : రతన్ టాటా
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ : ఒ.పి.భట్
ఒఎన్‌జిసి ఛైర్మన్ : ఆర్.ఎస్.శర్మ
యుజిసి ఛైర్మన్ : ఎస్.కె.థోరట్
యుపిఎస్‌సి ఛైర్మన్ : డి.పి. అగర్వాల్
స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఛైర్మన్ : ఎన్.కె.రఘుపతి
భారత సంస్కృతిక సంబంధాల ఛైర్మన్ : డా. కరణ్ సింగ్
ఐసిహెచ్‌ఆర్ ఛైర్మన్ : సవ్యసాచీ భట్టాచార్య
ఆరో వేతన సంఘం ఛైర్మన్ : బి.ఎన్.శ్రీకృష్ణ
నేషనల్ ఫారెస్ట్ కమిషన్ ఛైర్మన్ : బి.ఎన్. కిర్పాల్
నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ ఛైర్‌పర్సన్ : డా. అమృతా పటేల్
చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ : వజాహత్ హబీబుల్లా
నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ డైరెక్టర్ జనరల్ : ఎన్.పి.ఎస్. ఔలక్
లా కమిషన్ ఛైర్మన్ : పొనకా వెంకటరామిరెడ్డి
డిఫెన్స్ ఇంటలిజెన్స్ ఏజన్సీ డైరెక్టర్ జనరల్ : లెఫ్టినెంట్ జనరల్ అవతార్ సింగ్
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ డైరెక్టర్ : ఆర్.ఎన్.దాస్
పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ : డి. స్వరూప్
ట్రాయ్ చైర్మన్ : జె.ఎస్.వర్మ
నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజన్సీ డైరెక్టర్ జనరల్ : ఎస్.సి. సిన్హా

(As On 28-04-2010)

SHREE MEDIA & COMMUNICATIONS